జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 05 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 150 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:04 AM , సూర్యాస్తమయం : 06:47 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## రూ.7.08లక్షల కోట్ల జీఎస్టీ పన్ను ఎగవేత

### కేంద్రమంత్రి పంకజ్ చౌదరి వెల్లడి

న్యూఢిల్లీ,ఆగస్ట్4(ప్రజాజ్యోతి): 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు ఐదు సంవత్సరాల్లో దాదాపు రూ. 7.08లక్షల కోట్ల పన్ను ఎగవేతను కేంద్ర జీఎస్టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారు. ఇందులో దాదాపు రూ. 1.79లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసాలు

మిగతా1 2లో..

## బీఆర్ఎస్‌కు గువ్వల బాలరాజు రాజీనామా

మహబూబ్‌నగర్,ఆగస్ట్4(ప్రజాజ్యోతి): భారత్ రాష్ట్ర సమితి పార్టీకి పెద్ద షాక్‌గా మాజీ ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు డా. గువ్వల బాలరాజు రాజీనామా చేశారు. సోమవారం తన పదవులు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు- ప్రకటించారు. ఈ నిర్ణయం సులభం కాదని, ముఖ్యంగా ఐక్యత అవసరమైన ఈ సమయంలో బాధతో తీసుకున్న

మిగతా 2లో..




# అన్నింటికీ కేసీఆర్ వ్యక్తిగతంగా బాధ్యుడు

## మేడిగడ్డ బ్యారేజ్‌పై న్యాయ విచారణ చేయిస్తాం

- రాజకీయాలకు తావు లేకుండా విచారణ
- తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్పు
- ప్రాజెక్టుపై అప్పటి క్యాబినెట్ భేటీలో చర్చించలేదు
- నాటి నీటిపారుదల మంత్రి నిర్ణయం చట్టబద్ధం కాదు
- కాళేశ్వరం కోసం అధిక వడ్డీలతో వేల కోట్ల అప్ప
- జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్ కేమార్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్4(ప్రజాజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టు కోసం గత పాలకులు అధిక వడ్డీలతో రూ. 84వేల కోట్ల అప్పు తెచ్చారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. క్యాబినెట్ భేటీ- అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులతో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. రూ. 38వేల కోట్లతో తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. మేడిగడ్డకు మార్చారని చెప్పారు. భారీగా తెచ్చిన అప్పులతో చేపట్టిన కాళేశ్వరం.. భారత రాష్ట్ర సమితి హయాంలోనే కూలిపోయిందన్నారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై న్యాయ విచారణ చేయిస్తామని గతంలోనే హామీ ఇచ్చాం. అధికారంలోకి వచ్చాక జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో న్యాయ విచారణ చేపట్టాం. రాజకీయ అంశాలు జోడించకుండా విచారణ

మిగతా 2 లో..

## కాళేశ్వరం అప్పలపై వడ్డీ తగ్గింపుపై ఆలోచిస్తున్నాం

**ప్రాజెక్టు పూర్తి చేస్తే పరిశీలిస్తామన్న కేంద్రం**

**లోక్‌సభలో ఎంపి చామల ప్రశ్నకు సమాధానం**

న్యూఢిల్లీ,ఆగస్ట్4 (ప్రజాజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే అప్పులపై వడ్డీ తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని కేంద్ర

మిగతా 2 లో..

# కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

### అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను తీసుకుంటాం

### లక్షకోట్ల ప్రాజెక్టు కుంగిపోవడం బాధాకరం

### అసెంబ్లీలో చర్చకు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన

హైదరాబాద్,ఆగస్ట్4(ప్రజాజ్యోతి): కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదిక కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దీనిని అసెంబ్లీలో పెడతామని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు. క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు- తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు- కమిషన్ సూచనలను అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదనే అన్ని వివరాలనూ మీడియా ముందు ఉంచామని తెలిపారు. జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దాదాపు

మిగతా 2 లో..

## బ్యారేజీల నిర్మాణంలో కేసీఆర్‌దే తుది నిర్ణయం

## కాళేశ్వరం నివేదేకపై అధికారుల కమిటీ అధ్యయనం

హైదరాబాద్,ఆగస్ట్4(ప్రజాజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అధికారుల కమిటీ అధ్యయనం చేసింది. దీని సారాంశాన్ని సిద్ధం చేసింది. అందులోని వివరాల ప్రకారం.. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నిర్మాణ నిర్ణయం అప్పటి సీఎం కేసీఆర్‌దేనని నిర్ధారించారు. నిపుణుల కమిటీ- నివేదికను అప్పటి సీఎం కేసీఆర్, నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు పక్కకు పెట్టారు. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత

మిగతా 2 లో..

# లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

### హైదరాబాద్ నుంచే 4 శాతం ఫార్మా ఉత్పత్తులు

### 2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ

### లిల్లీ ఫార్మా కంపెనీ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్



హైదరాబాద్ ,ఆగస్ట్4(ప్రజాజ్యోతి): లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్ కు గుర్తింపు లభించిందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లో ఫార్మా కంపెనీలకు జినోమ్ వ్యాలీ ప్రత్యేకమైనది అన్నారు. అమెరికాకు చెందిన ఫార్మా కంపెనీని, గచ్చిబౌలిలో ప్రముఖ లిల్లీ ఫార్మా కంపెనీని సిఎం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ మీడియాతో మాట్లాడుతూ..2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ ఉంటుందని తెలియజేశారు. దేశ ఆర్థిక వ్యవస్థలో 10 శాతం తెలంగాణ నుంచే అందిస్తామని, హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు, అత్యధిక వ్యాక్సిన్లు తయారవుతున్నాయని అన్నారు. పరిశ్రమలకు తమ ప్రభుత్వం

మిగతా 2 లో..

## కాళేశ్వరం కాంగ్రెస్ కమిషన్

- కొందరిని అరెస్ట్ చేసిన భయపడేదిలేదు
- కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టాలి
- పార్టీ శ్రేణులకు కేసీఆర్ పిలుపు

గజ్వేల్,ఆగస్ట్4(ప్రజాజ్యోతి): కొంత మంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. భయపడ వద్దని వారికి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదన్నవాడు అజ్ఞాని అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన

మిగతా 2 లో..

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం

- ఇందిరాపార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష
- కోర్టు అనుమతి నిరాకరణతో విరమణ



హైదరాబాద్,ఆగస్ట్4(ప్రజాజ్యోతి): ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా చేపట్టిన 72 గంటల నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. ఈ నిరాహార దీక్షకు కోర్టు అనుమతి నిరాకరించిందని చెప్పారు. దీంతో తాను చేపట్టిన ఈ దీక్షను విరమిస్తున్నట్లు- తెలిపారు. కోర్టులను ధిక్కరించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. కోర్టుల పట్ల తనకు గౌరవం ఉందన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పులు ఎత్తి చూపుతూ..

మిగతా 2 లో..

## కేవలం బీసీలకే 42శాతం రిజర్వేషన్లు

### 10శాతం ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు

హైదరాబాద్,ఆగస్ట్4(ప్రజాజ్యోతి): కేవలం బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే భాజపా పూర్తి మద్దతిస్తుందని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ఇందులో ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించబోమని అన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ..

మిగతా 12 లో..

### జార్ఖండ్ మాజీ సీఎం శిబూ సోరెన్

# కన్నుమూత

**ఎక్స్ వేదికగా వెల్లడించిన జార్ఖండ్ సిఎం హేమంత్**

**సంతాపం ప్రకటించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ**



రాంచి,ఆగస్ట్4(ప్రజాజ్యోతి): ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూసోరెన్ (81) కన్నుమూశారు. మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ దిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు, ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. మన ప్రియనేత దిషోమ్ గురూజీ మనల్ని విడిచివెళ్లిపోయారు. నాకు సర్వం కోల్పోయినట్టుగా ఉంది‘ అని ఉద్వేగపూరితంగా రాసుకొచ్చారు. ప్రస్తుతం బిహార్‌లో భాగమైన రామ్‌గఢ్ జిల్లాలో శిబూసోరెన్ జన్మించారు. ఆయన సతీమణి పేరు రూపీ సోరెన్. ఆయనకు నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు హేమంత్, బసంత్, దుర్గా సోరెన్. కుమార్తె పేరు అంజలి. 2009లో దుర్గా సోరెన్ మృతి చెందారు. బసంత్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. సంతాల్ కమ్యూనిటీ-కి చెందిన శిబు సోరెన్... వామపక్ష నేత ఏకే రాయ్, కుర్మి మహతో బినోద్ బిహారీ మహతోతో కలిసి 1972లో ఝార్ఖండ్ ముక్తి మోర్చాను ఏర్పాటు- చేశారు. తర్వాత

మిగతా 12 లో..

## శ్రీకృష్ణుడే తొలి మధ్యవర్తిత్వ రాయబారి

**యూపీ కేసులో సుప్రీం ఆసక్తికర వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ,ఆగస్ట్4(ప్రజాజ్యోతి): ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, శ్రీ బాంకే బిహారీ టెంపుల్ ట్రస్ట్ వివాదంలో సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. శ్రీకృష్ణుడే మొదటి రాయబారి అని, మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను పరిష్కరించుకోవడానికి ప్రయత్నించాలంటూ ఇరు పక్షాలకు సూచించింది. ఇందుకోసం ఓ కమిటీని ప్రతిపాదించింది. ఆలయ

మిగతా 12 లో..

## సరిహద్దుల్లో చైనా ఆక్రమణలు

**రాహుల్ వ్యాఖ్యలపై సుప్రీం ఘాటు హెచ్చరిక**

**ఆధారాలు ఉన్నాయా అంటూ ప్రశ్నలు**

న్యూఢిల్లీ,ఆగస్ట్4(ప్రజాజ్యోతి): సుప్రీంకోర్టు సోమవారం రాహుల్ గాంధీకి గట్టి హెచ్చరికలు జారీ చేసింది. 2020 గల్వాన్ వ్యాలీలో జరిగిన ఘర్షణల గురించి ఆయన చేసిన కామెంట్స్ కారణంగా ఈ హెచ్చరిక చేసింది. రాహుల్, తన

మిగతా 12 లో..

### తెలంగాణ వ్యాప్తంగా

# భారీ వర్షాలు

### హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

- నాలాలు పొంగిపొర్లడంతో ట్రాఫిక్ జామ్
- అవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరిక




హైదరాబాద్ ,ఆగస్ట్4(ప్రజాజ్యోతి): కొన్నిరోజులుగా వర్షాలు లేక పంటలు ఎండుతున్న రైతులకు వాతావరణం చల్లటి జల్లులకబురు చెప్పింది. సోమవారం తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్‌లో కుండపోత వాన కురవటంతో రాష్ట్రం అంతటా విస్తరించే అవకాశం ఉందని ముందుగా వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అనుకున్నట్లుగానే వర్షాలు రాష్ట్రం అంతటా విస్తరించాయి. పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తుంటే.. మరికొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటం రైతులకు కాస్త ఊరటనిచ్చు అశంమని చెప్పవచ్చు. రంగారెడ్డి, వికారదాబాద్, నల్గొండ జిల్లాల్లో కొన్ని ఏరియాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్, మంచిర్యాలు, మెదక్, నాగర్ కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న

మిగతా 2 లో..

# సంపాదకీయం

## చట్టాలు కాలరాచి.. నీతివాక్యాలు మాట్లాడడమా ?

బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ మారడంపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పెద్దగా సంచలనం కలిగించ లేదు. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీం ధర్మాసనం తీర్పు ఇచ్చినా పెద్దగా చర్చ సాగలేదు. ఎమ్మెల్యేలపై అనర్హతవేటు పడుతుందని బిఆర్ఎస్ ఆశపడింది. కానీ అలా జరగలేదు. అయితే ఈ విషయంలో ఎవరికి వారు తీర్పుపై తమకు అనుకూలంగా భాష్యాలు చెప్పుకున్నారు. నిజానికి చట్టాలను ఉల్లంఘిస్తున్న వారు చట్టాలను అమలు చేయాలని కోరడమే పెద్ద తప్పు. ఎన్నో చట్టాలను చట్టుబండలు చేసిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యేల విషయంలో మాత్రమే వారిని అనర్హులను చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చింది. ఎందుకంటే వారు అధికారంలో ఉండగా గంపగుత్తగా టిడిపి, సిపిఐ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్న విషయం ప్రజలు మరచిపోలేదు. వారిని ఎలా చేర్చుకున్నా తప్పే. ఎందుకంటే రాజకీయంగా నిజాయితీగా లేరని ఈ విషయం స్పష్టం చేసింది. దీనికి వక్రభాష్యాలు చెప్పడం బిఆర్ఎస్ నేతలు మానుకోవాలి. గొర్రెల స్కామ్‌లో వేయికోట్లు, కాళేశ్వరంలో లక్షకోట్లు, రైతుబంధులో వేలకోట్లు, ఈ ఫార్ములా రేసులో కొన్నికోట్లు ఇలా దోచుకుని చట్టాలను చట్టుబండలు చేసి, ప్రజాధనాన్ని దోచుకున్న వారికి ఫలాన చట్టం అమలు చేయాలని కోరడం లేదా డిమాండ్ చేయడం సరికాదు. అలాంటి అర్హత వారికి ఎప్పటికీ లేదు. అందుకే సుప్రీం తీర్పు వచ్చినా ప్రజల్లో ఎక్కడా పెద్దగా స్పందన కానరావడం లేదు. ఇక సుప్రీం తీర్పు అమలు చేయాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం గురించి ఓ విషయం చెప్పుకోవాలి. హైదరాబాద్‌లో ఉమ్మడి ఎపిలో వైఎస్ సిఎంగా ఉన్న సమయంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చారు. దీనిపై కోర్టులో నలిగి చివరకు సుప్రీం కోర్టు జర్నలిస్టులకు స్థలం అప్పగించాలని ఆదేశించింది. సుప్రీం చీఫ్ జస్టిస్ ఇచ్చిన ఆదేశాన్ని కూడా ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఆనాడు సుప్రీం తీర్పును పట్టించుకోని, అమలు చేయని పాలకులు బిఆర్ఎస్ నేతలు. తీర్పులను పట్టించుకోని వీరు పాలనకు అనర్హులు. చట్టాలను ఉల్లంఘించడం, వాటిని అమలు చేయకపోవడం, పూర్తిగా అవినీతిలో కూరుకు పోవడం,కుటంబ సభ్యులకే పదవులు కట్టబెట్టుకోవడం వంటి అనేక అరచకాలకు పాల్పడ్డవారు పాలకలుగా అనర్హులు. అలాంటి వారు సుప్రీం తీర్పు అమలుచేయాలని కోరడంలో అర్హత లేదు. ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా ఉందని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. ఈ పరిస్థితుల్లో ఉప ఎన్నికలు వస్తే గెలుపు తమదే అన్న ధీమాతో బిఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించి ఉంటుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సహజంగానే ఉప ఎన్నికలు వస్తే ఇబ్బంది ఉంటుంది. అందుకే ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేసుకుంటున్నారు. నిజానికి పార్టీ ఫిరాయిస్తే అనర్హత వేటు పడుతుందన్న భయం లేకపోతే ఎమ్మెల్యేలు గెలిచిన పార్టీలో కాకుండా అధికారంలో ఉన్న పార్టీలో ఉంటారు.బిఆర్ఎస్ నుంచి ఏడాది క్రితమే మరో పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టేవారు. ఇప్పటకే ఓ 20 మంది గోడదూకేవారు.ఈ నేపథ్యంలో ఎన్నికైన సభ్యులు చేజారి పోకుండా కాపాడు కోవడంతో పాటు, పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉందని పార్టీ శ్రేణుల్లో నమ్మకం కల్పించే దుకు బీఆర్ఎస్ నానా తంటాలు పడుతోంది. అందుకే ఉప ఎన్నికలు రావాలని కోరుకుంటోంది. ఈ కారణంగానే మూడు నెలల తర్వాత ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఆ పార్టీ ప్రచారం చేసుకుంటోంది. నిజానికి ఒకప్పుడు చట్ట సభల స్పీకర్లు పార్టీలకు అతీతంగా, న్యాయబద్ధంగా నడుచుకొనేవారు. వారి నిర్ణయాలు పార్టీలకు అతీతంగా చట్టబద్దంగా ఉండేవి. కాలక్రమంలో స్పీకర్లు చట్టసభల్లో తాము ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీల ప్రయోజనాలకు అనుగుణంగా స్పీకర్లు నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెట్టారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాటి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఇలాగే వ్యవహరించారు. పార్టీ ఆదేశాల మేరకు నడుచుకున్నారు. ఆనాడు లేని నిబంధనల గురించి ఇవాల బిఆర్ఎస్ వాదిస్తోంది. నిజానికి సభలోఅసలు చర్చకే ప్రాధాన్యం లేకుండా పోయింది. కేవలం ఇప్పుడే మళ్లీ అసెంబ్లీలో చర్చలు సాగుతున్నాయి. స్పీకర్లు సరైన నిర్ణయం తీసుకోక పోవడం వల్లనే స్పీకర్ల అధికారాల్లో జోక్యం చేసుకొవాలని సుప్రీం గడప తొక్కుతున్నారు. సర్వోన్నత న్యాయస్థానానికి సైతం పరిమితులు ఉన్నందున వివాదాలు సత్వరం పరిస్కారం కావడం లేదు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు అనర్హత వేటు వేస్తుందని బీఆర్ఎస్ ఆశించింది. అప్పటికే పార్టీ ఫిరాయించిన వారిపై సుప్రీంకోర్టు చర్యలు తీసుకుంటుందని బలంగా చెప్పడం ద్వారా మరికొందరు పార్టీ ఫిరాయించకుండా బీఆర్ఎస్ అడ్డుకోగలిగింది. అయితే సుప్రీంకోర్టు తీర్పు ఆ పార్టీకి ఆశాభంగం కలిగించింది. ఫిరాయింపుల విషయంలో నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్‌కు మూడు నెలల గడువు విధించింది. ఈ గడువుకు లోబడి స్పీకర్ నిర్ణయం తీసుకోని పక్షంలో పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుంది. ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండాలన్నా, చట్టసభలు–న్యాయ వ్యవస్థ మధ్య ఘర్షణ తలెత్తరాదన్నా నిర్ణయాలు తీసుకోవడంలో స్పీకర్‌కు పార్లమెంటు గడువు విధించాలని సుప్రీంకోర్టు తన తాజా తీర్పులో పేర్కొంది. స్పీకర్ వద్ద వివాదాలు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండడం సరికాదు. ఫిరాయింపుల నిరోధక చట్టం అపహాస్యం కాకుండా సత్వర చర్యలు తీసుకోవాలి. పాలకులుగా ఏ పార్టీ వారు ఉన్నా చట్టాలు సక్రమంగా అమలు కావాలి. అధికార పార్టీ ప్రయోజనాలు కాపాడటానికి స్పీకర్లు ప్రాధాన్యం ఇస్తున్నందున సమస్యలు వస్తున్నాయి. సకాలంలో నిర్ణయాలు వెలువడటం లేదు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన కొంత మంది ఎమ్మెల్యేలను నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. ఇలా చేయడం అనైతికం, అక్రమం అని టీఆర్ఎస్ అధినేతగా ఉన్న కేసీఆర్ ఆక్రోశించారు.

ఒక పార్టీ తరఫున గెలిచిన వారిని మరో పార్టీలో ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక,ముఖ్యమంత్రి అయిన కెసిఆర్ కూడా కాంగ్రెస్–తెలుగుదేశం –కమ్యూనిస్టు పార్టీలకు చెందిన సభ్యులను తమ పార్టీలో కలుపుకొన్నారు. అప్పట్లో శాసనసభలో కేసీఆర్‌కు బొటాబొటి మెజారిటీ మాత్రమే ఉన్నందున భయంతో వీరిని చేర్చుకున్నారు. అయినా ఆనాడు తప్పని వాదించిన కెసిఆర్ తరవాత అదే పద్దతిలో వెళ్లడం ముమ్మాటికీ తప్పుగానే భావించాలి. రెండోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా సభలో సొంతంగా కావల్సినంత మెజారిటీ ఉన్నా కాంగ్రెస్, తెలుగుదేశం సభ్యులను చేర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా లభించకుండా చేశారు. నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చిన కేసీఆర్ చర్యను అంతా ఆక్షేపించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమైంది. అప్పట్లో తన చర్యను సమర్థించుకున్న బిఆర్ఎస్‌కు ఇవాళ కాంగ్రెస్ చర్యలు వ్యతిరేకించడం సరికాదు. అందువల్ల స్పీకర్లు చట్టబద్దంగా వ్యవహరించాలి. పాలకులు చట్టబద్దంగా నడుచుకోవాలి. అప్పుడే ప్రజాస్వామ్యం బలపడు తుంది.

## బ్యారేజీల నిర్మాణంలో కేసీఆర్‌దే తుది నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

లేదన్నది సహేతుక కారణం కాదు. బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం జరగలేదు. వ్యాప్కోస్ నివేదిక, డీపీఆర్ కంటే ముందే బ్యారేజీలకు సిద్ధం అయ్యారు. టెండర్లు, ఓ అండ్ ఎం డిజైన్, నాణ్యతలో లోపాలున్నాయి. బ్యారేజీల నిర్మాణానికి పూర్తి బాధ్యత అప్పటి సీఎం కేసీఆర్‌దే. జవాబుదారీతనం, పాలనాపరమైన విధానాలు పాటించలేదు. పాలనా విధానాలు అనుసరించకుండా హరీశ్‌రావు ఆదేశాలు ఇచ్చారు. ఆర్థిక జవాబుదారీ తనాన్ని అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ పాటించలేదు. కాళేశ్వరం బోర్డులో అధికారులు ఉన్నా వారికి సంబంధం లేదని ఈటల చెప్పారు. ప్రణాళిక, నిర్మాణం, ఓ అండ్ ఎం, నీటినిల్వ, ఆర్థిక అంశాలకు అప్పటి సీఎందే బాధ్యని అన్నారు. కాళేశ్వరంలో ఆర్థిక అవకతవకలు, నిబంధనల ఉల్లంఘన జరిగింది. ప్రాజెక్టు అధికారులు, నిర్మాణ సంస్థతో కుమ్మక్కయ్యారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగమైంది. బ్యారేజీలు దెబ్బతినడానికి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణం. నిర్మాణ స్థలం మార్పు, అంచనాల సవరింపులో అవకతవకలున్నాయి. డిజైన్ల లోపాలు, నాణ్యత తనిఖీలు లేకపోవడంతో నష్టం జరిగింది. ప్రజాధనం దుర్వినియోగానికి బోర్డు సభ్యులు కూడా బాధ్యులు. కాళేశ్వరం బోర్డులోని అధికారులపై క్రిమినల్ బీచ్ ఆఫ్ ట్రస్ట్ కింద చర్యలు తీసుకోవాలి. మేడిగడ్డ నిర్మాణంపై ఎల్ అండ్ టీ సంస్థకు ఎలాంటి సర్టిఫికెట్లు– ఇవ్వొద్దు. బ్యారేజీ ఏడో బ్లాక్‌ను ఆ సంస్థ పునరుద్ధరించాలి. ఇతర ఆనకట్టల్లో లోపాల సవరణ కూడా చేయాల్సిందే.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం



మొదటిపేజీ తరువాయి..

బీసీల తరఫున పోరాటం చేస్తున్నామని చెప్పారు. మేము ఒక్క అడుగు వెనక్కి వేస్తే.. 10 అడుగులు ముందుకు వేస్తామని కవిత చెప్పారు. కోర్టు తీర్పును గౌరవించి ఈ దీక్షను ఇంతటితో ముగిస్తున్నామన్నారు. ఈ పోరాటం ఆగదని.. అనేక రూపాల్లో చేస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ధర్నాలతో సాధించేది ఏం లేదన్నారు. మీరు రాష్ట్రపతి వద్దకు వెళ్లండంటూ తెలంగాణ ప్రభుత్వంలోని పెద్దలకు ఆమె సూచించారు. అంతకుముందు ఆమె ఇందిరాపార్క్ వద్ద దీక్షకు దిగారు. తెలంగాణ జాగృతి ఈరోజు చేసే పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. బీఆర్ అంబేడ్కర్, ఫులే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు ఆమె నివాళి అర్పించారు.

కార్యక్రమానికి పెద్దఎత్తున కార్యకర్తలు, తెలంగాణ జాగృతి శ్రేణులు తరలివచ్చి ఆమెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ రాజ్యాధికారంలో వాటా కావాలి, ఆర్థిక అవకాశాలు రావాలి. సమాజంలో సగ భాగం బీసీలు ఉన్నారు. వాళ్లకు రాజకీయంగా సమ ప్రాధాన్యం దక్కాలనే ఉక్కు సంకల్పంతో ఈ దీక్ష చేపట్టాం. కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్లు బీసీలకు న్యాయం చేయాలని గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వెంట పడుతున్నాం. అందరి ఆకాంక్ష ఒకటే.. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం భాజపా మీద నెపం పెట్టి తప్పించు కోవాలని చూస్తోంది. బీసీ బిల్లుపై భాజపా లేవనెత్తిన అనుమానాలను సీఎం నివృత్తి చేయాలి. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వాలి. ముస్లింలను మినహాయించి బీసీలకే 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పాలి. అప్పుడు భాజపా ఎందుకు ఒప్పుకోదో మేమూ చూస్తాం. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్‌కు ప్రత్యేకంగా పార్లమెంటులో బిల్లు పెట్టాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇందుకు కృషి చేయాలని కవిత అన్నారు.

# తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు



మొదటిపేజీ తరువాయి..

సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, జిల్లాలలో తదుపరి 2–3 గంటల్లో తేలికపాటి వర్షం కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. గాలి వేగం గరిష్టంగా గంటకు 40 కి.మీ కంటే తక్కువ (గాలులలో) ఉండగా.. తేలికపాటి ఉరుములతో కూడిన వర్షాలు వచ్చే అవకాశం వుందని తెలిపారు. మరోవైపు హైదరాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, జిల్లాలలో తదుపరి 2–3 గంటల్లో మోస్తరు వర్షం వచ్చే అవకాశం వుంది.

హైదరాబాద్ లో వాన బీభత్సం సృష్టించింది. సోమవారం మధ్యాహ్నం మొదలైన వాన నాన్ స్టాప్ గా కురుస్తూ నగరాన్ని ముంచేసింది. కుండపోత అనే పదం కూడా తక్కువే అన్నట్లుగా కురిసిన వానకు నగరంలో ఎక్కడ చూసినా నీళ్లతో వాగులు, చెరువులను తలపించాయి. రోడ్లన్నీ నదులను గుర్తు చేశాయి. సుమారు గంటకు పైగా వర్షం కురుస్తూనే ఉంది. పలు ప్రాంతాల్లోమోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఇవాళ కురిసిన వర్షంలో సిటీలోనే సంపన్న ఏరియాగా పేరున్న జూబ్లీహిల్స్ లో అత్యధిక వర్షపాతం నమోదైంది. జడివాన కురిసినట్లుగా వర్షం దంచికొట్టడంతో జూబ్లీహిల్స్ లో 7.4 –ప వర్షపాతం నమోదైనట్లు– వాతావరణ కేంద్రం వెల్లడించింది. గంటలోగా ఇంత వర్షపాతం నమోదవ్వడం చాలా కాలం తర్వాత నగర వాసులు చూస్తున్నారు. జూబ్లీహిల్స్ తర్వాత మెహిదీపట్నంలో 5.3 –ప వర్షం కురిసింది. ఆ తర్వాత శ్రీనగర్ కాలనీ లో 5 సెంటీ–మీటర్ల వాన నమోదైంది. ఆ తర్వాత వర్షపాతం వరుసగా బంజారాహిల్స్ 4.6, యూసఫ్ గూడా 3.9 , ఖైరతాబాద్ 3.6 , మైత్రివనం 3.4, కూకట్ పల్లి3, మెహిదీపట్నం 3 సెంటీ–మీటర్ల వర్షపాతం నమోందైంది. మరోవైపు రాజేంద్రనగర్, కాప్రా, చర్లపల్లి, గాంధీభవన్, అత్తాపూర్, ఫలక్నామా, మల్కాజిగిరి, మూసాపేట్, ఏఎస్ రావు నగర్, మాదాపూర్, మల్లపల్లి, గోషామహల్, ఆనంద్ బాగ్ ఏరియాల్లో 2 –ప వర్షం కురిసినట్లు– వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇక భారీ వర్షం కారణంగా నగరవాసులు బయటికి రావద్దని సిటీ– ట్రాఫిక్ పోలీసులు, హైడ్రా అధికారులు సూచించారు. నాలాలు పొంగుతుండటంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జాం అవుతున్న కారణంగా.. రోడ్లపైకి వస్తే ట్రాఫిక్ లో ఇరుక్కుంటారని హెచ్చరించారు. వాన నిలిచే వరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో ఎన్నడూ లేనంత వాన కురుస్తోంది. దీంతో నగరంలో వీధులన్నీ జలమయం అయ్యాయి. భారీ వరద కారణంగారోడ్లు వాగులు, నదులను తలపిస్తున్నాయి. నాలాలు పొంగుతున్నాయి. పట్టగలే సాయంత్రం అయినట్లుగా మారిపోయింది పరిస్థితి. దీంతో పోలీసులు వాహనదారులకు, హైదరాబాదీలకు సూచనలు చేశారు. అదే విధంగా ఆఫీసుల్లో ఉన్న వాళ్లు వర్షం నిలిచే వరకు బయల్దేరవద్దని హెచ్చరించారు. భారీగా వరద పారుతుండటంతో రోడ్లపైన వాహనాలు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భారీగా ట్రాఫిక్ జాం అయ్యే అవకాశం ఉండటంతో వర్షం కాస్త రిలీఫ్ ఇచ్చిన తర్వాతే బయలు దేరాలని సూచించారు పోలీసులు. సిటీ–మొత్తానికి ఉరుములు, మెరుపులు, పిడుగులు పడే చాన్స్ ఉందని.. ఎక్కడ ఉన్నవాళ్లు అక్కడే ఉండాలని సూచించారు. నగరవాసులు ఏదైనా ప్రదామానికి గురైతే 100 కు డయల్ చేయాలని సూచించారు.

# అన్నింటికీ కేసీఆర్ వ్యక్తిగతంగా బాధ్యుడు



మొదటిపేజీ తరువాయి..

జరపాలని కోరాం. 660 పేజీలతో నివేదికను కమిషన్ నీటిపారుదల శాఖకు ఇచ్చింది. నివేదికను ముగ్గురు అధికారుల కమిటీ– 25 పేజీలతో సంక్షిప్తం చేసింది. 2016లో మేడిగడ్డ ప్రాజెక్టు అగ్రిమెంట్ జరిగింది. 2019లో కాళేశ్వరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 2023లో మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయింది. బ్యారేజ్ కుంగుబాటు–పై ఎన్‌డీఎస్‌ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ–) నివేదిక ఇచ్చింది. మేడిగడ్డ నిర్మాణంలో ఎ÷–లానింగ్, డిజైన్‌లో లోపాలున్నాయని తేలింది. మేడిగడ్డతోపాటు– అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులోనూ ఇదే సమస్య ఉందని కమిటీ– వెల్లడించింది. మూడు బ్యారేజీల్లో నీటి నిల్వకు అవకాశం లేదని తెలిపింది. తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవన్న కేసీఆర్ నిర్ణయం నిజాయతీతో కూడింది కాదని జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ– పేర్కొంది. అక్కడ తగినంత నీరు ఉందని అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి చెప్పారు. 70శాతం నికర నీటి లభ్యత ఆధారంగా హైడ్రాలజీ క్లియరెన్స్ ఇచ్చినట్లు– కేంద్రం లేఖ రాసింది. కేంద్రం నిర్ణయాన్ని కాదని నీటి లభ్యత లేదని గత ప్రభుత్వం లేఖ రాసింది. ఆ లేఖ వెనుక దురుద్దేశాలు ఉన్నాయని అర్థం అవుతోంది. కేసీఆర్ వేసిన నిపుణుల కమిటీ– మేడిగడ్డ వద్ద బ్యారేజ్ వద్దని చెప్పింది. ప్రాణహిత మీద బ్యారేజ్ కట్టొచ్చని సూచించింది. నిపుణుల కమిటీ– నివేదికను పక్కనపెట్టి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పణంగా పెట్టి మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టాలని నిర్ణయించారు. ప్రాజెక్టుపై అప్పటి క్యాబినెట్ భేటీ–లో చర్చించలేదు. సీఎం నోటిమాట మేరకు కాంట్రాక్టులు ఇచ్చారు. ప్రజాధనం కాంట్రాక్టర్లకు ఇచ్చేందుకు విలువలను రివైజ్ చేశారు. మేడిగడ్డ నిర్మాణంపై అప్పటి నీటిపారుదల మంత్రి నిర్ణయం చట్టబద్ధం కాదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోను క్యాబినెట్ సమావేశంలో పెట్టలేదు. ఇంతపెద్ద ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం అవసరం.. తప్పనిసరి కూడా. క్యాబినెట్ ఆమోదం లేకుండా ప్రాజెక్టు నిర్మాణం చేయకూడదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోలు 230, 231, నిర్మాణ అనుమతులు చట్ట వ్యతిరేకం. కాళేశ్వరం రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ అన్నింటికీ కేసీఆర్ వ్యక్తిగతంగా బాధ్యుడని కమిటీ– పేర్కొంది‘ అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.



# కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదంలో పడింది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టు–కొని న్యాయ విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్‌ను నియమించాం. ఘోష్ కమిషన్ అందరితో మాట్లాడి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది.

ఇందులో రాజకీయ ఆరోపణలు లేవు. ఇది ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు కాదు.. స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన రిపోర్టు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణ అవకతవకలు అన్నింటికీ బాధ్యుడు, జవాబుదారీ అప్పటి సీఎం కేసీఆరే అని నివేదికలో పేర్కొన్నారు. నిపుణుల కమిటీ– సూచనలకు కాకుండా సొంత నిర్ణయంతోనే మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మించారు. రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆరోపించారు. కాళేశ్వరం అవకతవకలపై విచారణ చేయిస్తామని మేనిఫెస్టోలో చెప్పామని, కమిషన్ చైర్మన్‌గా వ్యవహరించిన పీసీ ఘోష్ నిబద్ధత ఉన్న వ్యక్తి అని రేవంత్ చెప్పారు. కేసీఆర్, హరీష్ రావు సహా అనేక మందిని ఘోష్ విచారించారని, 16 నెలల విచారణ తరువాత 665 పేజీల నివేదిక ఇచ్చారని సీఎం తెలిపారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని..అలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిపోయిందని సీఎం విమర్శించారు. వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రాణహిత చేవెళ్లను ప్రారంభించారని, రీడిజైనింగ్ పేరుతో కేసీఆర్ డిజైన్లను మార్చారని ఆరోపించారు. ప్రాజెక్ట్ నిర్మించిన మూడేళ్ల లోపే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని సీఎం గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్లలో కూడా లోపాలున్నాయని రిపోర్ట్ ఇచ్చిందని సీఎం రేవంత్ చెప్పారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, త్వరలోనే అసెంబ్లీకి నివేదికను రిపోర్ట్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అన్ని పార్టీల సూచనలు, అభిప్రాయాలు తీసుకుంటామని సీఎం తెలిపారు. అందరి ఆమోదం మేరకు ఏం చేయాలో నిర్ణయిస్తామని రేవంత్ చెప్పారు. ప్రజాప్రతినిధులకు కమిషన్ నివేదిక ఇస్తామని, అందరూ స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పొచ్చని సీఎం రేవంత్ వెల్లడించారు. ఎవరి పైనా వ్యక్తిగత ద్వేషంతో నిర్ణయాలు తీసుకోవడం లేదని, కమిషన్ రిపోర్ట్‌పై ఎవరు ఏ రకంగా మాట్లాడతారనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి..

అండగా ఉంటుందని, అభివృద్ధి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తామని చెప్పారు. హైదరాబాద్‌ను భవిష్యత్ గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా మారుస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈరోజు చరిత్రక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. 2000లకు పైగా లైఫ్ సెన్సెస్ కంపెనీలు హైదరాబాద్ లో ఉన్నాయని చెప్పారు. 200కి పైగా ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరం నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ ఆఫ్ ఇండియాగా మారుతోందన్నారు. 2047 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఎలీ లిల్లీ సంస్థ లీడర్ షిప్ ను, ఉద్యోగులను హైదరాబాద్ నగరానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాను. ఈ రోజు ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రం... ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుంది. ఈ టెక్నాలజీ, ఇన్నొవేషన్ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎలీ లిల్లీ సంస్థను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు– చేయడమంటే ఈ నగరం ఘనతను మీరు ప్రపంచానికి చాటి చెప్పినట్లే. హైదరాబాద్ నగరంలో టాలెంట్ ఉంది, లీడర్‌షిప్ ఉంది, విజన్ ఉంది, మంచి పాలసీ ఉంది, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అందుకే ఎలీ లిల్లీ లాంటి గ్లోబల్ లీడర్‌కు ఇది అనుకూలమైన కేంద్రంగా మారింది. భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందిందని అన్నారు. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి 3 టీ–కాలలో ఒకటి హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం లేదా తయారవుతుండటం మాకు గర్వకారణం.



హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, భారత దేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన– అభివృద్ధి సముదాయంగా నిలిచింది. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయో–టె–క్నాలజీ సంస్థల కోసం హైదరాబాద్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా మారింది. ఈరోజు, ఎలీ లిల్లీ సంస్థ రాకతో, లైఫ్ సైన్సెస్ రంగంలో మేము మరో మెట్టు–కు చేరుకున్నాం. మధుమేహం, ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ రంగాలలో ఎలీ లిల్లీ సంస్థ కృషి ఒక గేమ్‌ఛేంజర్ గా నిలిచిపోతుందని అన్నారు.

## రూ.7.08లక్షల కోట్ల జీఎస్టీ పన్ను ఎగవేత

మొదటిపేజీ తరువాయి..

ఉన్నాయని కేంద్రం తెలిపింది. ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో వివరాలను వెల్లడించారు. డేటా ప్రకారం.. 2024–25 ఆర్థిక సంవత్సరంలోనే రూ. 2.23 లక్షలకోట్లకుపైగా జీఎస్టీ ఎగవేతను సీజీఎస్‌టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారని, 2025 ఆర్థిక సంవత్సరంలో 30,056 జీఎస్టీ ఎగవేత కేసులను గుర్తించినట్లు– ప్రభుత్వం లోక్‌సభకు తెలిపింది. ఇందులో సగానికిపైగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు సంబంధించినవే ఉన్నాయని పేర్కొంది.

## బీఆర్ఎస్‌కు గువ్వల బాలరాజు రాజీనామా

మొదటిపేజీ తరువాయి..

నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు. మన నాయకత్వంలో నేర్చుకున్నాను, ఎదిగాను, సేవ చేసాను. పార్టీ ద్వారా లభించిన గుర్తింపు, గౌరవాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటానని గువ్వల తెలిపారు. అలాగే, నా మిషన్ మాత్రం కొనసాగుతుంది – చివరి వరుసలో ఉన్న వ్యక్తిని నిలబెట్టడం నా లక్ష్యం అని స్పష్టం చేశారు. గువ్వల బలరాజు తన రాజీనామా వెనుక ఎటు–వంటి నిందలు లేవని, కేవలం గౌరవం , కృతజ్ఞతతోనే పార్టీకి వీడ్కోలు చెబుతున్నానని చెప్పారు. ‘ఇది బాధతో కూడిన రాజీనామా – కానీ పార్టీ పట్ల నా గౌరవం మారదఅని తుది వాక్యంలో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. ఈనెల 9న గువ్వల బాలరాజు బీజేపీలో చేరనున్నారు.

## కాళేశ్వరం కాంగ్రెస్ కమిషన్

మొదటిపేజీ తరువాయి..

పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాళేశ్వరంపై కేబినెట్‌లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దామని పార్టీ నేతలతో మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కేబినెట్ సమావేశంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నివేదికను పవర్ పాయింట్ ద్వారా ప్రజెంటేషన్ చేశారు. అదే సమయంలో ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఊహించినదేనని స్పష్టం చేశారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలను నిర్మించారు. అయితే 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం ఈ ప్రాజెక్ట్‌లో చోటు– చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దాదాపు 15 నెలలపాటు ఈ కమిషన్ విచారణ జరిపింది. చివరకు జులై 31వ తేదీన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. తన నివేదికను నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసింది. ఆగస్టు 1వ తేదీన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ నివేదికపై ముగ్గురు అధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు– చేసింది. ఈ కమిటీ– ఆదివారం సమావేశమై.. చర్చించింది. ఈ కమిటీ– అందించిన నివేదికపై తెలంగాణ సచివాలయంలో సోమవారం జరిగిన కేబినెట్ భేటీ–లో ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అదీకాక లక్షల కోట్ల రూపాయిలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసింది. ఇంకా చెప్పాలంటే.. ఈ ప్రాజెక్ట్‌కు కర్మ, కర్త, క్రియ అంతా కేసీఆర్ అని చెప్పకనే చెప్పింది. ఇదిఆవుంటే కేసీఆర్ యాగం చేయనున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

## కాళేశ్వరం అప్పులపై వడ్డీ తగ్గింపుపై ఆలోచిస్తున్నాం

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం తెలిపింది. రుణాల చెల్లింపు, రీ షెడ్యూల్ మార్పు చేస్తే ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతా స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు డౌన్ గ్రేడ్ అవుతుందని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది. తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు లోక్‌సభలో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయి. ప్రాజెక్టు స్పెషల్ పర్పస్ వెహికల్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ రుణాలు ఇచ్చాయి. పీఎఫ్‌సీ, ఆర్‌ఈసీ లాంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు.. వివిధ మార్గాల్లో నిధులను సేకరిస్తాయి. వాటికయ్యే ఖర్చుల ఆధారంగా వడ్డీ రేట్లను నిర్ణయిస్తారు. ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్‌ఈసీ పొడిగించింది. ప్రాజెక్టు పూర్తయిన తర్వాతే రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపును పరిశీలిస్తాం అని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది.కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల రిస్ట్రక్చర్‌కు తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయని కేంద్రమంత్రి పంకజ్ చౌదరి గుర్తుచేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్‌ఈసీ పొడిగించిందని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపు పరిశీలిస్తామని చెప్పుకొచ్చారు.

## ప్రజాపాలనలో పేదల రేషన్ కార్డులు పంపిణి

- మండల అధ్యక్షులు.....



**వాంకిడి, ఆగస్టు 04 (ప్రజాజ్యోతి) :** వాంకిడి మండలంలోని ఖామోన గ్రామ పంచాయతీలోని రేషన్ కార్డుల పంపిణీ తెలంగాణలో పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న పేదల కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందని కాంగ్రెస్ పార్టీ వాంకిడి మండల అధ్యక్షులుగుర్నూలే నారాయణ అన్నారు సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్లుగా రేషన్ కార్డులు మంజూరు చేయక, రేషన్ కార్డులలో చేరికలకు అవకాశం కల్పించక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే ప్రజాపాలనలో పేదల రేషన్ కార్డుల కల నెరవేర్చడమే కాకుండా కుటుంబసభ్యుల చేరికలకు అవకాశం కల్పించిందన్నారు సన్న బియ్యం పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ఆహారభద్రత కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు ఈ కార్యక్రమంలో తిరుపతి, గంగాధర్, అరుణ్, లావు కుమార్, ఢిలర్ యస్వంత్ రావు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**కొమరం భీం జిల్లా ప్రతినిధి ఆగస్టు 04 ప్రజాజ్యోతి :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కొమురం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం. డేవిడ్ ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కౌటాల మండలం గుడ్ల బోరి గ్రామానికి చెందిన బడికే సదాశివ్ తనకు 65 సంవత్సరాల వయసు ఉన్నందున వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రెబ్బెన మండలం తక్కల్లపల్లి గ్రామానికి చెందిన నంది రజిత తాము పులికుంట గ్రామ శివారులో గల తమ భూమిలో సాగు చేసిన పత్తి పంటను వేరే వ్యక్తి ధ్వంసం చేసినందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు ఆసిఫాబాద్ మండలం జనకాపూర్ కు చెందిన పోరండ్ల రాజేశ్వర్ తన పేరిట పట్టా గల భూమి అడ ప్రాజెక్టు నిర్మాణంలో పోయినందున నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ పట్టణం లోని బజార్ వాడికి చెందిన తిందాం భాగ్యలక్ష్మి నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన సుగుణ తాము చిన్న ఇంట్లో నివసిస్తున్నందున ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వాంకిడి మండలం కమాన గ్రామానికి చెందిన వసాకే రాధాబాయి కమన నుండి కనార్గాం గ్రామానికి వెళ్లే దారిని గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించుకున్నారని ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్‌లో వచ్చే దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో కొనసాగుతున్న పాఠశాలల అదనపు గదులు అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సోమరిపేట్ బస్‌లో ఇద్దరి మహిళల పర్సులు ఎత్తుకెళ్లిన దొంగలు



**ఖానాపూర్ ఆగస్టు 4 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ ఆర్టీసీ బస్టాండ్ లో రద్దీగా ఉన్న బస్సు ఎక్కిన ఇద్దరి మహిళల పర్సులు మాయం చేసిన దొంగలు పోలీసుల తనిఖీ దొరకని దొంగ గంటన్నర పాటు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు మండలంలోని సోమరిపెట్ గ్రామానికి చెందిన కొడరీ,మంజుల,ఎడ్ల వనిత,ఖానాపూర్ బస్టాండ్ లో సోమరిపెట్ కు పోవలసి ఉండగా ఆ బస్సులో ఎక్కారు రద్దీగా ఎక్కుతున్న ప్రయాణికులను అదను చేసుకొని కవర్ల లోంచి ఇద్దరు మహిళల పర్సులను దొంగలించారు. మంజుల పార్సు లో ఉన్న 11వెల 300 రూపాలు,ఎటిఎం,పాన్ కార్డ్స్,ఫోటోలు ఉండగా మరో మహిళ వనిత పర్సులో ఉన్న 500 రూపాలు,ఆధార్ కార్డ్స్ ఉన్నాయనితెలిపారు. రద్దీగా బస్సుని టార్గెట్గా చేసుకొని దొంగ తనలో జరుగుతున్నాయని ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలు కూడా తగు జాగ్రత్తలు లేకుండా ప్రయాణించడం వల్ల ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని పోలీస్, ఆర్టీసీ సిబ్బంది విస్మయం వ్యక్తం చేశారు.

## జనహిత పాదయాత్రతో ఖానాపూర్ ప్రజలకు ఒరిగిందేమీ లేదు

- 6 గ్యారంటీలను అమలు చేసేంతవరకు వ్యతిరేకిస్తాం
- బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్య జాన్సన్ నాయక్



**ఖానాపూర్ ఆగస్టు 4 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఆదివారం జరిగిన ప్రజాహిత పాదయాత్రలో ఏఐసిసి ఉపాధ్యక్షురాలు మీనాక్షి నటరాజన్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యే తో కలిసి ప్రజలను మోసం చేయడానికి చేశారని ఈ యాత్ర వల్ల ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఒరిగిందేమీ లేదని బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆరోపించారు. సోమవారం ఖానాపూర్ పట్టణంలో స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన డిక్లరేషన్ లను గోదావరి నదిలో కలిపేయాత్ర అని ఎద్దేవా చేశారు. జనహిత యాత్ర చేపట్టి ఎక్కడ కూడా ప్రజలతో మాట్లాడిన దాఖలాలు లేవని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఖానాపూర్‌కు జనహిత పాదయాత్ర పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రులు ఎమ్మెల్యేలు వచ్చి అభివృద్ధి కోసం ఒక్క పైసా కూడా ప్రకటించలేదని ఖానాపూర్ ప్రజలు అభివృద్ధి కోసం ఏమైనా ప్రకటిస్తారేమోనని ఎదురు చూసినప్పటికీని అభివృద్ధిపై మంత్రులు ఎమ్మెల్యే కానీ ప్రకటించకపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేంతవరకు ప్రజల పక్షాన ఉండి పోరాడుదాం అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అబ్దుల్ మోహిద్, మాజీ వైస్ ఎంపీపీ వాల్ సింగ్, పిఏసీఎస్ ఉపాధ్యక్షులు కరిపే శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గౌరీకర్ రాజు, నాయకులు బీసీ రాజన్న, శనిగారపు శ్రవణ్, గజేందర్, సుద్దాల మహిపాల్, గాజుల అజయ్, సాబీర్ పాషా, దివాకర్, పిరాజి, నసీర్, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

## నీరు వృధా.. రేపటివ్యధ

- ప్రాజెక్టు నిర్వహణను గాలికి వదిలేసిన ప్రభుత్వం
- మరమ్మత్తులకు నోచుకోని కుడివైపు గేటు
- అసలే అంతంత మాత్రంగా వర్షాలు
- నీటిపారుదల అధికారుల పూర్తి నిర్లక్ష్యం
- రేపటి రోజులలో రైతుల కన్నీరుతో కాలువలు పారేనా
- నేటికీ అనుకున్నంత వర్షపాతం లేక అన్నదాత ఆకాశంలోకి
- రాబోవు కాలంలో రబి పంటలకు కటకటనే
- బోథ్ ప్రాంత రైతులు



**బోథ్, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండలంలోని కరత్వాడ ప్రాజెక్ట్ కుడి వైపు కెనాల్ గేట్ మొరాయించడంతో గత 10 రోజులుగా నీరు వృధాగా పోతుందని బోథ్ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం రైతులు బోథ్ సోషల్ మీడియాలో తమ గోస గోడును వెళ్ళబోసుకున్నారు. అనంతరం వారు తెలుపుతూ ప్రాజెక్టు నిర్వహణను ప్రభుత్వం పూర్తిస్థాయిలో పట్టించుకున్న పాపన పోలేదని పేర్కొన్నారు. అలాగే నీటిపారుదల అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా ఉన్నదని తెలిపారు. ముఖ్యంగా అసలే అంతంతమాత్రంగా ఉన్న వర్షాలతో నేటికీ చిన్న చిన్న వాగులు వంకలలో చుక్క నీరు లేక వెలవెలబోతున్నాయని తెలిపారు. దీనికి తోడు ప్రాజెక్టు లోని ఉన్న నీరుని వృధాగా పోకుండా కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం అధికారులపై ఉందని తెలియజేశారు. ఇలాగే కొనసాగితే కారత్వాడ ప్రాజెక్ట్ లో నీటిమట్టం పూర్తిగా తగ్గిపోయి రాబోయే కాలంలో రబీ పంటలకు నీరు అందించలేని పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.

ఇకనైనా అధికారులు మరమ్మతులు చేయించి నీటి వృధాను అరికట్టాలని కోరుతున్నారు.

## యూనివర్సిటీ ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన

- భవిష్యత్ కార్యాచరణపై సమాలోచనలు
- కార్యక్రమాలను ఉధృతంగా నిర్వహించాలని తీర్మానం
- అదిలాబాద్ జిల్లా యూనివర్సిటీ సాధన సమితి





**బోథ్, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి) :** అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల సైన్స్ డిగ్రీ కళాశాలలో సోమవారం జిల్లా యూనివర్సిటీ సాధన సమితి సభ్యులు విద్యార్థులకు విశ్వవిద్యాలయం అవశ్యకతను గూర్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ యూనివర్సిటీ సాధనలో విద్యార్థులు అందరూ కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రేపటి రోజు మీలాంటి తరం విద్యార్థుల కోసమే ఉన్నత విద్య అవకాశాలు అదిలాబాద్ జిల్లాలో అందుబాటులోకి తీసుకురావాలనే తాపత్రయంతోనే విశ్వవిద్యాలయ సాధన కోసం పోరాటాన్ని ఎంచుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్క విద్యార్థి సామాజిక మాధ్యమాలలో యూనివర్సిటీ ఆవశ్యకతను గూర్చి విస్తృత ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బద్దం పురుషోత్తం రెడ్డి, కో కన్వీనర్, రమణ గౌడ్, సలహాదారు, సుహాసిని రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ సూరత్ సింగ్, పర్వేజ్, డాక్టర్ నరేందర్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 4, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో బేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. కాలానుగుణ వ్యాధులు నియంత్రించేందుకు పకడ్బందీ ప్రణాళికలను అమలు చేయాలని అన్నారు. జిల్లాలో ఇప్పటికే మూడుసార్లు జ్వర సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. పెంబి మండలానికి జాతీయస్థాయిలోనే ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో కాంస్య పతకం రావడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. అధికారుల సమిష్టి కృషితో ఈ విజయం సాధ్యమైందని అన్నారు. పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ జాతీయస్థాయిలో మంచి స్థానంలో నిలవడంలో ఫ్రంట్ లైన్ వర్కర్స్ కృషి గర్వించదగ్గదని అన్నారు. గవర్నర్ చేతుల మీదుగా కాంస్య పతకాన్ని స్వీకరించినందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌లను జిల్లా అధికారుల సంఘం తరపున సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు పెద్ద ఎత్తున అవయవదానానికి ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాకు చెందిన వైద్య, ఆరోగ్యశాఖ రిటైర్డ్ ఉద్యోగి జొన్న వినోద్ కుమార్ దంపతులు మరణానంతరం వారి దేహాలను నిర్మల్ వైద్య కళాశాలకు విద్యార్థుల శిక్షణ కొరకు దానం చేయనున్నట్లు తెలిపారు. తన దేహాన్ని మరణానంతరం దానం చేయడం ఎంతో గొప్ప విషయం అని తెలిపారు. దీని ద్వారా వైద్య కళాశాల విద్యార్థులకు శిక్షణ, శాస్త్రీయ పరిశోధనలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో అవయవదానానికి ముందుకు రావాలని అన్నారు. అవయవదానంతో ఎంతోమంది జీవితాలలో మరణానంతరం కూడా వెలుగును నింపవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా దేహాన్ని దానం చేయడానికి ముందుకు వచ్చిన వినోద్ కుమార్ దంపతులను కలెక్టర్ అభినందించారు. ఇంతకుముందే వారి కుటుంబం నుంచి శరీరాలను పలు వైద్య కళాశాలలకు దానం చేసినందుకు వారిని ప్రశంసించారు. ఆయనను అదనపు కలెక్టర్ల తో కలిసి పింఛనర్ల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ సన్మానించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది ఆశ్రమ పాఠశాలలు గ్రామాలలో సందర్శించాలి





జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**కొముురం భీం జిల్లా ప్రతినిధి ఆగస్టు 04 ప్రజాజ్యోతి :** వర్షాకాలం అయినందున ప్రజా సంక్షేమంలో భాగంగా వైద్య సిబ్బంది ఆశ్రమ పాఠశాలలు గ్రామాలలో సందర్శించి ప్రజలు విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు కొముురం భీం జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లో గల ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వార్డులు రిజిస్టర్లు పరిసరాలను పరిశీలించారు సందర్భంగా కొముురం భీం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు ఆశ్రమ పాఠశాలలు గ్రామాలలో సందర్శించి జ్వర పీడితులను గుర్తించి వారికి అవసరమైన వైద్య చికిత్సలు అందించాలని తెలిపారు. ప్రతి మంగళవారం, శుక్రవారం గ్రామాలలో ఆశ కార్యకర్తలు అంగన్వాడీ వర్కర్లు పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం ఆహార నాణ్యత మెనూ తరగతి గదులు పరిశీలించారు.

విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారం సిద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 5వ తరగతి గదిలో విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాలను తెలుసుకొని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

విద్యార్థులకు రుచికరమైన ఆహారంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్-శX విజయవంతం

కమీషనరేట్ పరిదిలో 193 మంది విముక్తి..18 కేసులు నమోదు



**బెల్లంపల్లి,ఆగస్టు 04 (ప్రజా జ్యోతి) :** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, మరియు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన/వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, వివిధ కంపనీలలో పనిచేస్తూ మరియు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా చిల్డ్రన్ హోమ్‌కు పంపించడం జరుగుతుంది. దానిలో భాగంగా కమీషనరేట్ వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్-%ఒ।% కార్యక్రమం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతంగా ముగిసిందని రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండము కమీషనరేట్ పరిధిలో ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్.ఐ మరియు నలుగురు సిబ్బందిని నియమించి టీం లు ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం జూలై 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమాన్ని కమీషనరేట్ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించడం జరిగిందనీ, దానిలో కమీషనరేట్ పరిదిలో (193) మంది బాల బాలికలను గుర్తించడమైనదని తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిదిలో బాలురు-52, బాలికలు-19 మొత్తం మంది-71, మరియు 06 కేసులు నమోదు చేసి 08 బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాలలో చేర్పించడం జరిగినది. మంచిర్యాల జిల్లా పరిదిలో బాలురు-84, బాలికలు-38, మొత్తం మంది-122 మంది మరియు 12 కేసులు నమోదు చేసి 13 మంది బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాలలో చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, మరియు ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందనీ, అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 (చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్) వారికి మరియు డైల్ 100కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరనీ తెలిపారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని సీపీ అభినందించారు.

### రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్‌లో బంగారు పతకం సాధించిన సింబాకు సిపి అభినందనలు

- రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పోలీస్ డాగ్‌గా రామగుండం పోలీస్ కమీషనరేట్ నార్కోటిక్ డాగ్ సింబా ఎంపిక






**బెల్లంపల్లి, ఆగస్టు 04(ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా మమునూరు పిటిసిలో జరిగిన తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్‌లో కాళేశ్వరం జోన్ నుండి నార్కోటిక్ డాగ్ విభాగం పోటీలో పాల్గొనీ గంజాయి, మత్తు పదార్థాలను గుర్తించడంలో పోలీసు జాగిలం సింబా, డాగ్ హ్యాండ్లర్ ఏఆర్‌హెడ్ కానిస్టేబుల్ ఎం.వేణుగోపాల్ కృష్ణ గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. అదేవిదంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పోలీస్ డాగ్‌గా "సింబా" ఎంపిక కావడం జరిగింది. రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తమ కార్యాలయంలో నార్కోటిక్ డాగ్ సింబా, డాగ్ హాండ్లర్‌ను అభినందనచడం జరిగింది. 2026 సంవత్సరం ఫిబ్రవరిలో పూణేలో జరిగే నేషనల్ పోలీసు డ్యూటీ మీట్‌లో పాల్గొని మరిన్ని పతకాలు సాధించాలని తెలంగాణ రాష్ట్రానికి, రామగుండం పోలీస్ కమీషనరేట్‌కి మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి పి. కరుణాకర్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ ఏఆర్ఏసిపి ప్రతాప్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, వామనమూర్తి సంపత్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

### సంపూర్ణత అభియాన్‌లో పురస్కారం పొందిన జిల్లా కలెక్టర్‌కు అభినందనలు



**కొముురం భీం జిల్లా ప్రతినిధి ఆగస్టు 04 ప్రజాజ్యోతి :** ఆదివాసి గిరిజనుల సంక్షేమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి కొముురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాను అత్యున్నత స్థానంలో నిలిపినందున జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ను కొమరం భీమ్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం. డేవిడ్ ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు 2వ తేదీన రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో గల రాజ్ భవన్ లో సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించినందున గవర్నర్ చేతుల మీదుగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ పురస్కారం తీసుకున్న సందర్భంగా కలెక్టరేట్ లోని అన్ని విభాగాల పర్యవేక్షకులు సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలిపి శాలువాలతో సన్మానించారు కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ కుమార్, అన్ని విభాగాల పర్యవేక్షకులు ఉద్యోగులు పాల్గొన్నారు.




# హలో బీసీ... చలో ఢిల్లీ...

**– టీపీసీసీ ఓబీసీ వైస్ చైర్మన్ టిసి శ్రీనివాస్ ముదిరాజ్**

**దేవరకద్ర ఆగస్టు 4 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం దేశంలోనే మొదటిసారిగా కులగణను పూర్తి చేయడంతో పాటు కుల గణన ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా బీసీల వెనుకబాటు తనం జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్య, ఉపాధి అవకాశాలలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ముఖ్య ఉద్దేశంతో రెండు బిల్లులను ఆమోదించి అసెంబ్లీ తీర్మానం అనంతరం గవర్నర్ ఆమోదం తర్వాత బిల్లు ఆమోదం కొరకు రాష్ట్రపతికి పంపించిన విషయం తెలిసిందే. కాగా రిజర్వేషన్లకు సంబంధించి బిల్లులు రాష్ట్రపతి ఆమోదముద్ర కోసం ఈనెల 5న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం ఉన్నదని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టి పి సి సి ఓ బి సి వైస్ చైర్మన్ టి సి శ్రీనివాస్ ముదిరాజ్ కోరారు. ఆయన ఆదివారం రాత్రి హలో బీసీ చలో ఢిల్లీ అనే కార్యక్రమంలో పాల్గొనడానికి ఢిల్లీ వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా జ్యోతి తో మాట్లాడుతూ రాష్ట్రపతి కార్యాలయంలో పెండింగ్లో బీసీ రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని అందుకోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ,మంత్రివర్గ సభ్యులు, టీపీసీసీ అధ్యక్షులు, లోక్ సభ ,రాజ్యసభ, ప్రతిపక్ష నాయకులు దేశ పార్లమెంటు సభ్యులంతా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చే కార్యక్రమంలో భాగంగా ఈనెల ఐదు, ఆరు ,ఏడు తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు దేవరకద్ర వాసి అయిన టిపిసిసి ఓబిసి వైస్ చైర్మన్ టిసి శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. అందుకుగాను దేశవ్యాప్తంగా గల బీసీ సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు, ఎమ్మెల్యేలు ,ఎంపీలు, ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు అందరూ కూడా పాల్గొంటారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గం లోని ప్రతి బిసి బిడ్డ పాల్గొనాలని ఆయన కోరారు.బీసీ మేధావులు ,విద్యార్థి, ఉద్యోగ, కుల సంఘాల అసంఖ్యాకంగా ఢిల్లీకి తరలివచ్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుటకు భాగస్వాములు కావాలని ఆయన కోరారు.



## ఉరేసుకుని రైతు ఆత్మహత్య



**నాగర్ కర్నూల్ : ఆగష్టు 04 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ నియోజకవర్గం లోని బిజినేపల్లి మండలంలో విషాదం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం మంగనూరు గ్రామానికి చెందిన రైతు బత్తుల శ్రీశైలం(50) ఆదివారం రాత్రి చేనుకు కంచె వేసే స్తంభానికి ఉరేసుకున్నాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని జిల్లా హాస్పిటల్ కు తరలించారు. మృతునికి భార్య ముగ్గురు కుమార్తెలు ఒక కొడుకు ఉన్నారు. మరణానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# శివునికి జలాభిషేకం





**చిన్నంబావి.మండలం (ప్రజా జ్యోతి) ఆగస్టు 4** శ్రావణమాసం రెండవ సోమవారం పుష్కలంగా వర్షాలు కురిసి. పాడిపంటలతో అన్నదాత ఆనందంగా ఉండాలని. ఇలాంటి అంటు వ్యాధులు రాకుండా చూడాలని అంటూ వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పెద్ద మారూర్ గ్రామంలో సోమవారం శ్రీశ్రీశ్రీ. సీతరాముల ఆంజనేయ స్వామి ఆలయంలో కృష్ణానది జలాల నుండి నీళ్లను తీసుకొచ్చి దేవుళ్లకు జలాభిషేకం చేశారు గ్రామ కుల పెద్దలైన దేవలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కనుల పండుగ నిర్వహించారు శివాలయంలో శివునికి జలాభిషేకం చేశారు భజన భజంతులతో కలిసి వెళ్లి అమ్మవార్లకు జలాభిషేకం చేసి మొక్కలు మొక్కుకున్నారు ఈ అనవైతి గత 35 సంవత్సరాలుగా పెద్దమారూర్ గ్రామంలో కొనసాగుతుంది ప్రతి ఏటా గ్రామ శివాలయంలో అభిషేకం చేయడం అనవైతి కొనసాగుతుంది అని గ్రామస్తులు తెలిపారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు రమణయ్య నరేందర్ గౌడు హనుమంతరావు శివారెడ్డి ఎస్ శ్రీనివాసులు ధర్మారెడ్డి శివకుమార్ సతీష్ గొల్ల ఆంజనేయులు కోటి శ్రీనివాసులు యాదగిరి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..

**– గడపగడపకు బీజేపీ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి**





**దేవరకద్ర ఆగస్టు 4 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని రంగాల్లో పూర్తిగా విఫలం అయిందని తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారము మండల పరిధిలోని గు రకొండ గ్రామంలో మహా సంపర్క్ అభియాన్ ఇంటింటికి బిజెపి ఇంటింటికి పోలింగ్ బూత్ అధ్యక్షులు అనే కార్యక్రమంలో భాగంగా గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండ కట్టారు. బిజెపితోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి కార్యకర్తలు అండగా నిలవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఒక తుగ్లక్ పాలన నడుస్తున్నదని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్ పై కాంగ్రెస్ కొత్త డ్రామా చేస్తుందని స్థానిక సంస్థల ఎన్నికలను పక్కదోవ పట్టించడానికి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ పార్లమెంట్ బిజెపి కన్వీనర్ పవన్ కుమార్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి, దేవన్న సాగర్, నారాయణరెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు కృష్ణంరాజు, కేపిఆర్ యూత్ అధ్యక్షులు రాజు, మధు, గ్రామ కమిటీ బిజెపి అధ్యక్షులు బూత్ కమిటీ అధ్యక్షులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 43 ఫిర్యాదులు








**గద్వాల ఆగస్టు 04(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 43 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన జిల్లాల అభివృద్ధి కోసం నీతి ఆయోగ్ ద్వారా చేపట్టిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆరు కీలక సూచికలలో విశేష కృషి చేసిన జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ ని శనివారం గవర్నర్ విష్ణు దేవ్ వర్మ ద్వారా రాజ్ భవన్ లో అవార్డు పొందిన సందర్భంగా జిల్లా అధికారులు కలెక్టర్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించండి

**– జిల్లా అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ కీమ్య నాయక్**



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్య నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదు దారులకు తగిన సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణికి మొత్తం 53 ఫిర్యాదులు వచ్చాయనీ తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య ఇప్పటివరకు ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ లో ఉన్న ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు, మంత్రి నుండి వచ్చిన దరఖాస్తులు, కలెక్టర్ కార్యాలయాని వచ్చిన దరఖాస్తుల పెండింగ్ వివరాలను వివరించారు. వచ్చే వారం లోగా దరఖాస్తులు అన్ని పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయంలో భక్తులకు అన్నదానం..



**దేవరకద్ర ఆగస్టు 4 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవాలయంలో సోమవారము భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన నారాయణ సక్కుబాయి వారి కుమారుడు కోడలు రామోజీ రేణుక దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి వారము ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితిగా వస్తున్నది అని అర్చకులు నాగరాజు తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు నందు ఆలయ సిబ్బంది వారు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి దరఖాస్తులు నిల్




**దేవరకద్ర ఆగస్టు 4 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం అధికారులు నిర్వహించిన ప్రజావాణికి దరఖాస్తులు నిల్ అని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. గత వారం వచ్చిన దరఖాస్తులను పరిశీలన చేసి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణయ్య , మండల విద్యాశాఖ అధికారి బలరాం, అంగనవాడి సూపర్వైజర్ గీత, ఆర్డబ్ల్యూఎస్ ఎ ఈ కీర్తి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



**దేవరకద్ర ఆగస్టు 4 ప్రజా జ్యోతి** బిసి రిజర్వేషన్ల అమలు కోసం సోమవారం దేవరకద్ర మండల కేంద్రంలో నుంచి స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ నాయకులు చలో ఢిల్లీ పోరుబాట పట్టారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి మండల నాయకులు కార్యకర్తలు అందరు కూడా ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. బీసీ రిజర్వేషన్ అమలుకోసమై ఎన్ని రోజులైనా పోరుబాట చేస్తామని కేంద్రంపై ఒత్తిడి తీసుకొని వస్తామని నాయకులు అన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**– జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందచేసిన ఎబివిపి నాయకులు**

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 04 (ప్రజా జ్యోతి):** మఖ్తల్ మాగనూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గగ్వార్ కు ప్రజావాణి లో వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏబీవీపీ నాయకులు అందజేశారు. అనంతరం ఎబివిపి రాష్ట్ర నాయకులు ఎస్.వినయ్ కుమార్ కలెక్టర్ సమస్యల గురించి వివరించారు. మఖ్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 500 మందికి పైగా విద్యార్థులు ఉన్నత విద్యా కోసం గ్రామాల నుండి వస్తున్న విద్యార్థులకు శిథిలావస్థకు చెందిన పాత భవనంలోనే పాఠాలను వింటున్నారు.



పైన స్లాబ్ ఎప్పుడు కూలి తలపై పడుతుందో అనే భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. కనీసం కూర్చోడానికి బెంచీలు కూడా లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. 300 మంది బాలికలకు 3 మూత్రశాలలే ఉండడంతో బహిరంగ కూడా వెళ్ళలేక సమస్యలతో సతమతమవుతున్నారు. బాలురకు అయితే అసలు మరుగుదొడ్లే లేక బహిరంగ ప్రదేశాల వెళ్ళలేక తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆర్వోప్లాంట్ పాడయిపోయినందున తాగడానికి మంచినీరు లేవు. విద్యార్థులకు తగినన్ని శౌచలయలు , పెచ్చులు ఊడుతున్న స్లాబ్ లు, తరగతి గదులో బీటలు పారిన గోడలు , ఉర్దూ మీడియం మరియు ఒకేషనల్ తరగతి గదులో సరిపడ బెంచీలు లేవు వర్షా కాలంలో కళాశాల మైదానంలో నీరు నిలుస్తున్న సందర్భాలలో కీటకాలు, విష సర్పాలు వస్తుంటాయి.ప్రహరీ గోడలు లేక పందులు స్వైర విహారం చేస్తున్నాయి. అసాంఘిక కార్యక్రమాలు కూడా నిలువగా మారిందని అత్యంత దారుణంగా ఉన్న పరిస్థితుల,విద్యార్థులు సమస్యలతో సవాసాలు గురించి అడిషనల్ కలెక్టర్ సంచిత్ గగ్వార్ కు వివరించారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎబివిపి నాయకులు కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నాయకులు జిల్లా కన్వీనర్ ,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూగా బాధ్యతలు చేపట్టిన ఎన్ కీమ్య నాయక్




**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** అదనపు కలెక్టర్ రెవెన్యూ విధులు నిర్వహిస్తున్న జి. వెంకటేశ్వర్లు ఫ్యూచర్ సిటీ కి బదిలీ అయినందున వారి స్థానంలో కొత్తగా వచ్చిన ఎన్.కీమ్య నాయక్ సోమవారం వనపర్తి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టారు. కొత్తగా వచ్చిన అదనపు కలెక్టర్ కు పరిపాలన అధికారి భాను ప్రకాష్ పుష్ప గుచ్చం తో స్వాగతం పలికారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన నాయకులు



**దేవరకద్ర ఆగస్టు 4 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారము గ్రామానికి చెందిన లింగం బంతి జ్యోతి దాసరి బాలమణి అనే లబ్ధిదారులకు సంబంధించి స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. నిర్మాణం పనులు కూడా త్వరగా పూర్తి అయ్యేందుకు లబ్ధిదారులు కృషి చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ నరసింహారెడ్డి, కొండ అంజన్ కుమార్ రెడ్డి, ఆది హనుమంత్ రెడ్డి కమ్మరి బాలస్వామి రాఘవేందర్ కొండల్ రాంపండు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోలీస్ ప్రజా వాణికి 21 పిర్యాదులు



**గద్వాల ఆగస్టు04(ప్రజా జ్యోతి ప్రతినిధి):** బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పట్ల వెంటనే స్పందించి చట్టప్రకారం చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 21 మంది బాధితుల ఫిర్యాదులను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూ వివాదాలకు సంబందించిన పిర్యాదులు, కొడుకులు తల్లిదండ్రులు లను చూడక పోవడం, భార్య భర్తల మధ్య వేధింపుల పిర్యాదులు, గొడవలు, లైంగిక వేధింపులకు సంబంధించిన పిర్యాదులను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత ఎస్సై లను, సీ.ఐ లను జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్పి వై.మోగిలయ్య, అలంపూర్, గద్వాల్ సీఐ లు రవి బాబు,టాటా బాబు, పాల్గొన్నారు.

## గ్రామీణవికాసం బీజేపీతోనే సాధ్యం



తొర్రూరు, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి) : భారతీయ జనతాపార్టీ (బీజేపీ) ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మహా సంపర్క అభియాన్ 'కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు, స్టిక్కర్స్ తొర్రూరు పట్టణంలో స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించడం జరిగింది.బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఓ టిఆర్ఎస్ దొందు దొందే అని, అవినీతికి కంచుకోట కాంగ్రెస్ అయితే అవినీతిపై కట్టినకోట టిఆర్ఎస్ అని తెలిపారు.కాంగ్రెస్ ది నేతల కుటుంబాల పాలన అయితే,బీఆర్ఎస్ కల్వకుంట్ల కుటుంబ పాలన, కాంగ్రెస్ పాలన ఢిల్లీ పాలన అయితే కెసిఆర్ దేమో ఫామ్ హౌస్ పాలన అని,గ్రామీణ వికాసం బీజేపీ తోనే సాధ్యం అని తెలిపారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా రాజ్యాంగ స్ఫూర్తిని కాల రాసిన కాంగ్రెస్, ఇందిరమ్మ ఇల్లు, నిరుద్యోగ భృతి , జాబ్ నోటిఫికేషన్, మహిళలకు 2500/రైతు భరోసా, పింఛన్లు నాలుగు వేలకు పెంపు వంటి కాంగ్రెస్ హామీలు డొంగ హామీలు అయ్యాయని ,బీసి లకు 42శాతం రిజర్వేషన్ ల పేరుతో ముస్లింలకు 12శాతం పెంచుతూ కేంద్రం పై నెపం వేయడం సిగ్గు చేటు అని తెలిపారు.బీజేపీ శ్రేణులు క్షేత్ర స్థాయిలో ఇంటింటికీ తిరిగి ఈ మహా సంపర్క అభియాన్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ మోసాలను ఎండ గడుతూ ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పూసాల శ్రీమాన్, కొలుపుల శంకర్, పల్లెకుమార్, అలిసేరి రవి బాబు, నడిగడ్డ సందీప్, పప్పుశెట్టి సంతోష్, శివ, నూకల నవీన్,సిహెచ్.విజయ్ కుమార్, గద్దల శేఖర్, జలగం రవి, శీలం శ్రీనాథ్,బొమ్మ రాతి రాజ్ కుమార్, శ్రీనివాస చారి, శ్రీనివాస్, తూర్పాటి సాయి ముఖేష్, అల్లం బబ్లు, సతీష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రాజెక్టు అధికారికి వినతి పత్రం

- ఆదివాసుల విద్యా చైతన్యమే లక్ష్యం
- జీసీపీ రాష్ట్ర కన్వీనర్ సోంది వీరయ్య



వెంకటాపురం, ఆగస్టు 04 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆదిమ తెగలను విద్య రంగంలో చైతన్యం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ సోంది వీరయ్య అన్నారు.భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని సోమవారం ఏటూరునాగారం ఐటీడీఏ ఏ.పి.ఓ వసంతరావుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సొంది వీరయ్య మాట్లా డుతూ.. ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ బిడ్డలు విద్యారంగంలో రాణించేందుకు లా కళాశాల ఎంతో మేలు చేస్తుం దని, అందుకే ఆదిమ తెగల కోసం భద్రాచలం కేంద్రంగా న్యాయ కళా శాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఆదివాసుల విద్య చైతన్యమే లక్ష్యంగా గోండ్వానా సంక్షేమ పరిషత్ పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జీసీపీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మరణించిన కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సీఐటీయూ నాయకులు



వెంకటాపురం, ఆగస్టు 04 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపురంలోని బిసి ముర్రిగూడెం గ్రామపంచాయతీ కార్మికుడు మడకం విజయ్ ఆగస్టు 1న విద్యుత్ షాక్‌తో దుర్మరణం చెందడం జరిగింది.మృతి చెందిన విజయ్ కుటుంబాన్ని సోమవారం సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుడు మడకం విజయ్ కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని,వాళ్లకు ఇందిరమ్మ ఇల్లుతో పాటు అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికులు చనిపోతే ప్రభుత్వ అధికారులు కనీసం వారి కుటుంబాలను పరామర్శించకపోవడం దారుణమైన చర్య అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు ప్రమాదాలకు గురై పిట్టల్లా రాలిపోతున్న ప్రభుత్వం వారి కోసం ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టడం లేదని అన్నారు.వారి కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గత సంవత్సరం ములుగు జిల్లా కేంద్రానికి చెందిన బలుగూరు సారయ్య అనే గ్రామపంచాయతీ కార్మికుడు విధుల్లో ఉండగా లారీ యాక్సిడెంట్లో చనిపోతే ఆ కుటుంబానికి ఇంతవరకు ఏ ఒక్క సహాయం కూడా ప్రభుత్వం చేయలేదని ఆవేదన వ్యక్తం ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల రక్షణ కోసం తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు ఎనమల్ల రంజిత్ కుమార్, తాటి శ్రీనివాస్, రాగం సంతోష్,గుండమల్ల మధుబాబు, శాంతమూర్తి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగకు ప్రత్యేక ఏర్పాట్లు

మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్



తొర్రూరు, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి) : తొర్రూర్ డివిజన్ కేంద్రంలో బుధవారం జరగనున్న ముత్యాలమ్మబోనాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ అన్నారు సోమవారం అంబేద్కర్ నగర్లోని ముత్యాలమ్మ టెంపుల్ దగ్గర సి ఐ గణేష్ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పానుగోటి సోమేశ్వరరావు తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బోనాల పండగ ధార్మిక ఉత్సవాలకు మహిళాశక్తి మాతృ శక్తికి అంకితమైన ఈ బోనాల ఉత్సవం నగరానికి ఆధ్యాత్మిక వెలుగు నింపుతుందని అని అన్నారు. తొర్రూర్ భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులకు ఎటు వంటి ఆటంకాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు. త్రాగునీరు, విద్యుత్ దీపాల అలంకరణ ఏర్పాట్లలో ఇప్పటికే మున్సి పల్ సిబ్బంది నిమగ్నమయ్యారని అని అన్నారు. కావున భక్తులు తీసుకు వచ్చే బోనాలు అమ్మవారికి సమర్పించి ఆనందంగా పండగను జరుపుకోవా లని కోరారు. తొర్రూరు సీఐ గణేష్ మాట్లాడుతూ బుధవారం జరిగే బోనాల పండుగ తొర్రూరు పట్టణ ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఇది కేవలం భక్తి భావన మాత్రమే కాదని ఒక కుటుంబ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే సందర్భం అని అన్నారు. పోతరాజుల ఆటలు డప్పుల పులుల మతపరమైన ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తాయని కావున తొర్రూరు పట్టణ ప్రజలు టెంపుల్‌కి వెళ్లేదారిలో ట్రాఫిక్ ఆంక్షలు విధించడం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరు సహకరించాలని టెంపుల్ మొత్తం సీసీ కెమెరా సర్వే లైన్సులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ ఏఈ రంజిత్, మున్సిపల్ మాజీ చైర్మన్ రామచంద్రయ్య, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ మచ్చ సురేష్, కాంగ్రెస్ నాయకులు డొంగరి శంకర్, బిజ్జాల అనిల్, మనోహర్, కుశాల్, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల కరపత్రాలు ఆవిష్కరణ

ఇందు జ్ఞాన వేదిక ప్రబోధా సేవ సమితి ఎల్లతుర్తి శాఖ ఆధ్వర్యంలో ఎల్లతుర్తి మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి



ఎల్లతుర్తి ఆగస్టు 4 (ప్రజాజ్యోతి) : ఎల్లతుర్తి మండలం వల్బాపూర్ గ్రామం శ్రీ పశుపతినాథ్ దేవాలయంలో ఇందు జ్ఞాన వేదిక ప్రబోధా సేవా సమితి ఎల్లతుర్తి శాఖ తరఫున శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు విశ్వావసు నామ సంవత్సరం శ్రావణమాసం తేదీ 16-08-2025 శనివారం నుండి తేదీ 17-8-2025 ఆదివారం వరకు నిర్వహిస్తున్నామని ఎల్లతుర్తి శాఖ అధ్యక్షులు ఆలయ అర్చకులు శ్రీ సదా నిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి కరపత్రములను ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావనఋషి చేతుల మీదుగా ఆవిష్కరించి సభ్యులకు, గ్రామ ప్రజలకు, భక్తులకు, కరపత్రాలు అందజేశామని దేవదేవుడైన జగద్గురువు శ్రీకృష్ణ పరమాత్మ జన్మాష్టమి వేడుకలు ఊరు ఎరిగింపు పల్లకి సేవ కార్యక్రమాలు పూర్వకాలంలో 11 రోజులు వేడుకలుగా ఉండేవని కాలక్రమమైన తగ్గిపోయాయని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు మళ్లీ పూర్వ వైభవం తెలియజేసి జన్మాష్టమి వేడుకలను 11 రోజులు చేసే విధంగా దైవ విధానాన్ని తెలియజేశారని, ఆధ్యాత్మిక గ్రంథాలు త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ 101 గ్రంథాలు రచించి అందించారని ఎంతో విలువైన దైవ జ్ఞానము ఆ గ్రంథాల్లో ఉంది అనే విషయం ప్రజలందరూ గమనించాలని ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో దైవభావంతో నిర్వహించడం జరుగుతుందని భక్తులందరూ స్వామివారి సేవా, పూజ కార్యక్రమంలో పాల్గొని దైవ జ్ఞాన అనుగ్రహాన్ని పొందవలసిందిగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి, ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావన ఋషి, సభ్యులు పోల్నేని రామారావు, పోలేని బాబురావు, కోడం రమేష్, దత్తు, విజయశ్రీ, జ్యోతి, సౌమ్య, స్వరూప, శ్యామల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సాగునీరు అందించక ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం





ఎస్ఆర్ఎస్పి కాలువలకు నీటిని ఇవ్వాలని కోరుతూ బిఆర్ఎస్ నాయకులు కాలువల సందర్శన

- రాయపర్తి మండల బిఆర్ఎస్ నాయకులు
- ఎస్సారెస్పీ కాలువలను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు
- వారం రోజుల్లో కాలువల్లోకి నీళ్లు వదలక పోతే రైతులతో కలిసి భారీ ఎత్తున ధర్నా చేపడతాం

రాయపర్తి ఆగస్టు 4 ప్రజాజ్యోతి : రైతులకు సాగునీరు అందించక కాలువల్లోకి నీళ్లు వదలక కాంగ్రెస్ ప్రభుత్వం తాత్సారం చేస్తున్నదని వారం రోజుల్లో ఎస్సారెస్పీ కాలువలోకి నీటిని వదలక పోతే రైతులతో కలిసి భారీ ఎత్తున ధర్నా చేస్తాం అని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం వరంగల్ జిల్లా రాయపర్తి గ్రామ శివారులో ఎస్ ఆర్ ఎస్ పి కాలువ లో నీరు లేక ఎండిపోవడంతో కాలువను పరిశీలించి కాలువలోకి నీళ్లను వారం రోజుల్లో నీళ్లు వదలకపోతే రైతులతో కలిసి భారీ ఎత్తున ధర్నా చేస్తాం అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన రాయపర్తి బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు. కాలువలోకి సాగునీరు ఎప్పుడు ఇస్తారో చెప్పాలి అని నిలదీశారు. తెలంగాణ వచ్చిందే నీళ్ల కోసం, అలాంటిది అదే నీళ్ల కోసం రైతులు అరిగోసలు పడుతున్నారు. కెసిఆర్ పాలనలో రైతుల కుటుంబాల్లో సంతోషాన్ని నింపితే ఈ కాంగ్రెస్ పాలన వారి కుటుంబాల్లో కడుపు మంట నింపుతుంది అన్నారు. కనీసం రైతులకు, సాగునీరు, కరెంటు ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. పంటలకు కనీసం ఎరువులు కూడా అందియ్యలేని స్థితిలో ప్రభుత్వం ఉంది అన్నారు. ఇకనైనా ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి రైతులకు సాగునీరు వెంటనే ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. కావాలనే ఈ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో రైతులను ఆగం చేస్తున్నారు అన్నారు. రైతులు నాట్లు వేసి పొలాలు ఎండిపోతుంటే కాలువలోకి నీళ్లు ఎందుకు రావటం లేదు అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, మండల పార్టీ నాయకులు గజావెల్లి ప్రసాద్, పోగులకొండ వేణు, ఉబ్బని సింహాద్రి, చిలువేరు సాయి గౌడ్, పెద్దగాని జీవన్, చందు లక్ష్మన్, ఎండీ యకూబ్, గారే నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## అంటు వ్యాధులు నియంత్రణలో రానున్న రెండు నెలలు అత్యంత కీలకం

- వైద్య ఆరోగ్య శాఖ పకడ్బందీ చర్యలు తీసుకోవాలి - తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వరరెడ్డి







భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 4 (ప్రజాజ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో సీజనల్ వ్యాధుల నియంత్రణపై తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖలో క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్త నుండి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వ్యాధిసోకిన వ్యక్తులకు వెంటనే వైద్య సేవలు అందించడమే కాక, ఫాలోఅప్ చేయడం కూడా అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 200 మెడికల్ క్యాంపులు నిర్వహించామని, జ్వరం ప్రబలిన ప్రాంతాల్లో ఇంటింటి జ్వర సర్వేలు నిర్వహించి పకడ్బందీగా నియంత్రణ చర్యలు చేపట్టామని తెలిపారు. మహదేవపూర్, కాటారం ఆసుపత్రులను పరిశీలించానని, పారిశుధ్యం మెరుగ్గా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండి వైద్య సేవల్లో జిల్లాను నిలపాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను అభినందించిన రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర రెడ్డి మీ జిల్లాకు యంగ్ అండ్ డైనమిక్ కలెక్టర్ ఉన్నారని, తాను విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఎప్పుడు చూసిన క్షేత్రస్థాయిలో పర్యటిస్తుంటారని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అంటు వ్యాధులు నియంత్రణకు తీసుకున్న ముందస్తు చర్యలు వివరించారు. వైద్య సేవలకు వచ్చే ప్రజలకు సమయానికి వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ముందస్తుగా వైద్య క్యాంపులు నిర్వహించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని వివరించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ఉప సంచాలకులు నాగరాజు, ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమాదేవి, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం

- బుధవారం జరిగే మండల బంద్ కు ప్రజల సహకరించాలి - వెంకటాపురం ప్రధాన మార్గంలో సిపిఎం శ్రేణుల రాస్తారోకో





వెంకటాపురం ఆగస్టు 04 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ధ్వంసం అయిన రోడ్డు సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసు కువెళ్తామని సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి కొప్పుల రఘుపతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన రాస్తారోకో కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ...ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండ లంలో గత రెండు సంవత్సరాలుగా ఇసుక లారీల వల్ల రోడ్లు పూర్తిస్థాయి లో ధ్వంసం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే వంద కోట్ల నిధులు మంజూరు చేసి రోడ్డు నిర్మాణాన్ని ఉన్నత స్థాయి అధికారులు పర్యవేక్షణలో నాణ్యతతో నిర్మించాలని డిమాండ్ చేశారు. రాళ్లవాగు బ్రిడ్జితో పాటు, కుక్కతోగు బ్రిడ్జి కూడా కూలడానికి సిద్ధంగా ఉందని,పై రెండు బ్రిడ్జిల స్థానంలో వెంటనే కొత్త బ్రిడ్జిలను నిర్మించాలని అన్నారు.రోడ్లకు నిధులు వచ్చేంతవరకు సిపిఎం పార్టీ ఆందోళన పోరాటాలను కొనసాగి స్తుందని పేర్కొన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ రోడ్ల విధ్వంసానికి కారణమని విమర్శించారు. ఇసుక ద్వారా వచ్చే ఆదాయం మీద ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని, ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు.అనంతరం మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ.. ఈనెల 6న జరిగే మండల బంద్‌ను జయప్రదం చేయాలని మండల కేంద్రం, రామచంద్రాపురం, ఆలుబాక, ఎదిరలో పార్టీ శ్రేణులు రాస్తారోకో కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ తమ ఆదాయం కోసం ఇసుక ర్యాంప్ లకు అనుమతులు ఇచ్చి,ప్రజలకు రవాణ సౌకర్యం లేకుండా చేసిందని ఆరోపించారు. ఇప్పుడున్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్న ప్రజా సమస్యలను పక్కనపెట్టి ఆదా యమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. రోడ్డు సమస్యను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లేందుకు దశలవారిగా పోరాటం చేస్తామని, ఇకనైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని ప్రజా సమస్యపై స్పందించాలని డిమాండ్ చేశారు. మండలంలో యాకన్న గూడెం వరకు బస్సు సౌకర్యం కల్పించడంలో ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. 40 గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సమస్యపై ఈనెల 6న జరిగే మండల బంద్కు అన్ని రాజకీయ పార్టీలు, గిరిజన, దళిత, బీసీ సంఘాలు, వ్యాపారస్తులు ఉద్యోగులు, విద్యార్థులు ప్రజలు సంపూర్ణ బంద్ కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం పార్టీ శ్రేణులు ప్రధాన రహదారిపై బైఠాయించి బైఠాయించి రోడ్డుకు ఇరువైపులా వచ్చి పోయే వాహనాలు భారీగా నిలిచిపోవడంతో ప్రయాణికులు,పాదచారులు ఇబ్బంది పడ్డారు.విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై కొప్పుల తిరుపతిరావు ధర్నా జరిగే ప్రదేశానికి వెళ్లి నాయకులతో మాట్లాడి ధర్నాను విరమింప చేశారు.సోమవారం జరిగిన మండల వ్యాప్త ఆందోళన కార్యక్రమాలలో జిల్లా నాయకులు కుమ్మరి శ్రీను,వంక రాములు,మండల నాయకులు పి శ్రీను,పి రాంబాబు,కే వెంకటేశ్వర్లు,ఈ శీను,ఎస్ రంగయ్య,పి కృష్ణవేణి నాగేశ్వరరావు,చిట్టెం ఆదినారాయణ,కే మాణిక్యం,జె ప్రసాదు,ఎస్ దేవి, నిర్మల, బి సాంబి,ముత్తేసు రమణయ్య,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా శంభునిపేట హిందూ స్మశాన వాటిక

- కమిషనర్ గారు...జర కనీస వసతులు కల్పించండి
- హనుమాన్ సేవా సమితి బాధ్యులు



వరంగల్ సిటీ, ఆగస్టు 04 (ప్రజాజ్యోతి) : గ్రేటర్ వరంగల్ 37వ డివిజన్ పరిధి దూపకుంట రోడ్‌లోని శంభునిపేట హిందూ స్మశాన వాటికలో కనీస వసతులు కల్పించి అభివృద్ధి చేయాలని కోరుతూ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయి కి హనుమాన్ సేవా సమితి వినతి పత్రం అందజేశారు. సోమవారం వరంగల్ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో హను మాన్ సేవ సమితి సభ్యులు కమిషనర్ ను కలిసి వినతిపత్రం అందించి మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ 37 మరియు 41 డివిజన్ ల పరిధి ప్రజలకు గల శంభునిపేట హిందూ స్మశాన వాటిక సరైన నిర్వహణ లేక అధ్వాన్నంగా ఉందన్నారు. స్మశాన వాటికకు చుట్టూ ప్రహరీ లేనందున పందులు స్వైర విహారం చేస్తున్నాయని, బర్నింగ్ షెడ్ లేకపోవడం, బట్టలు మార్చుకునే గది, బాత్‌రూమ్స్ వంటి కనీస వసతులు లేక అంత్యక్రియల సమయంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా శంభునిపేట హిందూ స్మశాన వాటికలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించి, ప్రజలు గౌరవ ప్రదంగా అంత్యక్రియలు నిర్వహించుకునేలా వసతులు కల్పించాలని కోరారు. కమిషనర్ ను కలిసి వినతి పత్రం సమర్పించిన వారిలో హిందూ సేవా సమితి సభ్యులు కందగట్ల శ్రీరామ్, సింధం మహేష్, దేవులపల్లి శ్రీనాథ్, జన్ను ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ నమూనా ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం





స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 04 (ప్రజాజ్యోతి) : స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల నమూనా ఇంటిని మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా నమూనా ఇంటిని పరిశీలించిన ఎమ్మెల్యే ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం జరగకుండా లబ్ధిదారులను ప్రోత్సహించాలని, అలాగే ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లింపులు జరిగే విధంగా చూసుకోవాలని గృహ నిర్మాణ శాఖ అధికారులకు సూచించారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సింధూర హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ మార్కెట్ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో వెంకన్న, తహసీల్దార్, ఎంపీడీవో, హౌసింగ్ డీఈ, ఏఈలు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే సంపూర్ణ తా అభియాన్‌లో రాష్ట్ర స్థాయిలో అవార్డు సాధించాం


- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 4 (ప్రజాజ్యోతి) : సమిష్టి కృషితోనే సంపూర్ణ తా అభియాన్‌లో రాష్ట్రస్థాయిలో అవార్డు సాధించామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో సంపూర్ణత అవార్డు సాధించిన సందర్భంగా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది కలెక్టర్‌కు శాలువా, మెమెంటోతో సన్మా నించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్ ఎంపిక చేసిన మహా ముత్తారం, పలిమెల మండలాలను యాస్పిరేషన్ బ్లాకులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆయా మండలాల్లో విద్యా, వైద్యం, వ్యవసాయం, పోషణ రంగాలలో గణనీయమైన పురోగతి సాధనతో మన జిల్లాకు అవార్డు లభించిందని తెలిపారు. ఇది మన జిల్లాకు లభించిన గొప్ప గౌరవమని, ఇదే స్ఫూర్తితో సేవల్లో ప్రజల మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి



రాయపర్తి ఆగస్టు 4 (ప్రజాజ్యోతి) : నిరుపేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం రాయపర్తి మండలం రాయపర్తి గ్రామం లో సోమవారం దీరమ్మ ఇళ్లకు ముగ్గులను పోసి ఇందిరమ్మ సంబరాలు ఈ సందర్భంగా ఇంతతో పాటు కాంగ్రెస్ నేత ఆకుల సురేందర్రావు తో కల్సి తాను ఇందిరమ్మ ఇల్లు కు ముగ్గు పోయించి వారికి శుభాకాంక్షలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మచ్చ నీలయ్య,సోషల్ మీడియా కోఆర్డినేటర్ బచ్చలి రాజు,గోరే ఉప్పలయ్య, గౌరీ ఎల్లయ్య, ఎర్ర ఐలయ్య, దాసుబాబు, సోమయ్య జంపయ్య, కుమార్ లు పాల్గొనడం జరిగింది.

## పర్యాటక శాఖలో విధులు నిర్వహిస్తూ ఎన్ ఎం ఆర్ ఉద్యోగి గుండెపోటుతో మృతి

### శ్రీను కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

నాగార్జున సాగర్ ఆగస్టు 4(ప్రజా జ్యోతి): తెలంగాణ పర్యాటక శాఖ బోటింగ్ సెక్షన్ లో,జనరల్ హెల్పర్ గా విధులు నిర్వహిస్తూ ఉండగా,ఎన్,ఎం,ఆర్,ఉద్యోగి పెరిక శ్రీను గుండెపోటుతో మృతి,చెందారు,ఆదివారం నాగార్జునసాగర్ తెలంగాణ టూరిజం లాంచి లో జనరల్ హెల్పర్ గా విధులు నిర్వహిస్తున్న ఎన్.ఎం.ఆర్ ఉద్యోగి శ్రీను (44) విధి నిర్వహణలో ఉండగా ఆయనకు సాయంత్రం ఐదు గంటల సమయంలో హఠాత్తుగా ఎడమ భాగంలో



నొప్పి సంభవించింది,తన తోటి సిబ్బందికి తెలియపరిచారు,వెంటనే సిబ్బంది స్థానిక హాస్పిటల్ కి తరలించారు,వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి హార్ట్ ఎటాక్,గా గుర్తించారు,అక్కడికక్కడే హార్ట్ ఎటాక్ సంభవించడంతో మరణించారని వైద్యులు, వెల్లడించారు, ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సాగర్ టూరిజం లాంచి లో పదమూడు వేల,చాలీచాలని జీతంతో కుటుంబాన్ని పోషించేవారు,ఆయన హఠాత్తుగా మరణించడంతో వారి కుటుంబం శోక చంద్రంలో మునిగింది, ఇప్పటికే ఎన్ఎంఆర్ గా విధులు నిర్వహిస్తూ అనేక ఆర్థిక ఇబ్బందులతో,కుటుంబాన్ని పోషించేవారు,వారి ఆర్థిక ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు, విధి నిర్వహణలో ఉండగా శ్రీను మృతి చెందడంతో పర్యాటక శాఖ ఉన్నత అధికారులు,వారి కుటుంబానికి భరోసా కల్పించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో తోటి ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంక్ ఎదుట ధర్నా నిర్వహించిన అఖిలభక్ష నాయకులు

### హాలియా వద్దు సాగర్ ముద్దు అంటూ ప్రజా పార్టీల నాయకులు ఆందోళన

నాగార్జునసాగర్ ఆగస్టు 4 (ప్రజా జ్యోతి): నాగార్జునసాగర్ కెనరా బ్యాంక్ ఎదుట అఖిలపక్ష ప్రజా పార్టీల నాయకులు ధర్నా నిర్వహించారు,సోమవారం నాగార్జునసాగర్ హిల్ కాలనీ కెనరా బ్యాంకు హాలియా కు తరలించ వద్దంటూ నాగార్జునసాగర్ అన్ని ప్రజా పార్టీల నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు,ఈ





సందర్భంగా హాలియా వద్దు సాగర్ ముద్దు అంటూ ప్రగాఢాలు పలికారు,ఈ ధర్నాతో కెనరా బ్యాంకు సేవలు రెండు గంటలపాటు నిలిచిపోయాయి,ఈ విషయం తెలుసుకున్న స్థానిక విజయపురి టౌన్ ఎస్ఐ ముత్తయ్య,ఘటన స్థలానికి చేరుకున్నారు, అఖిలపక్ష ధర్నాని విరమించాలని ఆయన అన్నారు,అనంతరం ధర్నా విరమించి ప్రజా పార్టీల నాయకులు మాట్లాడుతూ సాగర్ లో కెనరా బ్యాంక్ 45 ఏళ్ల చరిత్ర కలిగిన బ్యాంకు,ఈ బ్యాంకు ద్వారా పట్టణ ప్రజలకు రైతులకు,గ్రామీణ ప్రజలకు,పెన్షనర్లకు,అనేక సేవలందించారు,ఈ బ్యాంకు ను హాలియాకు తరలించడం ద్వారా సాగర్ ప్రజలకు15 వేల ఖాతాలు,2300 బంగారు రుణ ఖాతాలు,ఫిక్స్ డిపాజిట్,పెంచనర్లకు, అనేక ఇబ్బందులు,ఇబ్బందులు,కలిగే అవకాశం ఉంది కాబట్టి నాగార్జునసాగర్ ప్రజలకు ఈ కెనరా బ్యాంకు అందుబాటులో ఉంచేలా బ్యాంకు ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజా పార్టీల నాయకులు,సంఘాల నాయకులు కోరుకుంటున్నామన్నారు,ఈ కార్యక్రమంలో సాగర్ అన్ని పార్టీల నాయకులు,బ్యాంకు ఖాతాదారులు,తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

### గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినికి అభినందనలు

కోదాడ టౌన్, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని రిశ్విని ఖమ్మంలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీలు అండర్ 12 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది. కాగా ఈరోజు పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థినిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో పథకాలు సాధించి చదువుతోపాటు క్రీడల్లోను రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ గోవర్ధన్, ఉపాధ్యాయులు కన్నయ్య, రాయుడు, నాంచారయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# నల్గొండ ను విద్యా హబ్ గా తీర్చిదిద్దుతాము

### విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, విద్యార్థులు చదువుపైనే దృష్టి సారించాలి: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ ఆగస్టు 04(ప్రజాజ్యోతి ప్రతినిధి): నల్గొండ జిల్లాను విద్యా హబ్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అన్ని వర్గాల విద్యార్థులకు ఉత్తమమైన చదువులను అందించాలన్న లక్ష్యంతో నల్గొండ జిల్లా కేంద్రంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల రాష్ట్రంలోనే మొదటిది కావాలన్నారు. 9 నెలల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. సోమవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని గంధం వారి గూడెంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు మంత్రి భూమి పూజ నిర్వహించారు. నల్గొండ జిల్లాలోని విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి చేపట్టిన బృహత్తర పాఠశాల యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల అని, రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం 20, 000 కోట్ల రూపాయలతో ఇలాంటి పాఠశాలలను డిజైన్ చేసి నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోనే నల్గొండ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల మొదటిదని, ఇది రికార్డు కావాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ తో పోటీపడి ఈ పాఠశాల నిర్మాణాన్ని అంతకన్నా బాగా తీర్చిదిద్దాలని చెప్పారు. రెసిడెన్షియల్ పాఠశాల పక్కనే మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ ఉన్నాయని, నల్గొండ లో అన్ని హంగులతో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉందని, నల్గొండ జిల్లాను విద్యా హబ్ గా మార్చడానికి కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఇటీవలే ఎం ఫార్మసీ ,ఎల్ఎల్ బి కోర్సులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా సంస్థలను ఏర్పాటు చేసి ఎడ్యుకేషన్ హాబ్ గా తీర్చిదిద్దుతామన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, విద్యార్థులు చదువుపైనే దృష్టి సారించాలని, మధ్యలో బడి మానివేయవద్దని అన్నారు. రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో విద్యనభ్యసిస్తున్నారని, వారందరినీ ఇలాంటి ఉత్తమమైన పాఠశాలల్లో చదివించి వారికి ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని, విద్య, ఉపాధిలో తెలంగాణ ను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలోనిలిపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంతున్నదని తెలిపారు. ప్రస్తుతం నల్గొండలో బాలికలకు ఉద్దేశించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు కాగా, బాలురకు కూడా ఇలాంటి పాఠశాల నిర్మాణానికి చర్యలుతీసుకుంటామన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో కూడా త్వరలోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను 25 ఎకరాలలో నిర్మించనున్నామని, ఈ పాఠశాలలో మంచి ఫ్యాకల్టీ తో పాటు, అన్ని వెసులుబాట్లు ఉంటాయని, పాఠశాల భవనాలు నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసేందుకు అడ్వాన్స్ గా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గానికి సంబంధించిన యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలకు మంచి స్థలాన్ని గుర్తించడం జరిగిందని, త్వరలోనే అక్కడ శంకుస్థాపన పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ప్రొఫెషనల్ గా తయారవ్వడానికి అవకాశం ఉంటుందని, ఈ పాఠసాల విద్యార్థుల జీవితాల్లో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. టి జి ఈ డబ్ల్యు ఎం ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్, నల్గొండ లో నిర్మిస్తున్న యుంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్ నారాయణ అమిత్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, విద్యాశాఖ అధికారి బిక్షపతి, టి జి ఈ డబ్ల్యు ఐ డి సి డి ఈ శైలజ, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







# వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నియోజకవర్గ ప్రజల అందరిది

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### ఫోన్ ద్వారా మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి

నల్గొండ ఆగస్టు 04(ప్రజాజ్యోతి ప్రతినిధి): 5 బెడ్ రూములు, వీడియో కాన్ఫరెన్స్ హాల్, స్టాఫ్ క్వార్టర్స్, సెక్యూరిటీ గదులతో అత్యంత అదనాతన సౌకర్యాలతో నల్గొండ పట్టణం నడిబొడ్డున నిర్మించిన నల్గొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, మినిస్టర్ బంగ్లా కు "ఇందిరా భవన్" అని పేరు పెడుతున్నట్లు రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లో 13 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సోమవారం అయన ప్రారంభించారు. పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండే విధంగా క్లాక్ టవర్ సెంటర్లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నిర్మించామని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎమ్మెల్యే ఒక్కడిదే కాదని అందరిదని, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు నల్గొండకు వచ్చినప్పుడు వసతి ఉండే విధంగా క్యాంపు కార్యాలయాన్ని నిర్మించామని తెలిపారు. అందుకే ఈ కార్యాలయానికి "ఇందిర భవన్" అని నామకరణం చేసినట్లు వెల్లడించారు. నల్గొండ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా నడుస్తున్నాయని, అంతేకాక ఆయా నియోజకవర్గాలలో కొత్త పనులు మంజూరయ్యాయని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలో తహసిల్దార్, ఎంపీడీవో ,పోలీస్ స్టేషన్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలకు 20 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ మంత్రి క్యాంప్ కార్యాలయంలో మొదటి ఫైల్ పై సంతకం పెట్టారు. అలాగే నకిరేకల్ వంద పడకల ఆసుపత్రిని నవంబర్లో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఇరిగేషన్ శాఖ ద్వారా బ్రాహ్మణ వెల్లెములకు నీటిని నింపినట్లే నార్కెట్పల్లి పెద్ద చెరువును కూడా నీటితో నింపి పూర్వ వైభవం తీసుకువచ్చి, కట్టను పటిష్టపరచడమే కాక, పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు 15 రోజుల్లో టెండర్లు పిలిచి పనులు చేపట్టనున్నామన్నారు. కోటి 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న బ్రాహ్మణవెల్లెముల గ్రామపంచాయతీ భవనం దక్షిణ భారతదేశంలోనే ఆదర్శంగా ఉండేలా కట్టనున్నామని వెల్లడించారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో చింతపల్లి, నందిపాడు 2 బ్రిడ్జిలను హామ్ విధానంలో చేపట్టనున్నామని, పది రోజుల్లో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్రధాన రహదారి నుండి వై టి పి ఎస్ కు వెళ్లే రహదారి నిర్మాణానికి 260 కోట్ల రూపాయలతో టెండర్లు పూర్తి అయ్యాయని, భూసేకరణకు సంబంధించి 31 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేసినట్లు మంత్రి వెల్లడించారు. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్ వరకు డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ రోడ్డు ను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని, కింది భాగంలో సర్వీస్ రోడ్, మధ్యలో ఎన్హెచ్-65 మార్గం అనుసంధానమవుతుందని, దానిపైన మెట్రో రైలు మార్గం ఉ ంటుందన్నారు. ఈ విషయంపై ఈనెల 5న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఎలివేటెడ్ కారిడార్ కి సంబంధించి ప్రతిపాదనలతో పాటు, ఎన్ హెచ్ 65 ను 8 లైన్లలో విస్తరించడానికి డీపీఆర్ కూడా సిద్ధం చేశామన్నారు. విజయవాడ - హైదరాబాద్ మధ్య గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే ని కూడా నల్గొండ మధ్యలో పోయే విధంగా మంత్రి నితిన్ గడ్కరీతో చర్చిస్తామన్నారు. నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో నెలకు 750 ప్రసవాలు అవుతున్నాయని, ఉ స్మానియా తర్వాత ఇదే అతి పెద్ద ఆసుపత్రి అని అన్నారు. తిప్పర్తి, కనగల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను 30 పడకల ఆసుపత్రులుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. నల్గొండలో 200 కోట్ల రూపాయలతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, డిండి ఎత్తిపోతల పథకానికి టెండర్ ప్రక్రియ పూర్తయిందని, వచ్చే క్యాబినెట్లో ఏ ఎంఆర్ పి లైనింగ్ పనులకు జీవో వచ్చే విధంగా చూస్తామని, సంవత్సర కాలంలో లైనింగ్ పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. 1000 కోట్ల రూపాయల వ్యయంతో త్వరలోనే గంధ మల్ల పనులు చేపట్టనున్నమని చెప్పారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎం ఫార్మసీ ,ఎల్ఎల్ బి కోర్సులకు అన్ని ఏర్పాటు చేస్తున్నామని, వచ్చే వారం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎల్ఎల్ బి, ఎం ఫార్మసీ భవనాల నిర్మాణానికి టెండర్లు ఇచ్చే విధంగా వచ్చే క్యాబినెట్లో అనుమతి తీసుకుంటామని తెలిపారు. నల్గొండ పట్టణంలో లతీఫ్ సాబ్ దర్గా, బ్రహ్మంగారి మఠం పైకి వెళ్లేందుకు మంజూరు చేసిన ఘాట్ రోడ్ పనులు నడుస్తున్నాయని, రోప్ వే కూడా మంజూరైనట్లు మంత్రి తెలిపారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను వచ్చే మూడు సంవత్సరాల్లో పూర్తి చేసేందుకు ప్రణాళికతో ముందుకెళ్తున్నామని తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గుర్రంపోడు బ్రిడ్జిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో తీసుకుని పూర్తి చేసేందుకు మంజూరు చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. అలాగే నల్గొండ మీదుగా గ్రీన్ఫీల్డ్ రహదారి కార్నర్ నుండి కాకుండా నల్గొండ మధ్యలో వెళ్లేలా చూడాలని కోరారు. బ్రాహ్మణ వెల్లెముల, ఉడుమర్ల వద్ద ఆర్వో బీసీలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షులు ఆఫీస్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## సిలివేరు లింగస్వామి కుటుంబానికి 50 వేలు అందించిన చల్లమల్ల కృష్ణారెడ్డి

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 04, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామానికి చెందిన సిలివేరు లింగస్వామి ఇటీవల మరణించగా దశదినకర్మ రోజు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల కృష్ణారెడ్డి 50 వేల రూపాయల పంపించగా సోమవారం చల్లమల్ల యువసేన మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు రామోజు హరికుమార్ ఆధ్వర్యంలో పలువురు లింగస్వామి ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులకు 50,000 రూపాయలను అందజేశారు. లింగస్వామి ముగ్గురు పిల్లల చదువు బాధ్యతలను చలమల్ల కృష్ణారెడ్డి తీసుకుంటాడని వారు వివరించారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవలో కృష్ణారెడ్డి ముందు ఉంటాడని హరికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయ నరసింహ, ఎల్లంకి నరేష్ గౌడ్, పగిళ్ల శ్రీను, సికిలమెట్ల అనిల్, కాటం శ్రీశైలం యాదవ్, చర్ల కృష్ణ, సిలివేరు నవీన్, సిలివేరు శివ, సిలివేరు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## నాగ్లూర్ గ్రామంలో నెల రోజులుగా తాగునీటి కష్టాలు

### – పట్టించుకోని అధికారులు

**గాంధారి ఆగష్టు 4(ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని నాగ్లూర్ గ్రామంలో తాగునీటి కష్టాలు నెల రోజులుగా కొనసాగుతున్నాయి. గత నెల రోజులుగా గ్రామంలోని ప్రధాన బోరు మోటార్ కాలిపోయినప్పటికీ, దాన్ని బాగు చేయించడానికి ఎవరూ ముందుకు రావడం లేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనితో గ్రామంలో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, గతంలో బోరు మోటార్‌ను రిపేరు చేయించినప్పుడు, వైండింగ్ కోసం నాణ్యతలేని వైరును ఉపయోగించడం వల్ల మోటార్ త్వరగా కాలిపోతోందని చెప్పారు. దీనివల్ల ఎక్కువకాలం పనిచేయడం లేదని, మరమత్తుల కోసం తరచూ ఖర్చు చేయాల్సి వస్తోందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీలో నిధులు లేకపోవడంతో మోటారు రిపేరుకు ఎవరూ చొరవ చూపడం లేదని వారు వాపోయారు. తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తాము వేసవిలో కూడా ఇలాంటి కష్టాలు పడలేదని గ్రామ ప్రజలు చెబుతున్నారు. కొంతమంది నాయకులు బోర్లు వేయించినట్లు చెప్పుకుంటూ, విఫలమైన బోరు మోటార్ల వద్ద ఫోటోలకు ఫోజులిస్తూ, తాము చేసిన అభివృద్ధి ఇదేనని చెప్పుకుంటున్నారని, కానీ, గ్రామంలో తాగునీటికి ప్రధాన ఆధారమైన ఈ బోరు మోటారును మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, బోరు మోటారును రిపేరు చేయించి, గ్రామంలో తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## గాంధారిలో కాంగ్రెస్‌పై బీజేపీ విమర్శలు, కరపత్రాల పంపిణీ



**గాంధారి ఆగష్టు 4(ప్రజాజ్యోతి)** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు, గాంధారి మండల కేంద్రంలో 'బూత్ సంపర్క్ అభియాన్' అనే కార్యక్రమంలో భాగంగా సోమవారం కరపత్రాలు మరియు స్టిక్కర్లను బీజేపీ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 'మార్పు' పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. 'ఆరు గ్యారెంటీలు' అని చెప్పి, ప్రజలను '420 మోసాలతో' గద్దెనెక్కిందని విమర్శించారు. ఆరు గ్యారెంటీలలో ఒక్కటి కూడా అమలు చేయని అసమర్థ ప్రభుత్వమని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీని గెలిపించాలని ప్రజలకు బీజేపీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మధుసూదన్, జిల్లా కౌన్సిల్ మెంబర్ జువ్వాడి శ్రీకాంత్, జిల్లా సీనియర్ నాయకులు కిష్టయ్య, మండల ఉపాధ్యక్షుడు హుస్సేన్, ప్రధాన కార్యదర్శి రాంసింగ్, బాబు, రామారావు, శ్రీనివాస్ సాగర్, శివయ్య, సుధాకర్ వంటి నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం



**మాచారెడ్డి జూలై 4.(ప్రజాజ్యోతి)** బిజెపి పార్టీ రానున్న స్థానిక సంస్థల జెడ్పిటిసి మరియు ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికల దిశగా పార్టీ ఈ తెలంగాణ రాష్ట్రానికి మరియు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఏ విధంగా నిధులను ఇచ్చి ప్రజల సమస్యలను సహకార దిశగా ముందుకు వెళ్ళిందో మాచారెడ్డి మండలంలోని గజ్యా నాయక్ తండా లో ప్రతి ఇంటికి ప్రతి గడపగడపకు ప్రజల వద్దకు స్టిక్కర్ మరియు కరపత్రాన్ని తీసుకువెళ్లి ఈ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో బిజెపి పాత్రను ప్రజలకు తెలియజేయాలని మరియు అధికారంలో లేనప్పుడే ప్రజల కోసం ఈ విధమైనటువంటి ఇన్ని అభివృద్ధి పనులు చేస్తే స్థానిక సంస్థల ఎన్నికలలో మరియు రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల కష్టాలను తీరుస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చగలిగేటువంటి ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని మండల అధ్యక్షులు బుస సురేష్ అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కేవలం బిజెపి పార్టీ పక్షాన ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి తప్పకుండా రానున్నదని అన్నారు. బిజెపికి మద్దతు ఇచ్చేవారు 9240015366 నెంబర్కు మిస్డ్ కాల్ ఇవ్వాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ నరేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, హారిక, బాలచంద్ర, కిషన్ గౌడ్,కళ్యాణ్ ,రవి,భరత్,ప్రభాకర్ రాహుల్, శ్రీనివాస్, స్వామి, చంద్రగౌడ్ నరేష్ మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

### సుంకేట్‌లో పలు అభివృద్ధి పనులకు

## భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు



**మోర్తాడ్ ఆగస్టు 04( ప్రజా జ్యోతి )** మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు సోమవారం కాంగ్రెస్ నాయకులు భూమి పూజ నిర్వహించారు. మున్నూరు కాపు సంఘం వద్ద 5 లక్షల నిధులతో కిచెన్ షెడ్డు నిర్మాణానికి పాఠశాలలో 4 లక్షల 80000రూపాయలతో బాలికలు బాలుర కొరకు టాయిలెట్ల నిర్మాణానికి గురడి రెడ్డి సంఘం 5 లక్షల రూపాయలతో ప్రహరీ గోడ నిర్మాణాన పనులకు ఏఎంసి చైర్మన్ పాలెపు నరసయ్య మోర్తాడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యాల రాములు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఆనంద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహిపాల్ గ్రామ అధ్యక్షులు ఎంసీ గంగాధర్ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంతోష్ నర్సారెడ్డి రాజేష్ గంగా నరసయ్య యూత్ ప్రెసిడెంట్ ప్రణయ్ వైస్ ప్రెసిడెంట్ వినోద్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజల తదితరులు పాల్గొన్నారు.

### స్పందించిన అధికారులు

## సీసీరోడ్డు పనుల ప్రారంభం


ప్రజాజ్యోతి

28 Jul 2025 - Page 2

సిసి రోడ్డు లేక అవస్థలు

నేరల్ తండా వాసులకు తప్పని తిప్పలు



**గాంధారి ఆగష్టు4(ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని నేరల్ తాండా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల పక్కన నివాసం ఉంటున్న కాలనీ వాసుల ఇబ్బందులపై "ప్రజాజ్యోతి" కథనం ప్రచురించింది. దీనిపై అధికారులు వెంటనే స్పందించి, రోడ్డు మరమ్మత్తుల పనులను ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఈ పనులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్, గ్రామ యూత్ అధ్యక్షుడు బస్సీ బంతియా, సక్రాం నాయక్, దర్వార్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

### జిల్లా అసంక్రమిత వ్యాధుల

## ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శిరీష ఆకస్మిక తనిఖీ



**భిక్కనూరు ఆగస్టు 4( ప్రజా జ్యోతి)** భిక్కనూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అసంక్రమిత వ్యాధుల ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శిరీష సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఏడు ఉప కేంద్రాలలో, 14 గ్రామపంచాయతీలలో ఉన్న మధుమేహ వ్యాధిగ్రస్తులు, రక్తపోటు వ్యాధిగ్రస్తుల వివరాలను, రిజిస్టర్లను వారికి అందుతున్న మందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లో క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను కూడా గుర్తించి వారికి చికిత్స అందించాలని తెలిపారు. అదేవిధంగా వయోవృద్ధులకు ప్రతి గురువారం ప్రాథమిక కేంద్రాల్లో ప్రత్యేకంగా చూడాలని ఆదేశించారు . ఆన్లైన్లో, రిజిస్టర్ లో ఉన్న వివరాలను పరిశీలించి కొందరికి స్వయంగా ఫోన్ చేసి ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశాలు మందులు ఇస్తున్నారా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు .ప్రతినెల అవసరమైనంత ఇండెంట్ పెట్టి మందులను తెప్పించుకొని, ఒక్కరికి కూడా మిస్ కాకుండా అందరికీ నెలవారి మందులు ఇవ్వాలని సూచించారు. ఏమో ఎల్ హెచ్ పి లు ఏ ఎన్ ఎం లు ప్రతినెల గుర్తించిన వ్యాధిగ్రస్తులను పరిశీ లించాలని ,రక్తపోటు, మధుమేహం నియంత్రణలో లేని వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి వద్ద కు పంపించి తగు పరీక్షలు చేయించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ యమీమా జిల్లా అసంక్రమిత వ్యాధుల కోఆర్డినేటర్ సిద్ధి రామేశ్వర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య విస్తరణాధికారి వెంకటరమణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అసలు సౌత్ క్యాంపస్‌లో ఏం జరుగుతుంది











**భిక్కనూరు ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండలంలోని తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణంలో ఎం ఏ తెలుగు రెండవ సంవత్సరం చదువుతున్న అశ్విని( 24) బీర్కూర్ మండలం కృష్ణాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద వ్యవసాయ కుటుంబంలో జన్మించింది. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు .ఈమెకు ఒక అక్క ఒక చెల్లి ఉన్నారు. సౌత్ క్యాంపస్ లోని వసతి గృహంలో ఆదివారం సాయంత్రం తోటి విద్యార్థులు గది నుండి బయటికి వెళ్దాం రమ్మంటే నేను రాను అని చెప్పి లోపలే ఉండిపోయింది. తిరిగి విద్యార్థులు రాత్రి 7 గంటల ప్రాంతంలో గదిలోకి వచ్చి చూడగా చున్నీ తో ఉరి వేసుకొని విగత జీవిగా ఉన్న అశ్విని నీ చూసి విద్యార్థులు భయభ్రాంతులకు గురయ్యారు. తాము వచ్చి చూసే వరకు కూడా వార్డెన్ సునీత గదిలో ఉన్న అశ్విని గమనించకపోవడం ఆమె నిర్లక్ష్య వైఖరిని తెలుపుతుంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి వరకు తమతో పాటు చదువుతూ, ఆడుతూ, పాడుతూ గడిపిన స్నేహితురాలు ప్రాణాలతో లేదన్న విషయం జీర్ణించుకోలేక విద్యార్థులు కంట తడి పెట్టారు .ఈరోజు అశ్విని రేపు ఇంకొకరు అని ఆందోళన కు గురయ్యారు. ఘటన స్థలాన్ని రాత్రి సీఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారితోపాటు కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ గౌడ్, రిజిస్టర్ యాదగిరి కూడా వెళ్లారు అశ్విని మరణానికి గల కారణాలు తన మేనబావ తో ప్రేమ వ్యవహారం కారణంగా ఇలాంటి నిర్ణయం తీసుకుందని అనుమానం వ్యక్తం అవుతోంది. కళాశాల ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండడం కోసం భిక్కనూరు, బిబిపేట, దోమకొండ సి ఐ ,ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించడం జరిగింది.

### ప్రజావాణి వచ్చిన

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### – జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి జూలై 4 (ప్రజాజ్యోతి)** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలపై 142 అర్జీలను సమర్పించారు. ఫిర్యాదుదారుల నుండి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, లోకల్ బాడీస్ చందర్ నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు తయారుచేసిన రాఖీలు కొనుగోలు చేసిన కలెక్టర్







**కామారెడ్డి ప్రతినిధి జూలై 4. (ప్రజాజ్యోతి)** సోమవారం కలెక్టర్ కార్యాలయం లో భిక్నూర్ మండలంలోని పునరావాస కేంద్రం నందు దివ్యాంగుల ద్వారా తయారు చేయబడిన రాఖీల ప్రదర్శన జరిగింది. కలెక్టర్ అనుమతి తో సిబ్బంది కలెక్టర్ ప్రాంగణం లో స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో వివిధ రకాల దివ్యంగులు తయారు చేసిన రాఖీలు ఆకర్షణ గా నిలిచాయి. ఇట్టి కార్యక్రమాన్ని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ప్రారంభించి డబ్బులు చెల్లించి మొదటి రాఖీ కొనుగోలు చెసి దివ్యాంగులలో ఉత్సాహాన్ని నింపడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు విరివిగా నిర్వహిస్తూ దివ్యాంగులను ప్రోత్సాహించాలని కలెక్టర్ సలహాను అందించారు. ఈ కార్యక్రమం కలెక్టరేట్ కి వచ్చిన పలువురి ని ఆకర్షించిందిఇట్టి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్, డిఆర్డిఏ పిడి సురేందర్ , ఏపిడి విజయలక్ష్మి,డీపీఎం హెచ్ డి శ్రీనివాస్, ఏపిఎం సాయిలు, సీసీ హరిలాల్ , ఎన్ హెచ్ సి ప్రొఫెషనల్స్ డి ఆర్.నవీన్ శ్రీరాముల, స్పీచ్ తెరపిస్ట్ రాధిక, స్పెషల్ ఎడ్యుకేటర్ రేణుక మరియు జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు ఇతరతర అధికారులు, సభ్యులు పాల్గొనడం జరిగింది.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి



**మోర్తాడ్ ఆగస్టు 04 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలలో తప్పనిసరిగా మెనూ ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు భోజనం అందించాలని మండల వ్యవసాయ అధికారి సమ్మిరెడ్డి అన్నారు సోమవారం మండలంలోని పాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు అనంతరం పాఠశాల రిజిస్టర్లను తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్ రావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీసీ వ్యతిరేక పార్టీలు బీజేపీ టీఆర్ఎస్ పార్టీలు



**మోర్తాడ్ ఆగస్టు 04 (ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికలలోతో పాటు విద్యా ప్రభుత్వ రంగాలలో తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తున్నదని అగ్రనేత రాహుల్ గాంధీ ఇచిన మాటప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో బిల్ పెట్టీ ఆమోదింపజేసిన తరవాత టీఆర్ఎస్ అదినేత కేసీఆర్ ఈనెల 8నకరీంనగర్లో బీసీ గర్జన కార్యక్రమం పెట్టాలరాని అంటే కేసీఆర్ కేటీఆర్ వెన్నులోచలి పుట్టిందని టీపీసీసీ అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్ అన్నారు. సోమవారం మోర్తాడ్ మండల కేంద్రంలో ప్రజా నీలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏనాడు బీసీల అభ్యున్నతి కోసం మాట్లాడని నాయకులు గర్జనల పేరుతో బీసీలకు దగ్గర కావాలని చూస్తున్నారని కానీ మిమ్మల్ని మీ పార్టీనీ నమ్మే పరిస్తితులలో తెలంగాణలో బీసీలు లేరన్నారు గతంలో కేటీఆర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలను తప్పుదారి పట్టిస్తున్నాడాని ఇది స్థానిక సంస్థల ఎన్నికల స్టంట్ అని మాట్లాడిన కేటీఆర్ మరి ఇప్పుడు బీసీలు గుర్తుకొచ్చారా అని ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీ మునిగిపోతున్న నావ అని ఆ నావలో బీసీ నాయకులువెవరున్నా మునిగిపోతారని అన్నారు అందుకే బీసీల రాజకీయంగా సమాన అవకాశాలు కల్పించే విధంగా సంక్షేమం కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఒక బీసీనేత పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలను వివరించడానికి వారి సమస్యలు తెలుసుకునేందుకే ప్రజా పాదయాత్ర చేస్తుంటే అది మింగుడు పడని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ మహేష్ గౌడ్ దేనికోసం పాదయాత్రలు అధికారంలోకి పాదాతలు చేస్తారా అంటూ మాట్లాడుతున్నాడని ఒక బీసీ నాయకుడు జిల్లా వాసి పాదయాత్రలు చేస్తుంటే మీరు భరించలేరా అని ప్రశాంత్ రెడ్డి ప్రశ్నించారని మీ అధినేత కెసిఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటకు రాడు అసెంబ్లీలోకి రాడు మేము పాలక పక్షములో ఉండి కూడా ప్రజా సమస్యలుతెలుసుకునేందుకు పాదయాత్ర చేస్తున్నారని అన్నారు మీ పదేళ్ల కాలంలో 34శాతం ఉన్న బీసీ రిజర్వేషన్ ను 22% దించిన గనుడు కేసీఆర్ అయితే ఈబీసీ కోట తీసుకొచ్చిన బిజెపి ప్రభుత్వం బీసీల నిరుద్యోగుల జీవితాలు నాశనం చేసిన మరో మోసగాడు నరేంద్ర మోడీ అన్నారు బీసీల విషయంలో టిఆర్ఎస్ బిజెపి ఒకే విధానమని రాజకీయంగాను రిజర్వేషన్లలోను ఆది నుంచి మోసం చేస్తున్నదని ఈ రెండు పార్టీలనేనని ఆరోపించారు బీసీలకు రాజకీయ ఫలాలు సంక్షేమ పథకాలు 42 శాతం రిజర్వేషన్లు అందించే విధంగా కృషి చేస్తున్నదని చేసేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మేమని అన్నారు ఈనెల 6న చేపట్టిన 42 శాతం రిజర్వేషన్లను పార్లమెంటులో ఆమోదించాలని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర బీసీమంత్రులతో పాటు బీసీ విద్యావంతులు మేధావులు ఉద్యమకారులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మోర్తాడ్ ఏర్గట్ల మండలం అధ్యక్షులు ముత్యాల రాములు దేవరెడ్డి కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య డిసిసి ఉపాధ్యక్షులు శివనోళ్ళ శివకుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూత్ పురం మైపాల్ ఆనంద్ రంజిత్ మహమ్మద్ సాదిక్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇన్నేళ్ల భారతంలో అందని విద్య, వైద్యం

- విద్య, వైద్యంను జాతీయికరణ చేయాలి
- ఆడంబరాలు వొద్దు ఆదుకోవడమే ముద్దు
- పుట్టిన గడ్డ ఋణం తీర్చుకోవాలి
- మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్
- మనుమలను స్పూర్తి గా తీసుకోవాలి
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి






**తొగుట ఆగస్టు04 (ప్రజా జ్యోతి):** 78 ఏళ్ల స్వాతంత్ర భారతంలో నేటికీ విద్య, వైద్యం పేదలకు అందని ద్రాక్ష గా మారిందని, విద్య, వైద్యంను జాతియీకరణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఘనపూర్ లోని ప్రభుత్వ పాఠశాలల్లో మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ మనుమలు, మనుమరాలు ఎండీ కరీమొద్దీన్, యాసీనుద్దీన్ అయేషా సుల్తానాలు తమ జన్మదినం సందర్భంగా విద్యార్థుల కు బ్యాగులు సమకూర్చగా ఆయనతో కలిసి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను రాజకీయాల్లోకి రాకముందే కేపీఆర్ ట్రస్ట్ ద్వారా పాఠశాలల్లో పుస్తకాలు, బ్యాగ్ లు అందించడం జరిగిందని గుర్తు చేశారు. నేడు ప్రతి ఒక్కరి సంపాదన లో సింహభాగం విద్య, ఆరోగ్యం కు కేటాయిస్తున్నా నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా విద్య, ఆరోగ్య వ్యవస్థలో మార్పు రావడం లేదన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా అదే దొరిణి కనిపిస్తుంది. ఘనపూర్ లో 10 మందికి పైగా టీచర్లు ఉన్నప్పటికీ విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్నారు. ప్రభుత్వ టీచర్లు కాని వారే ప్రయివేటు పాఠశాలల్లో పనిచేస్తున్న విషయాన్ని గుర్తించుకోవాలని ప్రజలను కోరారు. ప్రభుత్వం కూడా ప్రైవేట్ కు దీటుగా పాఠశాలలను తీర్చిదిద్దాలి. రాజకీయాలు పక్కన పెట్టి భావి భారత సమాజం కోసం ద్రుష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్య, వైద్యం వ్యాపారం గా మారిందని వాటిని జాతీయీకరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో ఎవరికి వారు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ మాట్లాడుతూ జన్మదిన వేడుకల ఖర్చు ను ఇలా పేద విద్యార్థుల సహాయం కోసం మా మనుమలు, మనుమరాళ్లు ఖర్చు చేయడం సంతోషం గా ఉందన్నారు.. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అంజలి ఎమ్మెల్యే తో పాటు ముఖ్య అతిధులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ కె హరికృష్ణా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, దుబ్బాక పట్టణ అధ్యక్షులు వంశీకృష్ణా గౌడ్, నాయకులు సికిందర్, చిలువేరి మల్లారెడ్డి, బోధనం కనకయ్య, కొమ్ము శరత్, కలీమోద్దీన్, వేల్పుల స్వామి, శేఖర్ గౌడ్, మంగ నర్సింలు, ఎల్లం, రాజిరెడ్డి, రాజశేఖర్, కిరణ్ కుమార్ రెడ్డి, నరేందర్ గౌడ్, రమేష్, అక్కం స్వామి,భైరాగౌడ్, అశోక్,దుబ్బాక కనకయ్య, వెంకటేష్, ప్రభాకర్ రెడ్డి, రాజిరెడ్డి, యాదగిరి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ సోమవారం సందర్బంగా మహాశివునికి అభిషేకాలు

- ఘనంగా నిర్వహించిన రామకోటి రామరాజు దంపతులు
- శ్రావణమాసం అంతా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న రామకోటి సంస్థ



**గజ్వేల్ ప్రజాజ్యోతి ఆగస్ట్ 04:** శ్రావణమాసం సోమవారం సందర్బంగా గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద మహాశివునికి పంచామృత అభిషేకాలు సంస్థ అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు దంపతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ శ్రావణమాసం భక్తికి చాలా శ్రేష్టమైన మాసం అన్నారు. మనిషిగా పుట్టడం చాలా గొప్ప విషయం అన్నారు. మళ్ళీ మళ్ళీ మానవ జన్మ దొరుకుతుందని కూడా ఎవ్వరము చెప్పలేమన్నారు. పుట్టడము ఎలాగో మన చేతిలో లేదు మరి చావడం మన చేతిలో ఉందా అంటే అది కూడా లేదన్నారు. ఏ సమయం ఎలా వస్తుందో కూడా తెలియదన్నారు. అందుకే భగవన్నామాన్ని స్మరించాలని పిలుపునిచ్చారు.

# పంటలకు పనిచేయని నకిలీ ఎరువులను అరికట్టాలి

- పేరున్న ఎరువు బస్తాల కృత్రిమ కొరత
- అధిక లాభాల ఆశకు నకిలీ ఎరువుల అమ్మకం
- ఎరువులు వాడి నష్టపోతున్న రైతులు
- వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ లేదు
- రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి



**కొమురవెల్లి ఆగస్టు04 (ప్రజా జ్యోతి)** పంటలకు పనిచేయని నకిలీ ఎరువు బస్తాల దందా జిల్లాలో కొనసాగుతుందని దీన్ని అధికారులు అరికట్టాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం కార్యాలయంలో సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలకు పనిచేయని ఎరువు బస్తాల అమ్మకాలు జరుగుతున్న వ్యవసాయ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. పేరున్న కంపెనీల ఎరువుల బస్తాలను దుకాణాలలో కృత్రిమ కొరత సృష్టించి, అధిక లాభాల కోసం పనిచేయని నాసిరకం ఎరువులు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని వాపోయారు. ఈ నాసిరకం ఎరువుల దందా చేర్యాల కొమరవెల్లి మండలాల్లో గత సంవత్సరం నుంచి జోరుగా జరుగుతుందని తెలిపారు. ఇంత జరుగుతున్న వ్యవసాయ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే నాసిరకం ఎరువు బస్తాలతో పంటలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాసిరకం ఎరువుల బస్తాలు వాడిన రైతులు వాటి పనితీరు సరిగా లేకపోవడంతో తిరిగి ఇతర కంపెనీ ఎరువులను వాడి ఆర్థిక నష్టానికి గురవుతున్నారని చెప్పారు.ఎరువుల షాపుల డీలర్లకు మండల వ్యవసాయ అధికారులు లాలూచీపడి వారికి వత్తాసు పలుకుతున్నారని తీవ్రంగా ధ్వజమత్తారు. ఈ దందా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని వెంటనే వ్యవసాయ ఉన్నతాధికారులు స్పందించి దీన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. అన్ని ఫర్టిలైజర్ షాపులలో అన్ని కంపెనీల ఎరువులు పురుగు మందులు అందుబాటులో ఉండేలా చూడాలని, అన్ని కంపెనీల వస్తువుల ధరల పట్టికను షాపుల ముందు ప్రదర్శించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను ఏకం చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బద్దిపడగ కృష్ణారెడ్డి, సంగం మండల నాయకులు వుల్లంపల్లి సాయిలు, తాడూరీ మల్లేశం, నూకలశ్రీనివాస్, తాడూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

**సిద్దిపేట ( ప్రజా జ్యోతి )** సోమవారం సిద్దిపేటలోని నీలకంటేశ్వర దేవస్థాన యువజన సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలలో ఔట్సోర్సింగ్ ఉద్యోగి బిక్షపతిని కార్యవర్గ సభ్యులుగా ఎన్ను కున్నందుకు ఔట్సోర్సింగ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులైన ఉపాధ్యక్షులు పొన్నమల్ల యాదగిరి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు రాజమౌళి ఔట్సోర్సింగ్ ఉద్యోగులు గుండాల సాయి, బాబా మిట్టపల్లి కేశవులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాదంతో భారీ ఆస్తి నష్టం

- ప్రమాద సంఘటనను పరిశీలించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి
- బాధిత కుటుంబానికి పరామర్శ





**రాయపోల్ ఆగష్టు 04 ప్రజా జ్యోతి** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన ఇల్లు దగ్ధం కాగా భారీ ఆస్తి నష్టం జరిగిన సంఘటన సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన పబ్బ అశోక్ గుప్త తన ఇంటిలో కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్నాడు. అయితే ఆదివారం అర్ధరాత్రి కూలర్ కు షార్ట్ సర్క్యూట్ రావడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వెంటనే ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఇంట్లో ఉన్న వస్తువులు పూర్తిగా కాలిపోవడంతో పబ్బ అశోక్ కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతూ కంటనీరు పెట్టుకున్నారు. షార్ట్ సర్క్యూట్ వలన తమకు భారీ నష్టం జరిగిందని వాపోయారు. ఈ విషయం తెలుసుకున్న దౌల్తాబాద్ మండల కేంద్రలో అగ్ని ప్రమాద సంఘటన మూలంగా తీరని నష్టం వాటిల్లిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పబ్బా అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అగ్ని ప్రమాద సంఘటనను పరిశీలించారు. వారి కుటుంబానికి మనోధైర్యం అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రహీముద్దీన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా, నాయకులు నరసింహారెడ్డి, జనార్దన్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, నాగరాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు..

# సీపీఎస్ రద్దు కోసం పీఆర్టీయూ ఆధ్వర్యంలో మహాధర్నా

### వంగ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీగా పోటీ చేసిన పీఆర్టీయూ అభ్యర్థులు




**చిన్నకోడూరు ప్రజా జ్యోతి ఆగస్టు 4** చిన్నకోడూరు ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయూ రాష్ట్ర నాయకుడు, ఎమ్మెల్సీగా పోటీ చేసిన పీఆర్టీయూ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. పీఆర్టీయూ చిన్నకోడూరు మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భీంరెడ్డి రవీందర్ రెడ్డి, బొల్లం రాజశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం చిన్నకోడూరు మండలంలో నిర్వహించిన సభ్యత్వ నమోదులో వంగ మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయకుంటే సెప్టెంబర్ 1వ తేదీన పదివేల మంది ఉపాధ్యాయులతో పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా చేస్తామని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి పిలుపునిచ్చారని తెలిపారు. అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు కదిలి వచ్చి ధర్నాలో పాల్గొనాలని మహేందర్ రెడ్డి కోరారు. ఆగస్టు 15వ తేదీ లోపు పెండింగ్ బిల్లులన్నీ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలోనే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు అవుతాయని చెప్పారు. డీఎస్సీ- 2003 వారికి పాత పెన్షన్ విధానం వర్తింప చేయాలని కోరారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు హెచ్ఎం పోస్ట్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మల్లు గారి ఇంద్రసేనారెడ్డి చిన్నకోడూరు మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భీమ్ రెడ్డి రవీందర్ రెడ్డి బొల్లం రాజశేఖర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వేముల జనార్దన్ రెడ్డి, చెప్యాల శ్రీనివాస్ రెడ్డి, పన్యాల మధుసూదన్ రెడ్డి ,అనగోని సతీష్ గౌడ్, కర్నే మల్లారెడ్డి, గోపాలపురం వేణు, ఎ.కనకారెడ్డి, పాతూరి మల్లారెడ్డి, అమ్మన నాగరాజు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అమాత్యా అటెన్షన్ ప్లీజ్

- ఉత్తమన్నా మా సాగునీటి గోస వినపడటం లేదా
- కాంగ్రెస్ పాలనలో సాగునీటి రంగం హరిగోస
- కాళేశ్వరంపై విషప్రచారం మాని నీళ్లు అందేల చూడాలి
- సాగునీటి కోసం మరో ఉద్యమం
- నత్తనడకన సాగుతున్న మినీ పంప్ హౌజ్,పైప్ లైన్ పనులు
- ఎల్లారెడ్డిపేటలోని మినిపంప్ హౌజ్ పనుల పరిశీలన
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**తొగుట, ఆగస్టు 04( ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లవుతుంది. వ్యవసాయమే జీవనమైన మా దుబ్బాక నియోజకవర్గంలో మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ఉప కాలువలు నిర్మించాలని ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా సాగునీటి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పట్టించుకోవడం లేదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని మల్లన్న సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి ఇర్కోడు పైపుడ్ ఇరిగేషన్ కు సంబంధించి ఎల్లారెడ్డిపేటలోని మినీపంప్ హౌజ్ పనులను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్టీ ఎస్సీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి పరిశీలించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం నాలుగేళ్లలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మొదలు కొని కొండపోచమ్మ ప్రాజెక్టు వరకు పనులు పూర్తి చేయడం జరిగిందని, రేవంత్ సర్కార్ మాత్రం రెండేళ్లలో పూచిక పుల్లంత పనికూడా చేయడం లేదని విమర్శించారు కేసీఆర్ హాయాంలో ఇర్కోడ్ పైపుడ్ ఇరిగేషన్ కు సంబంధించి 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. రెండేళ్లుగా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో 21 గ్రామాల రైతులు ఆందోళన చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ద్వారా 21 గ్రామాలలో 17385 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.. ఎల్లారెడ్డిపేటలోని ఫైపుడ్ ఇరిగేషన్ నెట్వర్క్ మినీ పంప్ హౌజ్ ను ఎల్లారెడ్డిపేట వద్ద గల తాము అధికారులతో సమీక్ష నిర్వహించినా పనులు నత్తనడకన సాగుతున్నాయని, బిల్లులు తీసుకొని పనిచేయడం లేదన్నారు..ఎల్లారెడ్డిపేటలోని మినీ పంప్ హౌజ్లో సబ్ స్టేషన్, పంప్ వ్యవస్థ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్నాయన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లలో పనిచేసినట్లు నలుగురు కార్మికులతో పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇలా పనులు సాగితే రెండేళ్లయినా సాగునీళ్లు వచ్చే పరిస్థితి లేదన్నారు దుబ్బాక నియోజకవర్గం అంటేనే వ్యవసాయ ఆధార నియోజకవర్గమని, సాగునీళ్లు లేకుంటే వ్యవసాయం సాగదన్నారు. భారీనీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గంపై దృష్టి సారించాలని, పెండింగ్లో ఉన్న ఉప కాలువలను వెంటనే పూర్తిచేయాలని, పైపుడ్ ఇరిగేషన్ నెట్వర్కు పూర్తి చేయాలని ఆయన కోరారు. కేసీఆర్ హాయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మీద విషప్రచారం మానుకొని మల్లన్న సాగర్ లోకి నీళ్లు వచ్చేలా చూడాలని కోరారు వర్షాభావ పరిస్థితుల మూలంగా పంటలు ఎండిపోతున్నాయని, మల్లన్న సాగర్ నుండి నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. సాగునీటి సమస్యపై ప్రభుత్వం స్పంధించని పక్షంలో దుబ్బాక నియోజకవర్గ రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని, సచివాలయంను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

**కుర్మ యాదగిరి కి ఎమ్మెల్యే పరామర్శ**

తొగుట సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరిని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య లు పరామర్శించారు. యాదగిరి తండ్రి మల్లయ్య ఇటీవల అనారోగ్యం తో మరణించిన విషయం తెలుసుకున్న వారు యాదగిరిని కలిసి మనోధైర్యం అందించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కె హరికృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, దుబ్బాక పట్టణ అధ్యక్షులు వంశీకృష్ణాగౌడ్, నాయకులు చిలువేరి మల్లారెడ్డి, దోమల కొమురయ్య, వెల్బుల స్వామి, కలీమోద్దీన్, బొదనం కనకయ్య, చేపూరి శేఖర్ గౌడ్, కొమ్ము శరత్, మంగ నర్సింహులు, మధుసుధన్ రెడ్డి,, రాజిరెడ్డి, రాజశేఖర్, బైరాగౌడ్, పులిరాజు, నరేందర్ గౌడ్, వెంకట్ గౌడ్, అశోక్, మంగలి యాదగిరి తదితరులు ఉన్నారు.

## ఆరోగ్యకరమైన జీవన శైలికి క్రీడలు దోహదం

- తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మెన్ ప్రొ.ఇటికాల పురుషోత్తం
- ఘనంగా 2వ అంతర్జాతీయ రోలర్ హ్యాండ్ బాల్ స్కేటింగ్ ఛాంపియన్షిప్-25





**హైదరాబాద్, ఆగస్టు 04 (ప్రజాజ్యోతి) :** ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవరుచు కోవడానికి క్రీడలు అమూల్యమైన సాధనమని తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మెన్ ప్రొ.ఇటికాల పురుషోత్తం పేర్కొన్నారు. రోలర్ హ్యాండ్‌బాల్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్ర రోలర్ హ్యాండ్‌బాల్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2వ జాతీయ రోలర్ హ్యాండ్‌బాల్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్-2025 సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటలు శరీరం, మనస్సు, ఆత్మకు మధ్య సమతుల్యతను సాధించే ప్రాచీన భారతీయ సంప్రదాయ విధానమని అన్నారు. నిత్యజీ వితంలో ప్రతి ఒక్క విద్యర్థి, విద్యార్థులు భాగం చేసుకోవాలని, ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించడంలో ఎంతో తోడ్పాటునిస్తుందని పురుషోత్తం వివరించారు. ముఖ్య అతిధిలుగా మెట్టు సాయి కుమార్, స్థానిక కార్పొరేట్ కంది శైలజ, చేనేత చైర్మన్ గూడూరి శ్రీనివాస్, పూస సత్యనారాయణ గంగపుత్ర హాజరై మాట్లాడుతూ వందల సంవత్సరాల నుండి భారత దేశంలో క్రీడలు ఒక అంతర్భాగం అన్నారు. క్రీడల ద్వారా చిత్తవృత్తి నిరోధం జరుగుతుందని తెలిపారు. విద్యార్ధి యొక్క అనంతమైన మేధాశక్తి, ఆత్మశక్తిల కలయికనే క్రీడలు అని అన్నారు. సనాతన భారతీయ ధర్మం ప్రపంచానికి క్రీడలు చలా అవసరమని వివరించారు. రాష్ట్రానికీ మరియు దేశానికీ మంచి పేరు తీసుకురావలని ప్రతి ఒక్క విద్యార్థితో కార చాలం కలిపి ప్రోత్సాహం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర రోలర్ హ్యాండ్‌బాల్ స్కేటింగ్ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- కవేలిగూడలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్, ఆగస్టు 04 (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలు అభివృద్ధికి పెద్దపీట వేసిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ నియోజకవర్గం శం షాబాద్ మండలం కావేలి గూడ గ్రామ చౌరస్తా నుండి వెంకటాపురం వాగు వరకు నూతనంగా నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సోమవారం శంషాబాద్ మండలం మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్ తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతున్నాను అన్నారు. గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే నిజమైన అభివృద్ధి కలిగినట్లు అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీ రోడ్లు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శంషాబాద్ మండలం అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రజలకు ఎంత సేవ చేసిన తక్కువే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి ఇంక నియోజకవర్గంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను అన్నింటిని అంచలంచలుగా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రారెడ్డి, మహేందర్ ముదిరాజ్, నీరటి రాజు, ప్రభు సాగర్, రఫిక్, సలీం, సిద్దేశ్వర్, యాదగిరిరెడ్డి, రమేష్ యాదవ్, నీళ్ల శ్రీధర్ గౌడ్, బాబురావు, నరసింహ, గణేష్, రమేష్, రాజు, జంగయ్య, సత్తయ్య, బురాన్, మాణిక్యం, శ్రీశైలం, గోవర్ధన్ రెడ్డి, జంగయ్య, శ్రీనివాస్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- బిజెపి మండల ఎన్నికల ఇన్చార్జి బోసుపల్లి ప్రతాప్
- రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్
- ఇంటింటికి బిజెపి, ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు
- మండల బిజెపి అధ్యక్షులు విజయ్ నాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**యాచారం, జూలై 04 (ప్రజాజ్యోతి):** గ్రామాల్లో ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని బిజెపి శ్రేణులంతా విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మండల ఎన్నికల ఇన్చార్జి బోసు పల్లి ప్రతాప్, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్పల్లి అంజయ్య అన్నారు. బిజెపి మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా ఇంటింటికి బిజెపి, ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు కార్యక్రమాన్ని మండల బిజెపి అధ్యక్షులు జరుప్ల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం మొండి గౌరెల్లి లో ప్రారంభించారు. బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేశారు. అనంతరం బోసుపల్లి ప్రతాప్ ఇతర నాయకులు మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ సాధించిన ప్రగతిని, అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పథకాలను క్షుణ్ణంగా వివరించడమే కార్యక్రమం ముఖ్యోద్దేశం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించే దిశగా రూపొందించిన కార్యాచరణ అన్నారు. కార్యాచరణ మేరకు గ్రామాల్లో బిజెపి జెండా ఎగిరేలా స్థానిక నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు మండల ఎన్నికల కన్వీనర్ మేకల యాదగిరి రెడ్డి, మండల బిజెపి మాజీ అధ్యక్షులు తాండ్ర రవీందర్ సీనియర్ నాయకులు గోగికర్ రమేష్ తదితరులు ఉన్నారు.

## శ్రీ అభయ ఆంజనేయ సహిత నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో మాజీ డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు





**కుత్బుల్లాపూర్ ఆగస్టు 4(ప్రజాజ్యోతి) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి శ్రీ హోమ్స్ కాలనీలో శ్రీ అభయ ఆంజనేయ సహిత నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ఎన్ఎంసి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు రవి కిరణ్, పెడిరెడ్డి సుజాత ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ ఆలయాల అభివృద్ధిలో ఎల్లవేళల ముందు ఉంటానని పేర్కొన్నారు. అలాగే స్వామి వారి కృప ప్రజలందరిపై తప్పక ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల మధుసూదన్, సంబశివా రెడ్డి,శ్రీ వరసిద్ధి వినాయక మరియు అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం ట్రస్టు ఛైర్మెన్ ప్రదీప్ తాళ్ళూరి, కమిటీ సభ్యులు సంభాశివా రావు, విజయ్, ఆనంద్, కిరణ్ కుమార్, వెంకటేశ్వర రావు, శేషి, సంతోష్, రామోజీ రావు, కాలనీ వాసులు భక్తులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి దిశగా ప్రజా ప్రభుత్వం అడుగులు

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి
- ఘనంగా స్వాగతం పలికిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి





**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 04 (ప్రజాజ్యోతి) :** గ్రామాలు అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అందుకే గ్రామాల అభివృద్ధి దిశగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని అనాజ్‌పూర్, గుంతపల్లి, మజీద్ పూర్ గ్రామాల్లో సుమారు 80 లక్షల రూపాయల నిధులతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డిలతో కలసి ఆయన శంకుస్థాపన చేశారు. అనాజ్ పూర్ గ్రామంలో సుమారు పది లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనం, సుమారు 20 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన, అనాజ్పూర్ హైస్కూల్ వెనుక వైపు అసంపూర్తిగా ఉన్న యాదవ సంఘం సామాజిక భవనానికి ఐదు లక్షల అదనపు నిధులు కేటాయింపు పనులకు శంకుస్థాపన, అనాజ్పూర్ పదవ వార్డులో భూష కుమార్ ఇంటి వద్ద 5 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ రోడ్డు పనుల ప్రారంభం, అనాజ్ పూర్ గాయత్రి నగర్ ఈద్గా వద్ద 5 లక్షల నిధులతో నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. అనంతరం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి వాటికి నీరు పోశారు.అనంతరం అనాజ్ పురం గ్రామం మాజీ సర్పంచ్ శ్రీ ఏళ్ల అలివేలు బాల్ రెడ్డి దంపతులు నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ ఏడు తలకాయల మైసమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో చిలుక మధుసూదన్ రెడ్డితో కలసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన మంజూరు చేయిస్తామని, అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామన్నారు, ప్రతి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించామని, 200 యూనిట్ల లోపు గృహ జ్యోతి పథకాన్ని అమలు చేస్తున్నామని, అరులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు మంజూరు తో పాటు, రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రైతు భరోసా రైతు రుణమాఫీ అమలు చేస్తున్నామన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కరాచారి, మాజీ జెడ్పిటిసి బింగి.దేవదాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ గౌడ్, గుంతపల్లి మాజీ సర్పంచ్ కరిమల వెంకటేష్, మాజీ ఎంపీటీసీ మేడిపల్లి బాలమ్మ వెంకటేష్, గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, అనాజ్ పూర్ మాజీ సర్పంచ్ ఏళ్ల బాల్ రెడ్డి, ఏళ్ల నరేందర్ రెడ్డి, ఏర్కలి అశోక్ గౌడ్, పాలెం శ్రీనివాస్ గౌడ్, ఏర్పుల శివయ్య, నార్లకొండ శ్రీశైలం యాదవ్, కంటే కార్ రమేష్, శ్రీధర్, ఎండి అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి దిశగా ప్రజా ప్రభుత్వం అడుగులు

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి
- ఘనంగా స్వాగతం పలికిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి





**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 04 (ప్రజా జ్యోతి) :** గ్రామాలు అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అందుకే గ్రామాల అభివృద్ధి దిశగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని అనాజ్ పూర్, గుంతపల్లి,మజీద్ పూర్ గ్రామాల్లో సుమారు 80 లక్షల రూపాయల నిధులతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డిలతో కలసి ఆయన శంకుస్థాపన చేశారు. అనాజ్ పూర్ గ్రామంలో సుమారు పది లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనం, సుమారు 20 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన, అనాజ్పూర్ హైస్కూల్ వెనుక వైపు అసంపూర్తిగా ఉన్న యాదవ సంఘం సామాజిక భవనానికి ఐదు లక్షల అదనపు నిధులు కేటాయింపు పనులకు శంకుస్థాపన, అనాజ్పూర్ పదవ వార్డులో భూష కుమార్ ఇంటి వద్ద 5 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ రోడ్డు పనుల ప్రారంభం, అనాజ్ పూర్ గాయత్రి నగర్ ఈద్గా వద్ద 5 లక్షల నిధులతో నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. అనంతరం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి వాటికి నీరు పోశారు.అనంతరం అనాజ్ పురం గ్రామం మాజీ సర్పంచ్ శ్రీ ఏళ్ల అలివేలు బాల్ రెడ్డి దంపతులు నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ ఏడు తలకాయల మైసమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో చిలుక మధుసూదన్ రెడ్డితో కలసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన మంజూరు చేయిస్తామని, అరులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామన్నారు, ప్రతి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించామని, 200 యూనిట్ల లోపు గృహజ్యోతి పథకాన్ని అమలు చేస్తున్నామని, అరులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు మంజూరు తో పాటు, రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రైతు భరోసా రైతు రుణమాఫీ అమలు చేస్తున్నామన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కరాచారి, మాజీ జెడ్పిటిసి బింగి.దేవదాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ గౌడ్, గుంతపల్లి మాజీ సర్పంచ్ కరిమల వెంకటేష్, మాజీ ఎంపీటీసీ మేడిపల్లి బాలమ్మ వెంకటేష్, గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, అనాజ్ పూర్ మాజీ సర్పంచ్ ఏళ్ల బాల్ రెడ్డి, ఏళ్ల నరేందర్ రెడ్డి, ఏర్కలి అశోక్ గౌడ్, పాలెం శ్రీనివాస్ గౌడ్, ఏర్పుల శివయ్య, నార్లకొండ శ్రీశైలం యాదవ్, కంటే కార్ రమేష్, శ్రీధర్, ఎండి అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

- నార్సింగి మున్సిపాలిటీ వనమహోత్సవం స్పెషల్ ఆఫీసర్ హరి రతన్
- నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఎంజిఐటి కళాశాలలో వనమహోత్సవ కార్యక్రమం
- ఇంజనీరింగ్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన నార్సింగి మున్సిపాలిటీ వనమహోత్సవం స్పెషల్ ఆఫీసర్ హరి రతన్





**రాజేంద్రనగర్, ఆగస్టు 04 (ప్రజాజ్యోతి) :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని నార్సింగి మున్సిపాలిటీ వనమహోత్సవం స్పెషల్ ఆఫీసర్ హరి రతన్ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఒక మార్పు అభివృద్ధికి మలుపు నినాదంతో చేపట్టిన కార్యక్రమంలో సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఎంజిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నార్సింగి మున్సిపాలిటీ వనమహోత్సవం స్పెషల్ ఆఫీసర్ హరి రతన్ విద్యార్థులు, మున్సిపల్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజురోజుకు వాయు కాలుష్యం విపరీతంగా పెరిగిపోతుందని ప్రతి ఒక్కరు ఇంటికి ఐదు మొక్కల చొప్పున నాటాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం వల్ల స్వచ్ఛమైన గాలి ఆక్సిజన్ ను అందించిన వారమవుతామన్నారు. నార్సింగి మున్సిపల్‌లో పెద్ద ఎత్తున మొక్కలు నాటి రాష్ట్రంలోనే నార్సింగి మున్సిపాలిటీని పర్యావరణంలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో వ్యాపార సముదాయాలలో, వెంచర్ల రోడ్డుకు ఇరువైపులా ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ చంద్రమోహన్ రెడ్డి, డిఈఈ నరేష్, ఏఈ శ్రీనివాస్, ఎన్సిసి కోఆర్డినేటర్ ప్రొఫెసర్ బాల్రెడ్డి, చంద్రరావు, వార్డు అధికారులు,కళాశాల సిబ్బంది, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు పౌష్టికాహారం

తల్లిపాల వారోత్సవాల్లో సిడిపిఓ, మున్సిపల్ కమిషనర్



**పరిగి, ఆగష్టు 04 (ప్రజాజ్యోతి) :** శిశువు సంపూర్ణ ఆరోగ్యంతో రోగనిరోధక శక్తిని పొందాలంటే తల్లిపాలు పట్టించాల్సిందేనని, ఇంతటి విశిష్టత కలిగిన తల్లిపాలను బిడ్డ ఎంత వయస్సు వచ్చే వరకు ఇవ్వాలి రోజుకు ఎన్ని సార్లు పట్టాలి..తల్లి పాలు పుష్కలంగా రావాలంటే ఏం తినాలి.. ముర్రుపాలు ఎప్పుడు పెట్టాలనే చాలా అంశాలపై తల్లిపాల ప్రాముఖ్యతను తెలియచేస్తూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ మెహెర్ వున్నిసా మహిళలకు అవగాహన పరిచారు. సోమవారం పరిగి ప్రాజెక్టులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ కమీషనర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణమైన సంతులిత ఆహారాన్ని అందిస్తుందని, నాణ్యమైన ప్రోటీన్ల బిడ్డమెదడు వికాసానికి తోడ్పడతాయని, ఈ పాలలో బిడ్డలకు అవసరమయ్యే విటమిన్-డి పుష్కలంగా ఉంటాయని తెలిపారు. బిడ్డను రక్తహీనత నుండి కాపాడుతాయని మహిళలకు అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్లు మంజుల అంగమ్మ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన





**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 04(ప్రజాజ్యోతి) :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 147 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ భూ సమస్య లు, ఇందిరమ్మ ఇల్లు, ఎలక్ట్రిసిటీ, గ్రామా పంచాయతి, పెన్షన్ లకు సంబందించి ఫిర్యాదులు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. సి ఎం ఓ ప్రజావాణికి జిల్లా పై వచ్చిన ప్రజా ఫిర్యాదు లను చెక్ చేసి దరఖాస్తు ఎ ప్రాసెస్ లో ఉందొ చెక్ చేసి ఆన్లైన్ అప్డేట్ చేయాలనీ ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి , వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు





**మోమిన్పేట్ ఆగస్టు 4 ప్రజాజ్యోతి :** ఎంపీఓ యాదగిరి మోమిన్ పేట్ (స్నేహిత ఎక్స్ ప్రెస్) గ్రామాలలో ప్రభుత్వ ఆస్తులు ధ్వం సం చేయడం చాలా పెద్ద నేరమని మండల పరిషత్ ప్రత్యేక అధికారి యాదగిరి అన్నారు. మండల పరిధిలోని కేసారం గ్రామంలో ఎవరో గుర్తు తెలియని దుండగులు బంజారు దొడ్డిని కూల్చి వేశారనే సమాచారం అందుకున్న ఎంపిఓ యాదగిరి గ్రామపంచాయతీ సెక్రటరీ రవి గ్రామస్తులతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. దీనిని తీవ్ర చర్యగా ఆయన పరిగణించి ఈ దుర్ఘట నకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలి పారు. ఆయన వెంటనే నిందితులను పట్టుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### ప్రభుత్వ జూనియర్ కళాశాలను, ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ప్రతిక్ జైన్



**మోమిన్ పేట్. ఆగస్టు 4 (ప్రజా జ్యోతి) :** మో మిన్ పేట్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలించిన కలెక్టర్ ప్రతిక్ జైన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని లెక్చరర్స్ కు సూచించారు ఏమైనా పెండింగ్ పనులు ఉంటే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు ఏఏ సబ్జెక్టుల్లో జరిగాయి పోర్షన్ ఎంతవరకు పూర్తయిందని విద్యార్థుల్లో వివరాలు అడిగి తెలుసుకున్నారు ఎలక్షన్ కి సంబంధించిన హాజరు రిజిస్టర్ ని పరిశీలించారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులతో పాటు విద్య బోధన ఉండాలన్నారు. అనంతరం పశు వైద్య కేంద్రాన్ని తనిఖీ చేశారు సిబ్బంది ఒకరే ఉండటం వలన ఆగ్రహించిన కలెక్టర్ కార్యాలయంలో బయోమెట్రిక్ ఏర్పాటు చేయుటకు సంబంధిత అధికారికి ఆదేశించారు ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ హర్ష చౌదరి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్ శంకర్ నాయక్ వికారాబాద్ ఎంపీడీవో వినయ్ కుమార్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు మోమిన్పేట్ ఎంపీడీవో విజయలక్ష్మి ఎంపీ ఓ యాదగిరి ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఆశీర్వాదంతో పాటు ఇతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,ఆగస్టు 4, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణం 47, 48 ,1 2 ,5 ,7 వార్డులలో 1 కోటి 36లక్షల నిధులతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఈ



కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, ఏవో శ్రీనివాస్,డీఈ వరుణ్ ఏఈ శరన్, అనిల్,మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,అడువల లక్ష్మణ్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు చాంద్ పాషా,దేవేందర్ నాయక్, కుసరి అనిల్,బద్దం లత జగన్ గుగ్గిళ్ళ హరీష్ రేణుకమొగిలి,మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్ వార్డునాయకులు,మున్సిపల్ సిబ్బంది,మహిళలు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎస్.ఈ సుదర్శన్

జగిత్యాల టౌన్ ఆగస్టు 4, (ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లాలోని విద్యుత్ ఇంజనీరింగ్ , అకౌంట్స్ అధికారులు అందరితో జగిత్యాల వి కే బి భవనంలో సోమవారం రోజున జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ సుదర్శన్ జూలై నెల సంబంధించి లక్ష్యాలు వాటి పురోగతి పై ప్రతీ సెక్షన్ వారిగా సమీక్ష





నిర్వహించారు.అధికారులు అందరూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడానికి ప్రమాద రహిత జిల్లాగా మార్చడానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతి నెల ఇచ్చిన టార్గెట్స్ వంద శాతం చేయాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సూచించారు.ఈ సమీక్షలో డి.ఈ లు గంగారాం , మధుసూదన్ , గోపీకృష్ణ , ఎస్ఏఓ తిరుపతి, ఏఓ,ఏడీఈ లు,ఏఈ లు , ఏఏఓ లు , సబ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు టౌన్ 3 సెక్షన్- విద్యుత్ బంద్

జగిత్యాల,ఆగస్టు 4, (ప్రజాజ్యోతి)
రానున్న రోజుల్లో నిరంతర విద్యుత్ సరఫరా చేయడం కొరకు - 2025 ఆగస్టు 5 మంగళవారం రోజు సమయం ఉదయం 9:00 నుండి11:00 వరకు జగిత్యాల టౌన్-3 సెక్షన్ పరిదిలోని వాణి నగర్,బీట్ చౌరస్తా,నటరాజ్ చౌరస్తా,తులసి నగర్,గీత విద్యాలయం, ఎల్ ఎల్ గార్డెన్ ఏరియాలో 11 కేవి వాణి నగర్ ఫీడర్ పైన చెట్ల కొమ్మలు తొలగించుట కొరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును.విద్యుత్ వినియోగదారులు గమనించి మాతో సహకరించగలరని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ గంగారాం తెలిపారు.

## ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు...

### ఆగస్టు 1 వ తేదీ నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు..

కోరుట్ల ఆగస్ట్ 04 ప్రజాజ్యోతి ప్రతినిధి

ప్రస్తుతం తల్లిదండ్రులు తమ బిడ్డలకు అత్యుత్తమ సంరక్షణను అందించడంలో అనేక సవాలను ఎదుర్కొంటున్నారని ప్రసవం అలాగే ప్రసవానంతర కాలంలో పిల్లల కోసం కొనసాగుతున్న సంరక్షణ కూడా చాలా ముఖ్యమైనదని కాంగ్రెస్ పార్టీ సీనియర్




రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం 33 వ వార్డు లో గల అంగన్వాడి సెంటర్లో ఆడపడుచులకు శ్రీమంతాలు చిన్న పిల్లలకు అన్నప్రాసన చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, పట్టణ కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షురాలు ఏం సాయిస్వరి, సూపర్వైజర్ ఏ భారతి, అంగన్వాడి టీచర్ జయ, నీలిమ, 33వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిటిమెళ్ళ రంజిత్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## కోరుట్ల కోట బురుజులు వాటి స్థలాలను ప్రభుత్వ అధీనంలోకి తేవాలని జిల్లా కలెక్టర్ కు పిర్యాదు

### ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్

కోరుట్ల,ఆగస్ట్ 04 ప్రజాజ్యోతి ప్రతినిధి

చారిత్రాత్మక కట్టడాలైన కోరుట్ల కోట బురుజులు కోనేరును కాపాడాలని మూడు ఎకరాల ఇరవై ఒక గుంటల స్థలంలో చాళుక్య రాజులతో కలిపి వెయ్యి సంవత్సరాల చరిత్రతో విరసిల్లున కోట బురుజుల స్థలాలు ఈరోజు అన్యాక్రాంతం అవుతు అక్రమ దారుల కబంధహస్తల్లో చిక్కుకున్నాయని వాటిని రక్షించి ప్రభుత్వ అధీనంలోకి తేవాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ కోరుట్ల అఖిలపక్ష, ప్రజాసంఘాల నాయకుల తో కలిసి ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు పిర్యాదు చేశారు. సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణిలో కోరుట్ల కోట బురుజుల కోనేరు వాటి స్థలాల రక్షణ కై 2006 నుండి ఇప్పటి వరకు అఖిలపక్ష, ప్రజాసంఘాల ఉద్యమాల సమాచారాన్ని నాయకులతో కలిసి పేట భాస్కర్ కలెక్టర్ కు వివరించారు. కోట బురుజులకు




సంబంధించిన పాత జివోలను రద్దుచేసి ఈమద్యనే పదిహేను మీటర్ల పరిధికి కుదించడం వల్ల కోరుట్ల పట్టణ ప్రజలకు తీరని అన్యాయం జరగడమే కాకుండా చారిత్రక కట్టడాలను భూస్థాపితం చేసేలా వుందని ఇకనైనా వాటిని కాపాడే ప్రయత్నం చేయాలని అ స్థలాల్లో కూరగాయల మార్కెట్, అహ్లాదకరమైన పార్క్ ను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు, దీనికి అధికార, ప్రతిపక్ష పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో అఖిలపక్ష, ప్రజాసంఘాల కమిటీ అధ్యక్షులు చెన్న విశ్వనాథం, నాయకులు చింత భూమేశ్వర్, ఎండీ. మౌలానా,భూపెల్లి నాగేష్ , సుతారి రాములు, కుంచెం శంకర్,ఎన్ గంగాధర్, టి రాజగంగారాం తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు

కోరుట్ల ఆగస్ట్ 04 ప్రజాజ్యోతి ప్రతినిధి

కోరుట్ల మున్సిపల్ కమీషనర్ రవీందర్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని ప్లాస్టిక్ ఏజెన్సీలు, మరియు కిరాణా దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని 21500/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించడం జరిగింది. దీనిని ఉదేశించి మున్సిపల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది. మరియు ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలి అని ఆయన తెలపడం జరిగింది.



వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి,హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్,మున్సిపల్ సిబ్బంది మరియు జవాన్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ బీసీ గర్జన ధర్నా కార్యక్రమానికి తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

కొనరావు పేట:జూలై. 4(ప్రజా జ్యోతి)

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద 42శాతం బీసీ రిజర్వేషన్ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 5,6,7 తేదీలలో జరగబోయే బీసీ గర్జన మహా ధర్నా కార్యక్రమానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ నియోజకవర్గం నుండి తరలి వెళ్లారు ఇందులో మార్కెట్ కమిటీ చైర్మన్ లు కచ్చకాయల ఎల్లయ్య చిలుకల తిరుపతి,వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం,కనికరపు రాకేష్,మండల




అధ్యక్షులు తూము జలపతి,పిల్లి కనకయ్య,వకుళాభరణం శ్రీనివాస్,బ్లాక్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి,మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, పి సి సి సభ్యులు తోట్ల అంజయ్య,కూరగాయల కొమురయ్య,గండి నారాయణ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ బూర%శీ% అరుణ్ లు వున్నారు

## ఉదయం ఆన్.... సాయంత్రం బంద్.....

**- నాలుగు గంటల నీటి కోసం నలుగురు మంత్రులా.....?**

**- ప్రభుత్వంపై బిజెపి నాయకుల ఆగ్రహం...**

**- మంత్రుల మెప్పుకోసమే అంటున్న స్థానిక రైతులు....**

రామడుగు,ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)

ఉదయం ఆన్ చేశారు... సాయంత్రం బందు చేశారు... రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలోని గాయత్రి పంప్ హౌస్ కథ ఇది.... వివరాల్లోకి వెళితే... రామడుగు మండలంలో ఆదివారం రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నలుగురు మంత్రుల పర్యటన ఖరారైంది.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలతో గాయత్రి పంప్ హౌ స్ బాహుబలి 6వ మోటార్ ద్వారా 3వేల 150 క్యూసెక్కుల నీటిని అధికారులు పంపును ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. అనంతరం స్థానిక నాయకులు గోదావరి నీళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంత్రుల పర్యటన అనంతరం సాయంత్రం బాహుబలి మోటారును అధికారులు బందు చేసి నీటి ఎత్తిపోతలను ఆపేశారు.దీంతో స్థానిక రైతుల ఆగ్రహానికి అంతులేకుండా పోయింది.మంత్రుల మెప్పు కోసమే



నీటిని ఎత్తిపోసి పంట పొలాలకు నీరందిస్తున్నామని చెప్పుకోవడమే తప్ప రైతులకు చేసిందేమీ లేదని స్థానిక రైతులు బహిరంగగానే చర్చించుకుంటున్నారు.
– నాలుగు గంటల నీటి కోసం నలుగురు మంత్రులా..?
నాలుగు గంటల నీటి కోసం నలుగురు మంత్రులా అని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా వచ్చిన మంత్రులకు నియోజకవర్గంలోని సమస్యల పట్ల అవగాహన లేకుండా మాట్లాడాలని అన్నారు. మండల కేంద్రంలోని మోత వాగుపై ఉన్న వంతెరకు ఇరువైపులా ఉన్న భూములను రైతులు కోల్పోయిన ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని తమ సమస్యలు మంత్రులకు చెప్పుకుందామని ముందుకు వచ్చిన రైతులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించడం సిగ్గుచేటని అన్నారు. ప్రతిపక్షాలపై దురుసుగా మాట్లాడడం కాదు మీకు చాతనైతే నియోజకవర్గ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి చూపండి అని హితో బోధ చేశారు.పర్యటన ముగిసింది పంప్ హౌస్ బందు అయిందని తాజా మాజీ ఎమ్మెల్యే సుంకర రవిశంకర్ సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటి విడుదల చేసే వరకు రైతుల పక్షాన పోరాడుతామని అన్నారు.

## రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ లో బంగారు పతకం సాధించిన సింబాకు సిపి అభినందనలు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఆగస్టు 4:వరంగల్ జిల్లా మమునూరు పిటిసిలో జరిగిన తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ లో కాళేశ్వరం జోన్ నుండి నార్కోటిక్ డాగ్ విభాగం పోటీలో పాల్గొనీ గంజాయి, మత్తు పదార్థాలను గుర్తించడం లో పోలీసు జాగిలం సింబా, డాగ్ హ్యాండ్లర్ ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎం. వేణుగోపాల్ కృష్ణ గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. అదేవిదంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పోలీస్ డాగ్ గా "సింబా"ఎంపిక కావడం జరిగింది. సోమవారం రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తమ కార్యాలయం లో నార్కోటిక్ డాగ్ సింబా, డాగ్ హాండ్లర్ ను అభినందనచడం జరిగింది. 2026 సంవత్సరం ఫిబ్రవరిలో పూణేలో జరిగే నేషనల్ పోలీసు డ్యూటీ మీట్ లో పాల్గొని మరిన్ని పతకాలు సాధించాలని తెలంగాణ రాష్ట్రానికి, రామగుండం పోలీస్ కమీషనరేట్ కి మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్ ఐపీఎస్., పెద్దపల్లి డిసిపి పి. కరుణాకర్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, ఆర్ ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామనమూర్తి



సంపత్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల అర్బన్,జూలై 4, (ప్రజాజ్యోతి)
జగిత్యాల రూరల్ మండలం అంతర్గం గ్రామంలో బాలమ్మ



దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,ప్రజలు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు

కోరుట్ల ఆగస్ట్ 04 ప్రజాజ్యోతి ప్రతినిధి

కోరుట్ల మున్సిపల్ కమీషనర్ రవీందర్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని ప్లాస్టిక్ ఏజెన్సీలు, మరియు కిరాణా దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని 21500/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించడం జరిగింది.




దీనిని ఉదేశించి మున్సిపల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది. మరియు ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలి అని ఆయన తెలపడం జరిగింది. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి,హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్,మున్సిపల్ సిబ్బంది మరియు జవాన్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రచురణార్థం

### అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఆగస్టు 04:
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన పర్వీన్ తన భర్త కుద్భోద్దీన్ కు ఇటీవలే ప్రమాదం జరిగి కాలు తీసివేయడం జరిగిందని, తమకు కుటుంబ పోషణ కష్టంగా ఉందని , సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ



రెసిడెన్షియల్ పాఠశాల (మహిళలు) లో వాచ్మెన్ ఖాళీగా ఉ ందని అట్టే అవుట్సోర్సింగ్ నౌకరి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పోచమ్మ కాలనీ కు చెందిన జి.రమేష్ తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలను కోరుతూ దరఖాస్తు చేసుకోగా పి.డి. డి.ఆర్.డి.ఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. నంది మేడారం గోపాల్ రావు పేట గ్రామాలకు చెందిన రైతులు గోలివాడ నుండి గోపాలరావు పేట వరకు ఉన్న రోడ్డు పనులు మధ్యలోనే ఆగిపోయాయని, వాటిని పూర్తి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ధర్మారం కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలి

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **ఆగస్టు 11న జిల్లాలో 19 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలందరికి తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేయాలి**
- **ఆగస్టు 11న మిస్ అయ్యే పిల్లలకు ఆగస్టు 18న మాత్రలు వేయాలి**
- **నులిపురుగుల నివారణకు మందుల పంపిణీపై జిల్లా కలెక్టర్ సమీక్ష**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి తో కలిసి, కలెక్టరేట్ సమావేశ మందిరంలో నులి పురుగుల నివారణకు చేపట్టే అల్బెండజోల్ మందుల పంపిణీ కార్యక్రమంపై సోమవారం జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నులి పురుగుల నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని, 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నులిపురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా అందించాలని, లేని పక్షంలో పిల్లల ఎదుగుదలపై ప్రభావం పడుతుందని అన్నారు.నులి పురుగులు చాలా ప్రమాదకరమని,వీటి వల్ల రక్తహీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చునని అన్నారు. నులి పురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం, పోలియో తరహాలో ప్రతి ఒక్కరికి చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.గురుకులాలు,సంక్షేమ హాస్టళ్లలో పిల్లలకు మందుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో నులి పురుగుల పంపిణీ సమయంలో ఎక్కడైనా విద్యార్థులకు సైడ్ ఎఫెక్ట్స్ వస్తే చికిత్స అందించేందుకు వైద్య బృందాలు అందుబాటులో పెట్టుకోవాలని




అన్నారు.ఆగస్టు 11న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో 19 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలందరికి తప్పనిసరిగా మాత్రలు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆగస్టు 11 నాడు మాత్రలు అందించని విద్యార్థులకు తప్పనిసరిగా ఆగస్టు 18 నాడు అందించాలని అన్నారు.విద్యా సంస్థల బయట ఎవరైనా పిల్లలు ఉంటే వారికి కూడా తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మందులు అందేలా కార్యాచరణ చేయాలని అన్నారు. మాత్రలు ఇంటికి తీసుకెళ్లడానికి ఇవ్వకూడదని, పాఠశాలల్లోనే టీచర్ల సమక్షంలోనే మందులు వేయాలని అన్నారు. వైద్య అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్ వాడి టీచర్లకు, ఆశ కార్యకర్తలు, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాల టీచర్లకు అవసరమైన శిక్షణ,అవగాహన కల్పించాలని కోరారు.ప్రతి అంగన్వాడీ కేంద్రం,ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాల,జూనియర్ కళాశాలలకు నులి పురుగుల మాత్రలు ఏ పి.హెచ్.సి నుంచి వెళ్ళాలో మ్యాప్ చేసి పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలకు ముందస్తు సమాచారం అందించి పూర్తి స్థాయిలో విద్యార్థులు ఆ రోజు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.గ్రామాలలో స్థానిక నాయకులు,పంచాయతి కార్యదర్శులు సైతం తమ గ్రామాలలో పూర్తి స్థాయిలో విద్యార్థులకు మాత్రలు అందేలా పర్యవేక్షించాలని, కార్యక్రమం గురించి గ్రామంలో డప్పు చాటింపు వేయించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్య నభ్యసిస్తున్న ప్రతి పిల్లవాడికి తప్పని సరిగా మాత్రలు అందే విధంగా జిల్లా విద్యా శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని, పాఠశాలలకు జాతీయ నూలిపురుగుల నివారణ దినోత్సవ నిర్వహణ, మాత్రల పంపిణీపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ నెల 5 నుండి 8 వరకు మండల స్థాయిలో మండల అధికారులతో మండల టాస్క్ ఫోర్స్ సమావేశాలను చేపట్టాలన్నారు. నులిపురుగుల నివారణ మాత్రల కార్యక్రమం విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమం అమలు పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ ఒక్క విద్యార్థి మిగలకుండా ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా మాత్రలు అందజేయాలని అన్నారు.జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ,జిల్లాలో అవసరమైన మేర నులిపురుగుల నివారణ మాత్రలను అందుబాటులో ఉంచుకున్నామని, 1339 మంది ఆశావర్కర్లు, 1750 అంగన్ వాడి టీచర్లు, 1260 వైద్య సిబ్బంది, 1618 పాఠశాల జూనియర్ కళాశాలల ప్రతినిధులు నులి పురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు.నులి పురుగుల నివారణ కోసం మందుల పంపిణీ కార్యక్రమం కోసం వివిధ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి జూనియర్ కళాశాలలో,ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుకునే పిల్లలందరికీ ఆగస్టు 11న నులి పురుగుల నివారణ మందులు వేయాలని అన్నారు. ఆగస్టు 11న వేయని వారికి ఆగస్టు 18 నాడు మాప్ అప్ డే సందర్భంగా మందులు వేయాలని అన్నారు.జిల్లాలోని 1840 అంగన్వాడి కేంద్రాల్లోని 74 వేల 641 పిల్లలకు,1263 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 334 ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలోని 19 సంవత్సరాల లోపు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10న దివ్యాంగుల మహాగర్జన సభ ను విజయవంతం చేయండి

పినపాక, ఆగష్టు 04(ప్రజాజ్యోతి):
జదివ్యాంగుల సమస్యలపై ఆగస్టు 10న పినపాక మండలంలో నిర్వహించే మహా గర్జన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి ములకపల్లి రవి మాదిగ పిలుపునిచ్చారు.సోమవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివ్యాంగులను పెన్షన్ పెంచుతామని ఆ హామీ అమలు చేయకుండా మోసం చేశారని మండిపడ్డారు. ఎన్నికల మే నిఫెస్టోలో పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి, 20 నెలలు గడిచినా పెన్షన్ పెంచలేదన్నారు. దీంతో దివ్యాంగులు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేసిన డబ్బులు దివ్యాంగులకు సంబంధించినవేనని అన్నారు. పేద వర్గాల డబ్బులు దోచి భూమి ఉన్నవర్గాలకు రేవంత్ రెడ్డి దోచిపెట్టాడని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్లు ప్రకటిస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లోనూ దివ్యాంగులకు ప్రాధాన్యం కల్పించాలన్నారు. ఈనెల 10న మందకృష్ణ మాదిగ ఈ సమావేశానికి వస్తున్నారని వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారు నేరుగా ఆయనకు సమస్యలు తెలియజేయవచ్చని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్



నాయకులు ఈసంపల్లి కృష్ణ మాదిగ, వల్లపోగు వెంకటేశ్వర్లు మాదిగ, కొమ్ము హుస్సేన్ మాదిగ, ఉషి కలల కొండయ్య మాదిగ, ప్రభాకర్ మాదిగ, సోంపల్లి తిరుపతి మాదిగ, విహెచ్పిఎస్ నాయకులు కల్తీ లక్ష్మణ్, ఎక్కండి కొండారెడ్డి, తోలెం వలావతి, పాయం కృష్ణ, వీర్రాజు, రవి మాదిగ, లాలయ్య, బొమ్మల వెంకటేశ్వర్లు ,తదితరులు పాల్గొన్నారు.

## సిగ్నల్ రాక జనం అవస్థలు

**-సిగ్నల్ ఉన్న ఫోన్స్ కలవని పరిస్థితి**
**-అధికారులు పట్టించుకోరూ**

ఆళ్ళపల్లి. ఆగస్టు4. ప్రజాజ్యోతి
నేటి సమాజంలో సెల్ ఫోన్ అనేది నిత్య కృత్యమైంది. అన్నం, నీళ్ల కోసమైనా కొంత సేపు ఆగే జనం.. ఒక్క సెకండ్ కూడా సెల్ ఫోన్ చేతిలో లేకుంటే మాత్రం ఉండే పరిస్థితి కనిపిస్తుంది. అలాంటిది సెల్ ఫోన్ కు సిగ్నల్ ప్రధానమైంది. కానీ మండలంలోని మర్కోడు గ్రామపంచాయతీలో జియో, బిఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ ఉన్నప్పటికీ పంచాయతీ చుట్టుపక్కల ఉన్న. బోడయికుంట. కిచనపల్లి. లోడ్డిగూడెం. సంధిబంధం. జకారం. నడిమిగూడెం. ఇలా పలు గ్రామాలకు సిగ్నల్ సరిగ్గా రాక జనం అవస్థలు పడుతున్నారు. ఇక ప్రజలకు వేరే ప్రత్యామ్నాయం లేక రోడ్లు, ఇండ్లు, ఎత్తైన ప్రదేశాలకు వెళ్లి సిగ్నల్ కోసం వెతుకుతూ మాట్లాడవలసి వస్తుందని ప్రజలు పేర్కొంటున్నారు.



జియో సిగ్నల్ పరిధి తక్కువ ఉండటం వల్ల గ్రామాలలో నివసించే ప్రజలకు వారి ఫోన్ కు సిగ్నల్ సక్రమంగా రావడం లేదని, అంతేకాకుండా బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇలా సక్రమంగా ఆయా నెట్వర్క్ సంస్థల సిగ్నల్ రాకపోవడంతో ప్రజలు కొంత అసహనానికి గురవుతున్నారని తెలుస్తుంది. పలు మార్లు అధికారులకు తమ సిగ్నల్ సమస్యను విన్నవించుకున్నప్పటి ఎవరు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత నెట్వర్క్ అధికారులు స్పందించి తమ ప్రాంతంలో నెట్వర్క్ సిగ్నల్ సక్రమంగా వచ్చేలా తమకు చూడాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా ప్రజాప్రతినిధులు సైతం కొంత దృష్టి సారించాలంటున్నారు.

# కల్తీ ఆహారం తిని,42 మంది విద్యార్థులు విద్యార్థినిలకు అస్వస్థత.

**వైద్యం అందించి, సొంత వాహనాలలో పిల్లలను ఆసుపత్రికి చేర్చిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి.**

**మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించిన సబ్ కలెక్టర్.**

**సకాలంలో స్పందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పిన ప్రాణ నష్టం.**


కల్లూరు ఆగస్టు04(ప్రజా జ్యోతి).
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేలల్లో జీతాలు ఇస్తూ,నిరుపేద గిరిజన కుటుంబాలలో చదువులతో వెలుగులు నింపేందుకు ఐటిడిఏ పరిధిలోని కల్లూరు మున్సిపాలిటీ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు కల్తీ ఆహారం తిని ఆసుపత్రి పాలైన ఘటన కల్లూరులో సోమవారం చోటుచేసుకుంది. పట్టణంలోని ఎన్ ఎస్ పి లో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో వార్డెన్ నిర్లక్ష్యానికి నిదర్శనం గా మారి అల్పాహారాన్ని గా కిచిడి తిన్న42 మంది విద్యార్థినిలు తీవ్ర కడుపునొప్పి, వాంతులు, విరోచనాల తో అస్వస్థ కు గురై కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆదివారం మాంసాహారమైన చికెన్ సరిగా ఉడకపోవటం, అన్నం పలుకులుగా ఉండటం, వంటివి చోటుచేసుకుని దానికి తోడుగా సోమవారం ఉదయం కిచిడి రూపంలో అల్పాహారం తిన్న విద్యార్థులు కడుపునొప్పితో తాళలేక కడుపుబ్బరంగా వాంతులు రూపాన అనేక ఇబ్బందులు పడుతున్నారు . విషయం తెలుసుకున్న స్థానిక శాసన సత్తుపల్లి సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చిన్నారులను తమ స్వంత వాహనాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి స్వయంగా వైద్య సేవలు అందించారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ వైద్యులు డాక్టర్ నవ్య కాంత్, డాక్టర్ రమేష్, డాక్టర్ వినీత్ లు విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించారు. ఇట్టి విషయం స్థానికులు సమాచారం ద్వారా తెలుసుకున్న సత్తుపల్లి శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని విద్యార్థులను వృత్తి పరంగా వైద్యురాలు కావడంతో విద్యార్థులను ప్రతి ఒక్కొక్కరిని క్షుణ్ణంగా పరిశీలించి ఆరోగ్యానికి ప్రాణహాని లేదు అని దగ్గర ఉన్న సేవలు అందించి డాక్టర్లకు పలు సూచనలు అందించారు.



అనంతరం కల్లూరు ఆశ్రమ పాఠశాలలోని వసతులను పరిశీలించారు.వంటశాల అపరిశుభ్రంగా ఉన్నాయని గదులు శుభ్రత లోపించిందని విధినిర్వహణలో విధులు పట్ల నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరించిన వార్డెన్ సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థులు ఉదయం తినే ఆహారం మొదలుకొని రాత్రి వేళలో పడుకునేంత వరకు తగు జాగ్రత్తలుగా చేపట్టవలసిన వార్డెన్ నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరించడం చాలా బాధాకరం అట్టి వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, తల్లిదండ్రులు భరోసా ఇచ్చారు. తమ పిల్లలను ఉన్నత స్థాయి చదువులు చదివించాలని దృఢ సంకల్పంతో ఆశ్రమ పాఠశాలకు పంపిస్తూ ఉంటే ఆరోగ్యం చదువులు పట్ల శ్రద్ధగా ఒడవలసి నా వార్డెన్ నిర్లక్ష్యంగా విధులు పట్ల అశ్రద్ధగా ఉండటం పై అసహన వ్యక్తం చేశారు.వంట గదులను పిల్లల గదులను పరిశీలించి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పాఠశాల స్టోర్ రూమ్ లో స్టాకు రిజిస్టర్ మెనూ పరిశీలించి. 91 మంది విద్యార్థులకు సరిపడా ఆహార నిల్వలను ఉండవలసిన ప్రాంతంలో ఇంత తక్కువగా ఆహార పదార్థాలను ఉంచటం పై పలు అనుమానాలను వ్యక్తం చేశారు.తగు మోతాదులో లేని సరుకులను పిల్లల పట్ల అశ్రద్ధగా ఇంత నిర్లక్ష్యంగా వహిస్తున్న వార్డెన్ ను వెంటనే కఠిన చర్యలు తీసుకున్న దిశగా డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి,కి ఆదేశించారు. ప్రభుత్వ అధికారులు: కల్లూరు డివిజన్ కార్యాలయానికి నూతన సబ్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అజయ్ యాదవ్ ఆశ్రమ విద్యార్థులను కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యాన్ని అందించాలని ఉన్నత స్థాయి అధికారులకు ఆదేశాలను జారీ చేశారు.

## సైడ్ కాల్వ కోసం స్కూల్ రోడ్డు ఆపేసారు

సుజాత నగర్ ప్రజాజ్యోతి ఆగష్టు 04 :
మండలం లో గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీ వచ్చిన ఇంకా సమస్య లు వస్తున్నాయి. ఆగష్టు 4 వ తారీకు నా సుజాత నగర్ శ్రీవాణి స్కూల్ కి వెళ్లే నాలుగు రోడ్లలో ఎటు పోకుండా రోడ్ కి అడ్డంగా కర్రలు పెట్టి,స్కూల్ పిల్లలకు, పెద్దలకు ఇబ్బంది పెడుతూ ఇటు వైపు ఎవరు రాకూడదు అని ఆంక్షలు పెడుతూ గ్రామ ప్రజలు అడ్డు పడ్డారు. వివరాల్లోకి వెళ్తే శ్రీ వాణి స్కూల్ వైపు వెళ్లే దారిలో డ్రైనేజీ లేకుండా వుండే సరికి చుట్టు పక్కన ప్రజలు మురికి నీరు ఎవరి ఇంటి ముందు వాళ్ళకే ఆగే సరికి జ్వరాల బారిన పడుతున్నామని ఎన్ని సార్లు చెప్పిన అధికారులు పట్టించుకోవట్లేదు అని ప్రజలు వాపోతున్నారు.పది రోజులు క్రిందట మున్సిపాలిటీ అధికారులు వచ్చి ప్రైవేట్ స్థలము లో మేము సైడ్ కాలువ తీయలేము అని చెప్పి వెళ్ళిపోయారు మరి సైడ్ కాలువ కి స్థలము లేకుండా ఇళ్ళకి



పర్మిషన్ ఎలా ఇచ్చారు అని ప్రజలు అంటున్నారు. కాలువ లేక ఇక్కడ వున్న ప్రజలు ఇబ్బంది పడుతున్న పట్టి పట్టనట్టు అధికారులు ఉన్నారు. కావున మేము ఈ సైడ్ కాలువలు వచ్చేవరకు ఈ రోడ్ లో కర్రలు అడ్డం పెడతాము ఎవరు ఏమి చేస్తారో చూద్దాం అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని ఈ సైడ్ కాల్వ నిర్మాణం చేయాలనీ, లేకపోతే ఇటువంటి అడ్డంకులు ప్రతి రోజు జరుగుతాయని అంటున్నారు.

## యువత స్వయంకృషితో ఎదగాలి.

కారేపల్లి,ఆగస్టు 4, ప్రజా జ్యోతి:
యువత స్వయంకృషితో ఎదగాలని సింగరేణి సిఐ బి.తిరుపతిరెడ్డి అన్నారు.సింగరేణి మండల కేంద్రంలోని తహసిల్దార్, ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో ఆదివాసి గిరిజన యువకుడు కుంజా కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డెక్కన్ చాయ్ స్టాల్ ను సోమవారం సిఐ, బి. తిరుపతి రెడ్డి ప్రారంభోత్సవం చేశారు.ఈ




సందర్భంగా సిఐ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ యువతీ,యువకులు చదివిన చదువులకు ప్రభుత్వ ఉద్యోగాలు రావడం లేదని నిరాశకు గురికాకుండా బయట ప్రపంచంలో ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయనే విషయాన్ని గుర్తించి ఉపాధి అవకాలను చూసుకోవాలన్నారు. స్వయంకృషితో ఎదగాలి ప్రభుత్వ ఉద్యోగుల కోసం యువత ఎదురు చూడకుండా ఉన్న అవకాశాలను వినియోగించుకొని కష్టపడి ఉన్నత స్థాయికి ఎదిగి పలువురికి ఆదర్శంగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐని కుంజా కృష్ణ ప్రసాద్ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు.అంతకుముందు ప్రముఖ పురోహితుడు కొండపల్లి శ్రీనివాస శర్మ ప్రత్యేక ప్రారంభోత్సవ పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో చీమల మహేందర్,పులసం భద్రం, కుంజా వెంకటేశ్వర్లు,కుంజా భరత్, ఈసం ఫణిందర్,చీమల శైలు,కుంజా మానస,మోకాళ్ళ సతీష్,ముక్తి కోటేష్,ఈసాల ఛాయాదేవి,ఈసాల వెంకటేశ్వర్లు,పొదెం రామూర్తి,బొర్రా స్వామి,పొడుగు హరీష్,దుస్సా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా డబ్ల్యూ ఎఫ్ ఎస్ కె ఓ కరాటే పోటీలలో ఓవరాల్ ఛాంపియన్షిప్ గా నిలిచిన త్రివేణి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక ఖమ్మం నగరంలో ని ఎంబి గార్డెన్స్ ఇండోర్ స్టేడియంలో జరిగిన సౌత్ ఇండియా (%ఔఖీూఖూ%) డబ్ల్యూ ఎఫ్ ఎస్ కె ఓ కరాటే ఛాంపియన్షిప్ 2025 లో త్రివేణి పాఠశాలకు చెందిన తేజ వెపన్ కరాటే లో మొదటి స్థానం మోక్షిత,విహాస్, కీర్తన లు ప్రథమ స్థానంలోనూ మహీధర్ విష్ణు లోకేష్ బెన్సన్ రాజు లు ద్వితీయ



స్థానంలోనూ,యశస్విని,హర్షిత,చైత్రిక,జతిన్,శ్రీజయంత్,సత్య వర్ధన్ తృతీయ స్థానంలోనూ నిలిచారు. పోటీలలో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు కర్యులర్ మరియు కోకర్యులర్ విషయాలలో తమ ప్రతిభ కనబరిచి ఎల్లప్పుడు ఉత్తమ ఫలితాలతో ఉన్నత స్థానంలో నిలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా మరియు కరాటే మాస్టర్ వీరన్న,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి.

చర్ల , ఆగష్టు 04:(ప్రజా జ్యోతి ):
చర్ల మండలంలో సోమవారం సి కత్తి గూడెం గ్రామంలోని ఆదివాసులతో గోండ్వానా సంక్షేమ పరిషత్తు నాయకులు మాట్లాడుతూ ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఆదివాసి ప్రజానీకం అందరు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక బడ్జెట్ నిధులు కేటాయించాలని ఆదివాసి ఉద్యోగస్తులకు ఆప్షనల్ హాలిడే ప్రకటించాలని ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసీ చైర్మన్ పాయం సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి హక్కుల పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలకు కృషి చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆదివాసి విద్యార్థి రాష్ట్ర కన్వీనర్ ఇర్ప ప్రకాష్ దొర, చర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనేం వరప్రసాద్, ఇర్పఅరుణ్ కుమార్, ఇర్ప తులసమ్మ, కొమరం నాగేశ్వరరావు, గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు.

## మహా సంపర్క్ అభియాన్

చర్ల , ఆగష్టు 04:(ప్రజా జ్యోతి ):
చర్ల మండలంలో సోమవారం రాష్ట్ర బి జె పీ పార్టీ పిలుపుమేరకు చర్ల మండల కేంద్రంలో చర్ల మండల అధ్యక్షులు నూప రమేష్ ఆధ్వర్యంలో



మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కేంద్ర ప్రభుత్వ పథకాలను గడపగడపకు ప్రచారం చేస్తూ నరేంద్ర మోడీ పాలనలో సాధించిన విజయాలను వివరిస్తూ త్వరలో జరగబోవు స్థానిక ఎన్నికల్లో బి జె పీ పార్టీ విజయం సాధించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కౌన్సిలర్ నెంబర్ బాబా సాహిం , మండల ప్రధాన కార్యదర్శి ఇర్పా సుబ్బారావు ,జిల్లా కార్యవర్గ సభ్యులు గూనూరి రమణ , మండల కార్యదర్శి ముత్తవరపు శ్రీనివాస చారి ,చింతూరి విశ్వనాథం, కుప్పా మాధవరావు, బందా మధు ,వెంబడి హరినాథ్ , కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

## పెరిగిన గ్రానైట్ ఇసుక ధరలు

### ఆందోళనలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణదారులు

చిన్నశంకరంపేట(ప్రజాజ్యోతి)
రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేందుకు గ్రామాలలో లబ్ధిదారులు ముందుకొచ్చారు. అయితే హైడర్ ధరలు పెరుగుదలతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆందోళనలో మునిగిపోయారు. ఓవైపు ఇల్లు



మంజూరు అయిందని సంతోషిస్తూ మరోవైపు హైడర్, ఇసుక, కూలీల ధరలు పెరగడంతో ఇల్లు కట్టుకోవాలో లేదో తెలియని పరిస్థితిలో ఉండిపోతున్నామని సూరారం, చిన్నశంకరంపేట, చందంపేట, మడూర్, శాలిపేట, గవ్వల పల్లి, తదితర గ్రామాల చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు లక్ష్మి, వనజ, యాదమ్మ, వజ్రమ్మ, రాజ్యలక్ష్మి, సుధాకర్, బిపేట రాములు, గంట యశోద, తోపాటు తదితరులు తెలిపారు. గతంలో హైదర్ ధర రూపాయలు ఐదువేలకు ట్రాక్టర్ లోడ్ ఉండగా ఇప్పుడు పదివేల రూపాయలకు పెంచాలని తెలిపారు అలాగే దీంతోపాటు బెండెడు దగడు కూడా విపరీతంగా పెంచారు.రూ 1500 కు ట్రాక్టర్ లోడ్ వస్తున్న గా ప్రస్తుతం 4000 పైగా ట్రాక్టర్ కు డబ్బులు తీసుకుంటున్నారని తెలిపారు. హైడర్ గ్రానైట్ కటింగ్ సంబంధించి నిర్వాహకులు అక్రమ కరెంటు వినియోగిస్తున్నట్లు పలువురు ఆరోపించారు. ఈ విషయమై విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ధరలకే సరఫరా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ పలుసార్లు మండలానికి విజిట్ కు వచ్చినప్పుడు తెలిపాడని, అయినప్పటికీ అధిక దరలు ఉండడంతో అధికారులు స్పందించి ధరల నియంత్రణ నివారించాలని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## సీపీఐ డివిజన్ కార్యదర్శి గా కె.నర్సిములు నలుగోవ సారి ఎన్నిక

జాహీరాబాద్,ఆగష్టు 04( ప్రజా జ్యోతి న్యూస్)
డివిజన్ కార్యదర్శి గా కె.నర్సిములు నలుగోవ సారి ఎనికైనారు. నర్సిములు మాట్లాడుతూ జాహీరాబాద్ నియోజకవర్గ ప్రజల సమస్యల పై పోరాడుతానని ప్రజాల పక్షణ నిలిచి వారికి అండగా ఉంటానని వ్యవసయ రైతాంగ. మరియూ విద్యార్థి.కార్మికుల పక్షాన నిలిచి పోరాడుతానని ఆయన అన్నారు.




గతంలో ఉద్యమంలో హమారులైన వారి ఆశయాల కొరకై పాటు పడుతానని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల సర్పంచ్. మరయూ ఎంపీటీసీ, జడ్పీటీసీ, మునిసిపల్ ఎన్నికలో పోటీకి ఆసక్తి చూపుతానాని ఆయన అన్నారు. పట్టున్న స్థానాల్లో పోటీ చేస్తామని కలిసి వచ్చే పార్టీలతో ముందుకు వెళతామని ఆయన అన్నారు. పార్టీ నాపై నమ్మకంతో నలుగోవ సారి పార్టీ బాధ్యతలు అప్పగినందుకు పార్టీకి నమ్మకంతో నవంతు బాధ్యతలు నిర్వాయిస్తా నని ఆయన అన్నారు. ప్రజల ఆశయాల కొరకై పాటు పడుతానని పార్టీ 1925 లో ఆవిర్భావి హించి వంద సంవత్సరాల సంబురాలు నిర్వాయిస్తామని ఆయన అన్నారు. భౌషత్ కార్యాచరణ నిర్వహించుకుని ఉద్యమాలు నిర్వాయిస్తామని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## జార్ఖండ్ మాజీ సీఎం శిబూ సోరెన్ కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన పోరాటంలో కీలక నేతగా ఎదిగారు. ఆ పోరాట ఫలితంగా 2000లో ఝార్ఖండ్ రాష్ట్రంగా ఏర్పడింది. 2005లో ఆయన తొలిసారి సీఎం అయ్యారు. ఆయన మూడు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటికీ.. ఒక్కసారి కూడా పూర్తికాలం పదవిని నిర్వహించలేక పోయారు. 2004లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ క్యాబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించినా.. అక్కడా అదే పరిస్థితి. 1974 నాటి కేసు కారణంగా



రాజీనామా చేయాల్సి వచ్చింది. తన మాజీ కార్యదర్శి హత్య కేసులో దోషిగా తేలడంతో మరోసారి కేంద్రమంత్రి పదవిని కోల్పోయారు. ఒక హత్యకేసులో కేంద్రమంత్రి దోషిగా తేలడం అదే తొలిసారి. అయితే ఢిల్లీ హైకోర్టు తర్వాత ఆయన్ను నిర్దోషిగా తేల్చింది. శిబూ సోరెన్‌కు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది. ఆయన ఎనిమిది సార్లు లోక్‌సభ, రెండు సార్లు రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలియజేశారు. శిబూసోరెన్‌జీ అట్టడుగు స్థాయి నుంచి ప్రజాజీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగారు. ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. గిరిజనులు, పేదలు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం కోసం కృషి చేశారు. ఆయన మరణం బాధాకరం. ఇప్పుడు ఆయన కుటుంబం, అభిమానుల గురించే నా ఆలోచనంతా. ఇప్పటికే హేమంత్ సోరెన్‌జీతో మాట్లాడాను. ఓం శాంతి అని మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు.. శిబూ సోరెన్ ఈరోజు ఉదయం 8:56 గంటలకు మరణించినట్లు- ప్రకటించారు. మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్న సోరెన్‌కు నెలన్నర క్రితం స్ట్రోక్ వచ్చింది. ఆయన దాదాపు నెల రోజులుగా లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌లో ఉన్నారు. వైద్యుల బృందం ఐసీయూలో నిరంతరం ఆయన్ని పర్యవేక్షించింది. కానీ చివరికి ఆయన్ని కాపాడలేకపోయారు.

## పేదల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన: ఎమ్మెల్యే జిఎంఆర్

దేవరకద్ర ఆగస్టు 4 ప్రజా జ్యోతి: పేదల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్



పాలన ప్రభుత్వం పని చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం చిన్న చింతకుంట మండల కేంద్రంలోని ఎమ్మెస్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో చిన్న చింతకుంట మండలంకు చెందిన వివిధ గ్రామాల రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డులు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. తదుపరి ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిన, చేసిన అప్పులకు మిత్తి కట్టుకుంటూ, ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్కటిగా హామీలను నెరవేరుస్తున్నామన్నారు, అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 500 లకే సిలిండర్, 2 లక్షల రుణమాఫీ, 500 బోనాస్, సన్న బియ్యం ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉండి బిఆర్ఎస్ ప్రభుత్వం చిన్న చింతకుంట మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయలేదని, ఒక్క రేషన్ కార్డ్, ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని గత ప్రభుత్వ వైఫల్యాలను ఆయన ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేశామని, చిన్న చింతకుంట లో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలు అవ్వాలంటే రేషన్ కార్డు తప్పనిసరి అని, పేదలకు రేషన్ కార్డు ఆత్మగౌరవం లాంటిదని, అలాంటి ముఖ్యమైన రేషన్ కార్డులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని, పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని, అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని, ఇది నిరంతర పక్రియ అనిఆయనతెలిపారు. పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేశామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో కొత్తగా 5 లక్షల ,60,000 వేల కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని, 26 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులలో చేర్చడంతో పాటు దేశంలో ఎక్కడ లేని విధంగా ఏడాదికి 13 వేల కోట్లు



వెచ్చించి రేషన్ పై సన్న బియ్యం ఇస్తున్నామని ఆయన తెలియజేసారు. పదేళ్లలో బిఆర్ఎస్ చేయని అభివృద్ధిని, 18 నెలల కాలంలో చేసి చూపిస్తున్నామని, ముఖ్యంగా దేవరకద్ర నియోజకవర్గ వ్యాప్తంగా 3625 ఇండ్లు మంజూరు చేశామని, అందులో 2100 ఇండ్ల బేస్ మెంట్లు పూర్తయ్యాయని, త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఆయనతెలిపారు. నిరంతరం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి మీరందరూ అండగా ఉండాలని ఆయనకోరారు. తదనంతరం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు అనాధికారులు నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## రాయపోల్ నూతన ఎస్సై ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సిందం శశికాంత్

రాయపోల్ ఆగస్టు 4 ప్రజా జ్యోతి: రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ రాబోయే స్థానిక సంస్థల




ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పని చేస్తారని యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు సింగం శశికాంత్ అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో ఇటీవల నూతన ఎస్ఐ గా భాద్యతలు చేపట్టిన కుంచెం మానస ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అసెంబ్లీ తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఆ తీర్మానం రాష్ట్ర గవర్నర్, రాష్ట్రపతికి పంపించడం జరిగిందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా ఈ బిల్లుక ఆమోదం తెలిపి బిజెపి ప్రభుత్వం బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఉంది కాబట్టి వాళ్లు తొందరగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ రిజర్వేషన్లు అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5, 6 ,7 తేదీలలో దేశ రాజధానిలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపడం జరుగుతుందన్నారు. బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. బిజెపి పార్టీ కూడా వారి చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చేరుకు శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి స్వామి, దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ ఆది వేణు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అనిల్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొంగరి దయాకర్, ప్రధాన కార్యదర్శి తుడుం ప్రశాంత్, కార్యదర్శి ఇంద్రకరణ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ జానీ గౌడ్, నాయకులు గుంటి నర్సింలు, ఆంజనేయులు, దుర్గాప్రసాద్, నరేష్, కరుణాకర్, యాదగిరి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం: ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి

సిర్గాపూర్ ఆగస్టు 04(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల



కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం నాడు మండల పరిధిలోని అన్ని గ్రామాలకు సంబంధించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బెస్మిట్ లెవెల్ పూర్తి అయిన లబ్ధిదారులకు ఒక్క లక్ష రూపాయల చెక్కులను ఎమ్మెల్యే పట్లోళ్ళ సంజీవ్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత 10 సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు లేక ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఏది జరగాలన్న ఏది కావాలన్నా రేషన్ కార్డు అవసరం ఆరోగ్య శ్రీ కావాలన్నా, ఇన్కమ్ సర్టిఫికెట్ కావాలన్నా విద్యార్థుల విద్య కొరకు రేషన్ కార్డు అవసరం కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన రేషన్ కార్డులు సిర్గాపూర్ మండలానికి 3వేల రేషన్ కార్డులల్లో పేర్లను చేర్చడం జరిగిందని, కొత్తరేషన్ కార్డులు 493 జారీ చెయ్యడం జరిగిందని అన్నారు. అలాగే ఇందిరమ్మా ఇండ్లు 367 సాన్షన్ అవ్వగ 170 బెస్మెంట్ వరకు పూర్తిచేసుకొని బిల్లులు పొందరన్నారు. పార్టీకు సంబంధం లేకుండా పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రతి ఒక్క సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంలో బాగంగా ఇండ్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలను బహు పేదలకు అందిస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల



ఉచిత విద్యుత్, రెండు లక్షల కన్నా తక్కువ ఉన్న రైతులకు రైతు రుణమాఫీ, రైతు భరోసా కింద 9 రోజుల్లోనే 9000 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేయ్యడం జరిగిందని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామని, పేద ప్రజల కోసం నాణ్యమైన సన్నబియ్యాన్ని ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున అందజేస్తున్నామని ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల తహసీల్దార్ హేమంత్ కుమార్, ఎంపీడీవో, హౌజింగ్ డిఈ, ప్రభుత్వా అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మనీష్ పాటిల్, యాదవ్ రెడ్డి, శ్రీనివాస్ రావ్, స్వప్న, రవీందర్ పాటిల్, తుకారాం, ముజమ్మిల్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరోమారు భారత్‌పై ట్రంప్ అక్కసు

### మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరిక

వాషింగ్టన్,ఆగస్ట్4(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరోసారి తన ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. ఇటీవల భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధిస్తున్నట్లు- ప్రకటించిన ట్రంప్.. తాజాగా మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరించారు. ఇప్పటికే భారత్‌పై విధించిన 25 శాతం ప్రతీకార సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. రష్యా నుంచి భారత్ భారీగా చమురు కొనుగోలు చేస్తోందని, ఆ చమురును మళ్లీ విక్రయిస్తోందన్నారు. బహిరంగ మార్కెట్‌లో చమురు విక్రయించి భారత్ లాభం గడిస్తోందంటూ ఆక్షేపించారు. భారత్ పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేయడం వల్ల రష్యాకు భారీగా ఆర్థిక వనరులు చేకూరుతున్నాయని, అందుకే ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపడం లేదని విమర్శించారు. ఈ మేరకు ఆయన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. 'రష్యాతో యుద్ధం వల్ల ఉక్రెయిన్‌లో ఎంత మంది ప్రాణాలు కోల్పోతున్నారో వాళ్లకు అవసరం లేదు.

## శ్రీకృష్ణుడే తొలి మధ్యవర్తిత్వ రాయబారి

మొదటిపేజీ తరువాయి..

నిధుల నుంచి రూ.500 కోట్లతో కారిడార్‌ను అభివృద్ధి చేయాలని ప్రతిపాదిస్తూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్ తీసుకువచ్చింది. దీనిని సవాల్ చేస్తూ కొందరు వ్యక్తులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ విచారణ సందర్భంగా శ్రీకృష్ణుడి రాయబారం గురించి సర్వోన్నత న్యాయస్థానం ప్రస్తావించింది. ఆర్డినెన్స్‌ను ఆమోదించడంలో తొందర ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. దీని రాజ్యాంగ బద్ధతను పరిశీలించాలని అలహాబాద్ హైకోర్టును ఆదేశించింది.

## సరిహద్దుల్లో చైనా ఆక్రమణలు

మొదటిపేజీ తరువాయి..

భారత్ జోడో యాత్రలో చైనా 2,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించిందని, ప్రధాని నరేంద్ర మోదీ దాన్ని సరెండర్ చేశారని పేర్కొన్నారు. ఆ మాటలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మసీహ్‌ల బెంచ్ రాహుల్‌ని సీరియస్‌గా ప్రశ్నించింది. 2,000 చదరపు కిలోమీటర్ల భూమిని చైనా తీసుకుందని మీరు ఎలా తెలుసుకున్నారని ప్రశ్నించింది? మీరు నిజమైన భారతీయులైతే అలా మాట్లాడరు కాదా అని జస్టిస్ దత్తా అడిగారు. మీరు అక్కడ ఉన్నారని, మీ దగ్గర ఏమైనా నమ్మదగిన ఆధారాలు ఉన్నాయా అని అడిగింది. రాహుల్ తరఫున సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ వాదించారు. రాహుల్ అలాంటి మాటలు చెప్పకపోతే, ఆయన ప్రతిపక్ష నాయకుడిగా ఎలా ఉంటారని సింఘ్వీ అన్నారు. దీనికి జస్టిస్ దత్తా మరి ఇలాంటివి పార్లమెంట్‌లో ఎందుకు మాట్లాడటం లేదన్నారు. అయినా, ఈ కేసును కొట్టివేయాలన్న రాహుల్ విజ్ఞప్తిపై కోర్టు నోటీసు జారీ చేసింది. ఈ కేసు కొనసాగనుందని చెప్పింది. సింఘ్వీ, ఈ కేసులో కొన్ని తప్పులు జరిగాయని చెప్పారు. పోలీసులు రాహుల్‌కి ముందస్తు విచారణ అవకాశం ఇవ్వకుండానే కేసు నమోదు చేశారని వాదించారు. గతంలో, మే నెలలో అలహాబాద్ హైకోర్టు కూడా రాహుల్ పిటిషన్‌ను తిరస్కరించింది. లక్నోలో ప్రత్యేక కోర్టు రాహుల్‌కు ఫిబ్రవరిలో సమన్స్ జారీ చేసి, ఆయనపై విచారణకు ఆదేశించింది. హైకోర్టు జడ్జి సుభాష్.. స్వేచ్ఛగా మాట్లాడే హక్కు అంటే సైన్యాన్ని అవమానించేలా మాట్లాడే హక్కు కాదని పేర్కొన్నారు. ఈ కేసు మొదట 2022 డిసెంబర్‌లో ఉదయ్ శంకర్ శ్రీవాస్తవ అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో బయటకొచ్చింది. రాహుల్ గాంధీ సైన్యం గురించి అవమానకరమైన వ్యాఖ్యలు చేశారని ఆయన ఆరోపించారు. రాహుల్ మాత్రం ఈ ఆరోపణలు రాజకీయంగా ప్రేరేపితమని చెప్పారు. రాహుల్ ఈ విషయాన్ని పలుమార్లు పునరావృతం చేశారు. 2023 జనవరిలో జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో కూడా, చైనా మన భూమిని ఆక్రమించిందన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని ఖండించింది.

## కేవలం బీసీలకే 42శాతం రిజర్వేషన్లు

మొదటిపేజీ తరువాయి..

ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చేసినట్లే ఢిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10శాతం ఇస్తామని చెప్పలేదు. బీసీలకే 42 శాతం అమలు చేస్తామంటే పూర్తి మద్దతిస్తాం. ముస్లింలకు 10 శాతం ఇస్తే.. 10 శాతం బీసీలకు అన్యాయం జరుగుతుంది. రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్‌ను బీసీలు నమ్మరని అన్నారు. బిసిల పేరు చెప్పి ముస్లింలకు ఇచ్చే కుట్రలను అడ్డుకుంటామని అన్నారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ఉద్దేశం లేదని రామచందర్‌రావు అన్నారు. ముస్లింలకు 10 శాతం ఇస్తే, పదిశాతం బిసిలకు అన్యాయం జరుగుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే పాత రిజర్వేషన్లే కొనసాగించాలనేది ఉద్దేశం అని రామచందర్ రావు పేర్కొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967